Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH 2027
ADMISSIONS OPEN

www.prajapaksham.in
PRAJAPAKSHAM

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం ★★

సంపుటి 09, సంచిక: 228 | శనివారం | 18-07-2026 | కరీంనగర్ Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00

Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH 2027
ADMISSIONS OPEN

NEET 2026 RESULTS

Infinity Learn

సమాజంలో మీ బిడ్డను 'డాక్టర్ గారు' అని పిలుస్తుంటే
మీ గుండె గర్వంతో ఉప్పొంగే ఆ క్షణం కోసమే...

శ్రీచైతన్య అహర్నిశలూ శ్రమిస్తుంది!

NTA ప్రకటించిన ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాలు సాధించిన
టాప్ 10లో 8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే.




UPLAKSHYA GOYAL
APP. No.260410040821 (DLP)

GAURAV SINGH
APP. No.260410079810 (DLP)

BURA SAI SHARAN
APP. No.260410265143 (OBC)
Sri Chaitanya Techno School Student

KANDAGATLA HANEESH
APP. No.260410276126 (OBC)
2 Yrs. Class-room Student

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100లోపు 17 ర్యాంకులు

| Rank | Name | App. No. |
|---|---|---|
| 16 | KARTIK CHAUDHARY | 260410189559(DLP) |
| 19 | BURA SAI SHARAN | 260410265143 |
| 20 | VAISHNAVI DAS | 260410422227 |
| 21 | KANDAGATLA HANEESH | 260410276126 |
| 36 | NAMALA PRERANA | 260410220543 |
| 38 | A SAI CHARAN REDDY | 260410372176 |
| 39 | RANVEER KUMAR | 260410035204(DLP) |
| 40 | SATWIK PATNAIK | 260410480479 |
| 48 | SUCHITA MANNE | 260410008470 |
| 62 | RAVIKIRAN KINI | 260411223968 |
| 63 | PRAKUL GARG | 260410044721 |
| 74 | GRANDHI HANEESH | 260410580705 |
| 83 | K S G TEJOARUNIMA | 260410210351 |
| 86 | R JAYASHANMUKHI | 260410295819 |
| 91 | RUTUMBIKA MOHANTY | 260410280320 |

ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థులకు,
మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు, అహర్నిశలు
శ్రమించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు.

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100 లోపు **17** ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు **85** ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీలో 100 లోపు **71** ర్యాంకులు

Scan the QR Code for NEET LONG-TERM Registration

శ్రీచైతన్య విద్యాసంస్థలు

www.srichaitanya.net | Ph: 040 66 06 06 06

# ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెడుతున్న అమెరికా

అమెరికా పెట్టుబడిదారీ విధానాలు, సామ్రాజ్యవాద ధోరణులు యావత్ ప్రపంచాన్ని అత్యంత భయంకరమైన ద్రవ్యోల్బణంవైపు, మరింత ప్రమాదకరమైన పర్యావరణ విరాశనంవైపు నెడుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా తిరిగి కొనసాగిస్తున్న దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, ఇంధన మార్కెట్లను, ఆహార భద్రతను, పేద దేశాల అభివృద్ధి అవకాశాలను నేరుగా ప్రభావితం చేస్తున్నాయి. ఆధునిక ప్రపంచీకరణ యుగంలో, ఒక ప్రాంతంలో పడే బాంబు శబ్దం వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న రైతు పొలం, కూలీ వంటిల్లు, చిన్న వ్యాపారి దుకాణంలో ప్రతిధ్వనిస్తుంది. అందుకే మధ్యప్రాచ్యంలో అమెరికా చేపట్టిన సైనిక చర్యలు కేవలం వ్యూహాత్మక నిర్ణయాలుగా కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది సాధారణ ప్రజల జీవితాలను ఖరీదైనవిగా, అస్థిరమైనవిగా మారుస్తున్నాయి. అనిశ్చితిని నింపేస్తున్నాయి. యుద్ధ ప్రతికూల ప్రభావాలు ఆయుధాలు పట్టిన దేశాలకే పరిమితం కావు. నిజానికి అసలు భారాన్ని మోసేది తుపాకీ పట్టని ప్రజలే. ముఖ్యంగా పేద దేశాలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు. ఇప్పటికే అప్పులు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వాతావరణ మార్పుల ప్రభావాలతో పోరాడుతున్న సమాజాలు ఈ యుద్ధాలతో బలిపశువులుగా మారుతున్నాయి. అమెరికా తన సైనిక చర్యలను జాతీయ భద్రత, ప్రాంతీయ స్థిరత్వం లేదా ఉగ్రవాద నిరోధక చర్యలుగా సమర్థించవచ్చు. అలాగే ఇరాన్ తన భద్రత, సార్వభౌమాధికారాన్ని రక్షించుకోవాలనే వాదనను ముందుకు తీసుకురావచ్చు. కానీ ఈ వాదనల వల్ల ప్రయోజనం శూన్యం. యుద్ధం కారణంగా, చమురు ధరలు పెరగడం, రవాణా వ్యయం పెరగడం, ఎరువుల ఉత్పత్తి ఖరీదవడం, ఆహార ధరలు ఎగబాకడం, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరగడం సర్వసాధారణం. ఈ విపరీత పరిణామాలకు దేశాల సరిహద్దులు ఉండవు. యుద్ధం ప్రారంభమైన ప్రాంతం మధ్యప్రాచ్యం అయినప్పటికీ దాని ఆర్థిక అలజడి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ప్రపంచ చమురు సరఫరాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి చుట్టూ ఉద్రిక్తతలు పెరిగిన ప్రతిసారి అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు ఒక్కసారిగా ఎగసిపడతాయి. ప్రపంచంలో సముద్ర మార్గం ద్వారా తరలించే ముడి చమురులో గణనీయమైన భాగం ఈ మార్గం మీదుగానే రవాణా అవుతుంది. అక్కడ ఏ చిన్న అంతరాయం వచ్చినా అంతర్జాతీయ మార్కెట్లు భయాందోళనలకు గురవుతాయి. ముడి చమురు ధరలు పెరిగితే కేవలం పెట్రోల్, డీజిల్ ధరలే పెరగవు. విద్యుత్ ఉత్పత్తి నుంచి పరిశ్రమల వరకు, ట్రక్కుల రవాణా నుంచి విమానయాన రంగం వరకు, చేపల వేట నుంచి వ్యవసాయ యంత్రాల వరకు ప్రతి రంగంపైనా ప్రభావం పడుతుంది. చివరికి ఈ అదనపు భారం వినియోగదారుల భుజాల మీదకు బదిలీ అవుతుంది. పేద దేశాలకు ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుంది. చాలా దేశాలు తమ చమురు అవసరాల్లో అధిక భాగాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకుంటున్న కారణంగా, దిగుమతుల ధరలు పెరిగితే విదేశీ మారక నిల్వలు కరిగిపోతాయి. స్థానిక కరెన్సీ విలువ తగ్గుతుంది. దిగుమతులు మరింత ఖరీదవుతాయి. ప్రభుత్వాలు సబ్సిడీలను కొనసాగించలేకపోతాయి. ఫలితంగా ఇంధన ధరలు పెరుగుతాయి.

ఇంధన ధరల పెరుగుదల మళ్లీ ప్రతి వస్తువు ధరను పెంచుతుంది. ఒక యుద్ధం ప్రపంచంలోని మరో మూలలో జరుగుతున్నప్పటికీ, దాని ఖర్చును వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న పేద కుటుంబం తన రోజువారీ ఖర్చుల రూపంలో చెల్లించాల్సి రావడం చేదు నిజం. వ్యవసాయం మీద పడే ప్రభావం మరింత ఆందోళనకరం. ఆధునిక వ్యవసాయం పూర్తిగా ఇంధనం, విద్యుత్, రసాయన ఎరువులు, రవాణా వ్యవస్థలపై ఆధారపడి ఉంది. నత్రజని ఎరువుల తయారీలో సహజ వాయువు కీలక ముడి పదార్థం. చమురు, వాయువు ధరలు పెరిగినప్పుడు ఎరువుల ఉత్పత్తి వ్యయం కూడా పెరుగుతుంది. ఆ వ్యయాన్ని రైతు భరించలేక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంటుంది. దిగుబడులు తగ్గితే మార్కెట్లో సరఫరా తగ్గుతుంది. సరఫరా తగ్గితే ఆహార ధరలు పెరుగుతాయి. ఈ మొత్తం పరిణామాల గొలుసు చివరలో ఆకలితో పోరాడేది పేద వినియోగదారులే. ఇప్పటికే ప్రపంచం వాతావరణ మార్పులు, కరువు, వరదలు, అంటువ్యాధులు, సరఫరా గొలుసు అంతరాయాల వంటి సమస్యలను ఎదుర్కొంటోంది. ఇప్పటికే అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల వద్ద భారీ అప్పులతో నిలిచాయి. యుద్ధాల వల్ల ఏర్పడే ఇంధన ధరల పెరుగుదల ఈ అప్పుల భారం మరింత పెంచుతుంది. అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన వనరులు అప్పుల చెల్లింపులకు, ఇంధన దిగుమతులకు మళ్లిపోతాయి. ఈ పరిణామాలను పరిశీలిస్తే ప్రపంచ రాజకీయాల్లో ఉన్న అసమానత మరింత స్పష్టంగా కనిపిస్తుంది. శక్తివంతమైన దేశాలు తమ వ్యూహాత్మక ప్రయోజనాల కోసం సైనిక చర్యలు చేపడతాయి. కానీ వాటి ఆర్థిక దుష్పరిణామాలను మాత్రం యుద్ధంలో పాల్గొనని దేశాలే భరించాల్సిన దుస్థితి. ఈ పరిస్థితుల్లో యుద్ధాలు లేని ప్రపంచాన్ని అత్యధిక జనాభా కోరుకుంటున్నారు.


ప్రపంచ శాంతి అనేది కేవలం యుద్ధం లేకపోవడం మాత్రమే కాదు. ప్రజలకు అందుబాటు ధరల్లో ఆహారం, ఇంధనం, ఉపాధి, జీవన భద్రత ఉండే పరిస్థితిని సృష్టించడం కూడా అంతే ముఖ్యమైనది. అంతర్జాతీయ సంబంధాలు పరస్పర గౌరవం, చర్చలు, దౌత్య పరిష్కారాల ఆధారంగా ముందుకు సాగితేనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంటుంది. సైనిక చర్యలు మొదటి పరిష్కారం కారాదు.. అది ముమ్మాటికీ చివరి ప్రత్యామ్నాయంగానే ఉండాలి. ముఖ్యంగా చమురు రవాణా, సముద్ర వాణిజ్యం, ప్రపంచ సరఫరా గొలుసులను ప్రమాదంలోకి నెట్టే చర్యలు మొత్తం మానవాళిపై ప్రభావం చూపుతాయని ప్రపంచ శక్తులు గుర్తించాలి. యుద్ధాన్ని ఎవరుగెలిచినా, కానీ ద్రవ్యోల్బణం, ఆకలి, నిరుద్యోగం, అభివృద్ధి మందగమనం వంటి పరిణామాల్లో ఓడిపోయేది మాత్రం ప్రపంచంలోని పేద ప్రజలే. అందుకే ప్రపంచ రాజకీయాలు ఆయుధాల శక్తికంటే మానవ సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి ప్రదర్శనల కంటే శాంతి, సహకారం, ఆర్థిక న్యాయం, అంతర్జాతీయ బాధ్యత అనే విలువలే మానవాళిని భవిష్యత్తు సంక్షోభాల నుంచి కాపాడతాయి. ●



## జులై 21 లోగా పార్టీని వీడండి

పార్టీని వీడాలనుకునేవారు జులై 21న జరిగే అమరవీరుల దినోత్సవ ర్యాలీకి ముందే వెళ్లిపోవాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణకు భయపడి బిజెపికి మద్దతు ఇవ్వాలనుకునేవారు, పార్టీకి ద్రోహం చేయకుండా ఇప్పుడే పార్టీని వీడవచ్చు. 1997లో నేను కాంగ్రెస్ నుంచి విడిపోయి ఏ విధంగానైతే తృణమూల్ కాంగ్రెస్‌ను నిర్మించానో.. అలాగే ఇప్పుడు కూడా పార్టీని బలంగా పునర్నిర్మిస్తాను.

– తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ




## అసమానతలపై పిడికిలి బిగించాల్సిందే..

దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష వ్యతిరేక పోరాటయోధుడు, న్యాయవాది, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్(ఎఎన్‌సి) నాయకుడు, దానశీలి, ప్రజా సేవకుడు, ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంలో తొలి నల్లజాతి దేశాధ్యక్షుడు(1994–99), 27ఏండ్లపాటు జైలు జీవితం అనుభవించిన అవిశ్రాంత నల్లజాతి ప్రతినిధి అయిన నెల్సన్ మండేలా పుట్టిన రోజు (18, జులై 1918) సందర్భంగా ఐరాస చొరవతో ప్రతి ఏట 18 జులై రోజున అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ నెల్సన్ మండేలాను పాటించడం 18 జులై 2010 నుంచి ప్రారంభం అయ్యింది. దక్షిణ ఆఫ్రికాలోని మ్వెజో గ్రామంలోని తెంబూ రాయల్ కుటుంబంలో జన్మించిన మండేలా వంశంలో తొలి విద్యావేత్తగా పోర్ట్‌హేర్, విట్‌వాటర్స్రాండ్ యూనివర్సిటీల్లో బిఏ, న్యాయ పట్టాలు పొంది ఉన్నత విద్యావేత్తగా పేరు తెచ్చుకొని, లాయర్‌లా పని చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు తన పేరు ముందు నెల్సన్‌ను చేర్చడంతో నెల్సన్ మండేలా అనే పేరు ఖ్యాతిలోకి వచ్చింది. అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం–2026 ఇతివృత్తంగా పేదరికం, అసమానతల నిర్మూలన ఇప్పటికీ మన చేతుల్లోనే ఉన్నది అనే అంశాన్ని ఎంపిక చేశారు.

**ఉద్యమాలే ఊపిరిగా సాగిన జీవితం:** 1943లో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాలు ప్రారంభించిన మండేలా ఏఎన్‌సి పార్టీలో చేరి శ్వేతజాతి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభిం చారు. వర్ణ వివక్ష పోరాటంలో చురుకుగా పాల్గొనడంతో అరెస్టు కూడా అయ్యారు. ఇదే క్రమంలో మార్క్సిజం వైపు ఆకర్షితులై దక్షిణ ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీలో చేరి రహస్యంగా ఉద్యమాలు చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తూ ఉమ్కోంటో వీ స్విజ్వే అనే తీవ్రవాద సంస్థను స్థాపించారు. నాటి శ్వేతజాతి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ, 12 జూన్ 1963రోజున యావజ్జీవ కారాగార శిక్షను విధించడంతో 27 ఏండ్ల పాటు సుదీర్ఘ జైలు జీవితం అనుభవిస్తూ అంతర్జాతీయ మానవాళి దృష్టిని ఆకర్షించారు. జాతీయ, అంతర్జాతీయ ఒత్తిడులకు లొంగిన నాటి ప్రభుత్వం 11, ఫిబ్రవరి 1990న విడుదల చేసింది. జైలులో 466 గదిలో బంధించబడి 63 (1963)లో విడుదల కావడంతో 46663ని మండేలా సంఖ్యగా పిలుస్తారు.

1994లో నిర్వహించిన ఎన్నికల్లో ఏఎన్‌సి పార్టీ నేతృత్వంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో నల్లజాతికి చెందిన తొలి అధ్యక్షుడిగా సేవలు అందించారు.

**ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం – మండేలా జీవితం:** అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం సందర్భంగా పేదరిక నిర్మూలన కేంద్రంగా అన్నదాన కార్యక్రమాలు, వృద్ధుల పట్ల ఆదరణ, యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు, పరిసరాల పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. అందరికీ అందుబాటులో విద్య లాంటి కనీస అంశాలకు అంకితభావంతో సేవలు అందించిన నల్లజాతి వెలుగుల సూరీడు మండేలా నేటి యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తూ, భవిష్యత్తుకు దారులు చూపే దారి దీపం అవుతున్నారు. 'ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం' అనబడే పేరుతో ఆత్మకథను రాసిన మండేలాను దక్షిణ ఆఫ్రికా గాంధీగా పిలవడం సముచితంగా వుంది. మండేలా 67 ఏండ్ల జీవితాన్ని ప్రేరణగా తీసుకొని 67 నిమిషాలు ప్రజాహిత సేవలో అందరం గడిపి ఆయనకు అసలైన నివాళి అర్పించాలి. ప్రతిష్టాత్మక 'మడిబా' అనే బిరుదును పొందిన మండేలా 05, డిసెంబర్ 2013 న తుది శ్వాస విడిచారు.

**(18 జులై అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం సందర్భంగా)**

# 'సర్' ప్రక్రియకు పారదర్శకత అవసరం

రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రతిష్టాత్మకంగా కొనసాగుతుంది. మొత్తం ఓటర్లలో 99.99%పైగా ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశామని ఎన్నికల అధికారులు తెలుపుతున్నారు. కానీ అందజేసింది బిఎల్ఓ లకు. బిఎల్ఓ లు ఇల్లిల్లు తిరిగి ఓటర్స్‌కు అందజేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు బిఎల్ఓ లు అందజేసే కార్యక్రమం నత్తనడకలోనే సాగుతుంది.

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ద్వారా ప్రజలు సాధించుకున్న అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు. ఐదేండ్లకు ఒకసారి ప్రభుత్వాలను ఏర్పాటు చేసే శక్తి, అధికారాన్ని ప్రశ్నించే హక్కు, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించిన పాలకులకు శిక్షించే అధికారం, ప్రజల తీర్పును ప్రకటించే సాధనం ఓటు. అలాంటి ఓటు హక్కుకు ఆధారమైన ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ జరగాలి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే సర్ ప్రక్రియ కంటే గందరగోళమే ఎక్కువగా కనిపిస్తుంది. ప్రజలను ఒక ప్రశ్న వేధిస్తుంది. 'నా పేరు ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉంది. మరి నేను మళ్ళీ ఏం చేయాలి?' ఈ ప్రశ్నకు ప్రతి ప్రాంతంలో ఒకే సమాధానం లేదు. తిరిగి సర్ ద్వారా తాను ఓటరునే అని నిరూపించుకోవాలని ఎలక్షన్ కమిషన్ చెబుతుంది. భారత ఎన్నికల కమిషన్ పైనే ప్రతి వ్యక్తికి ఓటు కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉన్నది. ప్రస్తుతము జరుగుతున్నది ఓటర్లను తికమక పెట్టే విధంగా ఉన్నది!

ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లాలకు చెందిన ఓటర్లు ఓటేయడం లోనూ, ఓటును కాపాడుకోవటంలోను వెనుకబడి ఉన్నారని జనరల్‌గా వస్తున్న విమర్శలు.. ఎందుకంటే గత ఎన్నికల్లో ఈ జిల్లాలలో పోలింగ్ సరళి పరిశీలిస్తే మనకు ఇదే అర్థమవుతుంది. ఈ జిల్లాల్లో వలస ఓటర్లు, వారికి గ్రామాలలో ఓట్లు ఉండటం, ఓటర్స్ శాశ్వత నివాసం లేకపోవడం మొదలకు కారణాలు ఉన్నాయి.

**ఆగస్టు 3 వరకు గడువు పెంచిన కమిషన్!**

ఆంధ్రప్రదేశ్‌లో 14 రోజులపాటు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పొడిగించిన నేపథ్యంలో, తెలంగాణలో కూడా కనీసం 10 రోజులు పొడిగించాల ని అన్ని పార్టీలు డిమాండ్ చేశాయి. అయితే ఎన్నికల కమిషన్ ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ల ఫారాల సేకరణకు గడువు పెంచింది. బిఎల్ఓ లు ఫారాలు అందజేయవలసిన బాధ్యత ఉన్నది. జులై 15 వరకు 1,66, 70,610 మంది ఓటర్లు మాత్రమే(49.27%) తమ ఫారాలను అందజేశారు. దీంతో మరో 50% మంది ఓటర్లు పది రోజుల్లో ఇవ్వడం సాధ్యమేనా? ఇది ఇలావుండగా 35 శాతం మందికి( నగరాలలో, పట్టణాలలో)ఫారాలు అందలేదని చెబుతున్నారు. గ్రామాలలో 80 నుండి 85 శాతం వరకు ఫారాలు అందజేసినారు. బిఎల్ఓ లు అందజేసిన ఫారాలలో వారి వద్దకు చేరినవి సగం మాత్రమే. ఇంకా కొంత టైం ఉన్నందున అందరికి అందజేయాలి.

అధికారులు 100% పంపిణీ అని చెప్తుంటే నగర, పట్టణ ప్రాంతాల ఓటర్లు మాత్రం మా కాలనీలకు, మా ఇండ్లకు అసలు బిఎల్వోలు వచ్చిన దాఖలాలే లేవు.. మాకు అందాల్సిన ఎన్యూమరేషన్ ఫామ్స్‌లు ఎటుపోయాయి? అంటూ నిలదీస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ దాని చుట్టుపక్కల ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, శివారు కాలనీల్లో చాలామందికి ఫామ్స్ అందలేదు. అధికారులు ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరించకుండానే ఆఫీసుల్లో కూర్చుని ఫామ్ పంపిణీ అయిపోయినట్టు టిక్ మార్కులు పెట్టుకుంటున్నారని ఆరోపణలు వింటున్నాం.

**నత్త నడకన సర్ డిజిటలైజేషన్ :**

కేంద్ర ఎన్నికలసంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియ రాష్ట్రంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీలోను.. డిజిటలైజేషన్ లోను నత్త నడకలో సాగుతున్నది. రాష్ట్రంలో 3.38 కోట్లకు పైగా ఓటర్లలో 50 శాతమే ఆన్లైన్ అయినవి. 75.44% యాదాద్రి టాప్‌లో ఉంది. 13.71% తో మల్కాజ్గిరి లాస్ట్ ఉన్నదని సిఇఒ కార్యాలయం నివేదిక.

సర్ నిబంధనల ప్రకారం బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఒలు) మూడుసార్లు ఓటర్ల ఇండ్లకు వెళ్లాలని ప్రాథమిక నియమం. నగరాలు, పట్టణాల్లో అది అమలవుతున్న ప్రాంతాలను వేళ్లపై లెక్కపెట్టవచ్చు. ఒక్కసారి కూడా రాని ప్రాంతాలు వందల్లో ఉంటాయి. అయినా అంతా సజావుగా సాగుతుందని ఎన్నికల కమిషన్ గొప్పగా చెబుతోంది. బిఎల్వోలు ఒక కాలనీ కమ్యూనిటీ హాల్లో కూర్చుని అందుబాటులో ఉన్న వారికి ఫారాలిస్తున్నారు. లేదా ఆ కాలనీ బాధ్యులకు ఇచ్చిఅందజేయాలని కోరుతున్నారు. పూర్తి చేసిన ఫారాలుకూడా ఓటర్లే మళ్లీ బిఎల్ వో వద్దకు వెళ్లి సమర్పించుకునే పరిస్థితి చాలా చోట్ల ఉంది. సర్ ప్రక్రియలో ప్రాథమిక అడుగే సరిగా పడలేదని దీన్ని బట్టి తేలికగానే అర్థం అవుతుంది. అయినా మన యంత్రాంగం సమర్థత బ్రహ్మాండంగా ఉందని మనం సరిపెట్టుకోవా లి.

**అదే ప్రమాణికం ఎట్లవుతది?**

తెలంగాణలో 2002లో చేపట్టిన సర్ తర్వాత ఏడు సార్లు ఎన్నికలు



జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటు వేసిన వారందరూ కూడా ఇప్పుడు మళ్లీ తమని తామే నిఖార్సయిన ఓటర్లు గా నిరూపించుకోవాలి. ఇంటర్నెట్ ను ఉపయోగించగలిగిన వాళ్ళు కూడా 2002 నాటి సర్ జాబితాలో తమ పేర్లు వెతుక్కోవటానికి కింద మీద పడుతున్నారు. గంటలపాటు దాని కోసం ప్రయత్నించి విఫలమై చివరకు 2002 నాటి సర్‌లో తమ పేర్లు లేవని వెలుసుబాటును ఉపయోగించుకొని ఎన్యూమరేషన్ ఫామ్ ఆన్లైన్లో పూర్తి చేస్తున్నారు. దీనికి ఫోన్ నెంబరు, ఆధార్ కార్డు వివరాలను సమర్పించి వాటి ఆధారంగా వచ్చే ఒటిపిలతో వన్ టైం పాస్‌వర్డ్ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. 2002 నాటి సర్ జాబితాతో సంబంధం లేకుండానే ఓటర్ గా కొనసాగే అవకాశం ఉంటే అసలు దాంతో మొత్తం ప్రక్రియను ఎందుకు ముడి పెట్టాల్సి వచ్చిందనే ప్రశ్న తలెత్తక మానదు. రకరకాల కారణాలతో కొరతలతో దాదాపు కోటి మంది 11 రకాల డాక్యుమెంట్లతో ఏదో ఒక దాన్ని సమర్పించి తమని తాము అసలైన ఓటర్లుగా నిరూపించుకోవాలని నిబంధనలు రూపొందించటం ఎంతవరకు కరెక్టు..2002 నాటి ఓటర్ల చేర్పు మామూలుగానే జరిగిపోయింది..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పుడు సర్ సంబంధిత ప్రత్యేక హడావుడి కనబడలేదు. మామూలు ఓటర్ల జాబితా సవరణ లాగే అది జరిగి పోయింది. దీనికి భిన్నంగా ఇటీవల బిహార్, బెంగాల్, తమిళనాడులో తగిన సమయం ఓటర్లకు ఇవ్వకుండా హడావిడిగా సర్ చేపట్టడంతోనే తీవ్రస్థాయిలో వివాదాలు చెలరేగాయి. లక్షల సంఖ్యలో ఓట్లను తొలగించారు. ఈ విధానాన్ని రాజకీయ పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి.

ఇప్పుడే బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లలేని పరిస్థితి ఉంటే.. 2002లో సర్ అంత సక్రమని భావించి దాన్ని ప్రామాణికంగా తీసుకోవడం ఏ మాత్రం సహేతుకంగా అనిపించదు. అప్పటికి మొబైల్ ఫోన్లు లేవు, ల్యాండ్ లైన్‌ఫోన్ ఉన్న వాళ్ళు తక్కువే, సోషల్ మీడియా లేనేలేదు. 2002 నాటి పరిస్థితుల్లో సర్ కు చాలా పరిమితులు ఉంటాయి.

పేర్లలో, ఇంటి పేర్లలో, వయస్సు నమోదులు ఎన్నో తప్పులు ఆనాటి జాబితాలో కనబడతాయి. వీటన్నింటినీ సర్దిద్దుకోవాల్సిన బాధ్యతను ఇప్పుడు ఓటర్ల పైనే పెట్టారు. అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయడం రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ విధి. అలా నమోదు చేసిన వాళ్లను కొన్నేళ్ల తర్వాత 'మిమ్మల్ని మీరు ఓటర్లుగా నిరూపించుకోండి' అని చివరికి అదే కమీషన్ ఆదేశించటం ప్రజాప్రతినిధి చట్టాన్ని పలుచన చేయటమేనని ఇప్పటికే ఎన్నో విమర్శలు వచ్చాయి.

**ఫారం ఇస్తేనే ఓటు హక్కు– సిఇఒ వెల్లడి :**

పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్‌ఒలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ఓటరు పేరు నమోదు అవుతుందని, లేదంటే ఓటును తొలగించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్‌ఓ లకు అందజేయాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు.

**రాష్ట్రవ్యాప్తంగా 88 లక్షల ఓట్లు గల్లంతు!**

ఓటరు జాబితా సమగ్ర సవరణ సర్ ప్రక్రియ జరుగుతుండగానే తాజాగా రాష్ట్ర ఎన్నికల అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 88 లక్షల ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఆ ఓట్లలో సగం రాజధానివే అని గణంకాలు స్పష్టం చేస్తున్నాయి. బిఎల్ఓ లు సరిగా ఫారాలు పంపిణీ చేయకపోవడం, అందుకున్న ఓటర్లు నింపకపోవడం వంటి కారణాలతో ఓట్లు గల్లంతు అవుతాయని ఎన్నికల అధికారులు చెప్తున్నారు.

**జిహెచ్ఎంసి పరిధిలో భారీగా ఓట్లు రద్దు**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అధికంగా ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉంది. అయితే ఒక్కొక్క జిల్లా నుంచి 8 లక్ష ల నుంచి 12 లక్షల మేర ఓట్లు రద్దు అవుతాయని తెలుస్తుంది. ఈ జిల్లా లో ఓటరు గుర్తింపు కార్డులు ఒకటికి మించి ఉన్నాయని తేలింది.ఈ సంఖ్య పెద్ద ఎత్తున ఉండటంతో ఓటరు జాబితాలో తేడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**రెండు చోట్ల ఓటు ఉంటే?**

గతంలో ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలు లేదా ఇతర రాష్ట్రాల్లో ఓటరుగా నమోదైన వారు ఒకేచోట తమ ఓటును నమోదు చేసుకోవాలి. జిల్లాలు, రాష్ట్రాల వ్యాప్తంగా నకిలీ ఓటరు నమోదులను గుర్తించడానికి ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ (డిఎస్ఇ) సాఫ్ట్‌వేర్‌ను ప్రయోగిస్తుంది. నకిలీ నమోదులను గుర్తించిన తర్వాత అధికారులు విచారణ జరిపి, నోటీసులు జారీ చేసి తమ ఓటును నిలుపుకోవాలనుకుంటున్న నియోజకవర్గాన్ని ఎంచుకోమని ఓటర్లను అడుగుతారు. ఆ తరువాత ఇతర ప్రాంతాల నుంచి ఓటును తొలగిస్తారు.

**కొత్త ఓటర్ కు ఫారం 6...**

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు నిండి ఓటర్లుగా నమోదు కాని వారికి ఫామ్ అందదు. దానికి బదులుగా వారు కొత్తగా ఓటరు నమోదు కోసం ఉద్దేశించిన ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. చిరునామా మారితే ఓటరు బదిలి చేయడానికి ఉద్దేశించిన 8 ఫారం ఉపయోగించి దరఖాస్తు చేసుకోవాలి. రాష్ట్రంలో ప్రస్తుతం ఓటర్లుగా నమోదై ఉన్నవారు శ్రమ కోర్చయినా ఫారాలు పొంది వాటిని బిఎల్ వో లకు అందచేసి ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది.. లేకుంటే ఓట్లు గల్లంతు.. ఉనికి ప్రశ్నార్థకం!

**ఉజ్జిని రత్నాకర్ రావు,** 9490952646

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అసమ్మతి సెగ

పాకిస్థాన్ అధికార నియంత్రణలోని కశ్మీర్ మరోసారి దక్షిణాసియాలో రాజకీయంగా అత్యంత కల్లోల ప్రాంతంగా ఆవిర్భవించింది. విపరీతంగా పెరుగుతున్న విద్యుత్ బిల్లులు, ద్రవ్యోల్బణంపై, పరిపాలన తీరుపై బయలుదేరిన నిరసన విస్తృతమైన రాజకీయ ఉద్యమంగా రూపొందింది. ఇస్లామాబాద్‌కు ''ఆజాద్ జమ్మూ అండ్ కశ్మీర్'' గా తాము పిలుచుకునే భూభాగానికి మధ్య ఉన్న సంబంధాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జెఎఎసి) 38కోర్కెలతో ఇస్లామాబాద్‌కు జారీచేసిన 48గంటల అల్టిమేటం తాజా సంఘర్షణకు హేతువైంది. జులై 27న జరగనున్న ప్రాంతీయ ఎన్నికలకు ముందు ఇది ''మహత్తరమైన, అంతిమ'' పోరాటంగా ఆ ఉద్యమం హెచ్చరించింది. ఇది అనేక సంవత్సరాల్లో తొలిసారి స్థానిక నివాసితులకు, పాకిస్థాన్ ఫెడరల్ ప్రభుత్వానికి మధ్య అతి పెద్ద సంఘర్షణకు రంగం ఏర్పాటు చేసింది.

ఈ నిరసనలు ఎన్నికల రాజకీయాలకన్నా మిన్న. రాజ్యాంగ పరిమితులు, ఆర్థిక సాధకబాధకాలు, రాజకీయ ప్రాతినిధ్యం, పుష్కలంగా ఉన్న ప్రాంతీయ ప్రకృతి వనరుల పంపిణీ సమస్యలపై దశాబ్దాలుగా పేరుకుపోయిన నిరాశానిస్పృహను అది బహిర్గతం చేస్తున్నది. వివాదానికి తక్షణ ప్రేరణ – దేశ విభజన తర్వాత జమ్మూ–కశ్మీర్ నుంచి పాకిస్థాన్‌కు వలసవచ్చిన కాందిశీకులకు రిజర్వు చేసిన 12 శాసనసభ సీట్లు. ఈ ఏర్పాటు ప్రజాస్వామ్య ప్రాతినిధ్యాన్ని వక్రీకరిస్తుందని జెఎఎసి వాదిస్తున్నది. పాకిస్థాన్ నియంత్రణలోని కశ్మీర్‌లో రమారమీ 33 లక్షలమంది నివసిస్తున్నారు. వారు 33మంది భౌగోళిక నియోజకవర్గ ప్రతినిధులను ఎన్నుకుంటారు. కాగా పాకిస్థాన్‌లో రిజిస్టర్ అయిన 4.36లక్షల మంది కాందిశీక ఓటర్లు 12మందిని శాసనసభకు ఎన్నుకుంటా రు. ఇది తమ ప్రాంత రాజకీయాల్లో ఇస్లామాబాద్ పలుకుబడిని మీదుమిక్కిలి పెంచుతుందని ఉద్యమకారులు వాదిస్తున్నారు. ఈ (12) సీట్ల కు రాజ్యాంగ రక్షణ ఉందని, వాటిని అడ్మినిస్ట్రేటివ్ ఉత్తర్వుద్వారా రద్దు చేయటం సాధ్యం కాదని, సంస్కరణకు రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని పాకిస్థాన్ నియంత్రిత కశ్మీర్ సుప్రీంకోర్టు ఇటీవల రూలింగ్ ఇచ్చింది.



జెఎఎసికి సంబంధించి, ఇది పెద్ద ఫిర్యాదుకు సంకేతప్రాయ సమస్య అయింది. అది, తమ భౌగోళిక ప్రాంతాన్ని ప్రభావితం చేసిన కీలకమైన రాజకీయ నిర్ణయాలను ఈ ప్రాంతం వెలుపల తీసుకోబడుతున్నాయనే ఫిర్యాదు. జెఎఎసి సాపేక్షికంగా కొత్త సంస్థ–'' 2023 లో ఏర్పడింది. అయితే అది అత్యంత ప్రభావవంతమైన పౌర సమాజ వేదికగా శీఘ్రంగా పరివర్తన చెందింది. ప్రారంభంలో దాని కోర్కెలు – స్థానిక జలవిద్యుత్ ప్రాజెక్టులు ఉత్పత్తి చేస్తున్న విద్యుచ్ఛక్తి సబ్సిడీ రేటుకు సరఫరా చేయాలి, గోధుమల ధర తగ్గింపు, ద్రవ్యోల్బణం నుంచి ఉపశమనం. అది పెద్ద ఎత్తున సాగించిన ప్రదర్శనలు ఇస్లామాబాద్ నుంచి రాయితీలు రాబట్టింది. దాంతో సాధారణ ప్రజల్లో ఉద్యమం విశ్వసనీయత పొందింది.

తాజా 38 అంశాల కోర్కెల పత్రం గణనీయంగా ముందుకు వెళ్లింది. ఇతోధిక రాజకీయ స్వయంప్రతిపత్తి, రాజ్యాంగ సంస్కరణలు, ప్రకృతివనరులపై స్థానిక నియంత్రణ పెంపుదల, ఎన్నికల సంస్కరణలు, పరిపాలనలో జవాబుదారీతనం వాటిలో ఉన్నాయి. దీర్ఘకాలంగా ఉన్న రాజకీయ అసంతృప్తి, నిరాశలకు ఆర్థిక ఫిర్యాదులు తోడు కావటం ఉద్యమానికి ప్రజాదరణను పెంచినట్లు సూచిస్తున్నది.

పాకిస్థాన్ ఈ ప్రాంతాన్ని ''ఆజాద్'' లేదా ''స్వేచ్ఛాయుత'' కశ్మీర్‌గా అభివర్ణిస్తుంది. అయినా దానికున్న రాజ్యాంగ ప్రతిపత్తి అసాధారణంగా ఉంటుంది. పాకిస్తాన్‌లోని రాష్ట్రాలవలె తమ నియంత్రణలోని కశ్మీర్‌ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 ప్రకారం పాకిస్థాన్‌లో అధికారికంగా కలుపుకోలేదు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ లేదా సెనెట్‌లో దానికి ప్రాతినిధ్యం లేదు. అది దాని సొంత రాజ్యాంగ చట్రంలో పనిచేస్తుంది. అయితే రక్షణ, విదేశీ వ్యవహారాలు, పరిపాలనలో ప్రాముఖ్యతగల అంశాలు ఇస్లామాబాద్‌లో సంధానించబడిన సంస్థల కింద ఉంటాయి. మరో వివాదాస్పద నిబంధన ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఈ భౌగోళిక ప్రాంతం అంతిమంగా పాకిస్థాన్‌లో చేరేందుకు సమ్మతి తెలియజేయాలి. ఇది కశ్మీర్ వివాదంపై తన వైఖరిని ప్రతిబింబిస్తుందని పాకిస్థాన్ చెబుతుండగా, స్వాతంత్ర్యాన్ని, లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రతిపాదించేవారు ఇది చాలా సంకుచితమైన రాజకీయ జాగా అని వాదిస్తున్నారు.

ప్రజాస్వామిక క్రమాలను పద్ధతి ప్రకారం తారుమారు చేస్తున్నట్లు తమపై వస్తున్న ఆరోపణలను పాకిస్థాన్ తిరస్కరిస్తోంది. నిరసన ఉద్యమాలు తరచూ పెల్లుబకటానికి ప్రధాన కారణం స్థానిక సంస్థలకు పరిమిత స్వయం ప్రతిపత్తి మాత్రమే ఉందని స్థానిక ప్రజల్లో బలంగా ఉన్న భావన. ఆర్థిక సమస్యలపై ఇప్పుడున్నంత ఆగ్రహం మరోచోట కనిపించదు.

భారతదేశ భూభాగంగా ఉన్న జమ్మూ–కశ్మీర్ నుంచి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వేరేచేసే వాస్తవాధీన రేఖ వెంట పాకిస్థాన్ పరిపాలనలోని కశ్మీర్ సున్నితమైన స్థానం కలిగి ఉంది. చారిత్రకంగా పాకిస్థానీ సైన్యం, భద్రత ఏజెన్సీల ఉనికి గణనీయంగా ఉంటుంది. రెండు ప్రాంతాల్లోనూ మానవహక్కుల ఉల్లంఘనలపై అంతర్జాతీయ మానవహక్కుల సంఘాలు దఫదఫాలుగా ఆందోళన వ్యక్తం చేస్తుంటాయి. భారత రాజ్యాంగం వైఖరిలో స్వాతంత్ర్యం నాటి నుంచీ ఎట్టి మార్పు లేదు. జమ్మూ అండ్ కశ్మీర్ సంస్థానం మొత్తాన్ని అనగా పాకిస్థాన్ నియంత్రణలో ఉన్న భాగం సహా భారత దేశంలో అంతర్భాగంగా న్యూఢిల్లీ పరిగణిస్తున్నది. భారత పార్లమెంటు 1994లో ఆమోదించిన తీర్మానంలో ఈ వైఖరిని ఏకగ్రీవంగా సుస్పష్టం చేసింది.బిజెపి అధికారంలోకి వచ్చాక, పాకిస్థాన్ నియంత్రిత కశ్మీర్ అంతిమంగా భారత పరిపాలన కిందకు తిరిగి వస్తుందని దాని నాయకులు పదేపదే వక్కాణిస్తు న్నారు.

**టి.ఎన్.అశోక్**

(ఐపిఎ న్యూస్ ఎనాలిసిస్ సౌజన్యంతో)

# NEET 2026 Results

శ్రీచైతన్య మైక్రో షెడ్యూల్స్...
క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీలపై
తిరుగులేని పట్టు!
పక్కా ప్రణాళికతో NEET
2026లో ర్యాంకుల ప్రభంజనం
సృష్టించిన ఏకైక సంస్థ శ్రీచైతన్య!

## వేలాది ర్యాంకులతో విద్యార్థులను గెలిపించిన హైదరాబాద్ శ్రీచైతన్య



NEET 2026 టాప్ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన, శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ బొప్పన

## ఆలిండియా ఆల్ కేటగిరీల్లో టాప్ 10 లోపు ర్యాంకులు

| Rank | Name | Appl. No. |
|---|---|---|
| 2 | RANVEER KUMAR | 260410035204 (Gen-Ews) (DLP) |
| 2 (తెలంగాణ విద్యార్థి) | PORIKA SUNNY | 260410688632 (ST) |
| ALL INDIA 3 | UPLAKSHYA GOYAL (DLP) | 260410040821 |
| ALL INDIA 3 | KETHAVATH PRANITH (ST) | 260410224962 |
| 5 (ఆంధ్రప్రదేశ్ విద్యార్థి) | BURA SAI SHARAN | 260410265143 |
| 6 (తెలంగాణ విద్యార్థి) | K HANEESH | 260410276126 (OBC-NCL) |
| 9 | GAURAV SINGH | 260410079810 (DLP) |

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

| Rank | Name | App. No. |
|---|---|---|
| 103 | K HARIKA DEVI SRI ANUHYA | 260410287893 |
| 108 | PRIYANSHU LAMBA | 260410653073(DLP) |
| 118 | ABHIRAM M | 260410873752 |
| 123 | D SHREEGOPAL AGRAWAL | 260410037261 |
| 126 | VADDEPALLI DUSHYANT | 260410770172 |
| 156 | K V MAHANT AKSHAJ REDDY | 260410218503 |
| 158 | MAMIDI CHAITANYA | 260410474980 |
| 159 | UNNATHI JONNALA | 260410253585 |
| 167 | RAGHURAM M | 260410875192 |
| 184 | SPARS GARG | 260410011215(DLP) |
| 214 | HARSH SINGH | 260410003723(DLP) |
| 223 | VANNALI SIRI CHANDANA | 260410856184 |
| 239 | THALARI SAAI KATHIK | 260410229656 |
| 244 | H VENKATESH SHOLAPURKAR | 260411356794 |
| 259 | SAFIYASH | 260410954332(DLP) |
| 271 | SAI JITESH GOLLA | 260410938692 |
| 276 | AYUSH PRASAD | 260410471726 |
| 277 | T AJAY GOUD | 260410984359 |
| 282 | KAMIREDDY GNANA VENKAT | 260411027168 |
| 283 | GORRELA SAMPATH DIKSHIT | 260410393054 |
| 287 | SELVANITHIESH N | 260410118301 |
| 291 | K S DHEVESH KARTHIK | 260410350590 |
| 292 | M VENKATA NAGASAI RUPAK | 260410293252 |
| 352 | SEELAVALASA UTTAMRAMSAI | 260410295190 |
| 359 | ATYAM SAKET | 260410297514 |
| 368 | AVANEESH C CHINIWAL | 260410168350 |
| 393 | SUDHARSAN MS | 260410847664 |
| 406 | YERRA ABHIGNA SREENIDHI | 260410448865 |
| 416 | DURGA BS | 260410077099(DLP) |
| 423 | JAVVAJI SIVA NISHANTH | 260410852525 |
| 436 | LIKHITH P GOWDA | 260410864203 |
| 472 | SAGAN J S | 260410735807 |
| 494 | PORIKA SUNNY | 260410688632 |
| 513 | SHAIK MOHAMMAD REHAN | 260410449604 |
| 521 | SRIKRISHNA S | 260410517939 |
| 533 | PAILLA REVANTH REDDY | 260410449523 |
| 549 | M MARUTHI SATYA SRIKAR | 260410805228 |
| 596 | HEMATEJ JANGAM | 260410425523 |
| 599 | N SASHIVADAN REDDY | 260410783943 |
| 610 | KETHAVATH PRANITH | 260410224962 |
| 621 | SAHITI GEETIKA GUNITHI | 260410461348 |
| 624 | SAMBANGI JASWANTH NAIDU | 260410378440 |
| 625 | VENUTHURLA JANVITHA | 260410331110 |
| 639 | GUDEPU KRISHNA ADVIKA | 260410366840 |
| 645 | VARSHITA SRI SAI VEMULAPALLI | 260410908906 |
| 658 | PERIKETI ANURAAG | 260410303523 |
| 663 | S M NOOR UL HASSAN | 260410299940 |
| 694 | KAPADIA DARSHIL VIMAL | 260410131865(DLP) |
| 711 | GODA ADITYA | 260410491232 |
| 754 | TARUN S S | 260410040567 |
| 759 | PAARTH KUMAR CHOUDHARY | 260410261254 |
| 764 | UPPALAPATI BHAVITHA | 260410250065 |
| 769 | DANDAMUDI JAGRUTHI | 260410451841 |
| 823 | NAGABOOPATHY A N | 260410450529 |
| 862 | J KRISHNA CHAITANYA | 260410257706 |
| 864 | SURYA S | 260411051017 |
| 873 | ERINA FARAZ FARISHTA | 260410719096 |
| 890 | NARRA NIKHIL | 260410254661 |
| 891 | LOHIT GANDRA | 260410257394 |
| 905 | AVULA HARSHITH | 260410229729 |
| 959 | DAYANITHA P | 260411326918 |
| 962 | KIRTI | 260410327306 |
| 965 | ELAVALA BHAVADEEP REDDY | 260410415225 |
| 966 | K SIDHARTH | 260410279457 |
| 967 | SRIPATHI VAISHNAVI | 260410784148 |
| 970 | KOTTANA SAI BHAVYA | 260410391615 |
| 992 | H SINGH SARANGDEVOT | 260411038488(DLP) |

*Congratulations to Students, Parents & Staff*

## WHILE OTHERS TEACH, WE TRANSFORM ASPIRANTS INTO TOPPERS

Sri Chaitanya's revolutionary **VAIDYAH Program** for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET . With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top medical colleges!

LTC Vaidyah NEET -2027 Salient Features:
No of teaching periods in total Program:
Botany: 150 (Learning Phase) + 55 (Revision Phase) = 205
Zoology: 150 (Learning Phase) + 55 (Revision Phase) = 205
Physics : 315 (Learning Phase) + 110 (Revision Phase) = 425
Chemistry: 300 (Learning Phase) + 110 (Revision Phase) = 410
No of NEET tests in total program:
No of NEET Weekend Tests : 24
No of NEET Cumulative Tests: 6

No of NEET Module Tests (Revision): 15
No of NEET Part Tests (Revision) : 6
No of NEET Grand Tests : 15
No of NEET CBT (online) in IL meta app: 25
Total no of NEET Tests: 66 + 25 = 91
No of questions to be tested:
Botany: 4095, Zoology: 4095,
Physics: 4095 and Chemistry: 4095
Total no of questions: 16380

### Merit concessions based on NEET-2026 Marks in Telangana

| Marks range | % Concession on total fee |
|---|---|
| 395 and above | 90% |
| 385 to 394 | 75% |
| 375 to 384 | 50% |
| 365 to 374 | 40% |
| 355 to 364 | 30% |
| 345 to 354 | 25% |
| 325 to 344 | 20% |

Note: above concessions are applicable upto 24th July 2026

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

HYDERABAD: BOYS RESI : RV HOUSE A/C - 99890 65786 | PANANIYA - 9492352617 | AGASTYA SRI A/C 1- 9177345533, AGASTYA SRI A/C 2 - 9949436457, 9441015639, 9177538334. | SRI SAI DHARBAR -MIYAPUR: 8977002958 | HYDERABAD : GIRLS RESI: NAGOLE: 9177878635 | BANDLAGUDA - 8247008202 | VYDEHI BHAVAN - 9642395095 | SAI SOWDHAM 2 A/C-9177417654 | LAND MARK - 9177417654, 9177224151, 7702737417 | AKSHARA SR NAGAR : 9177564422, 9100264123 | HYDERABAD: DAYS: DSNR ZONAL - 9849999057 | NARAYANAGUDA & CHIKKADPALLY-9177561296, 9177561332/1372/376/554, 9154137370, 8977022932 | KPHB RAMAN BHAVAN (KUKATPALLY) - 9491881101, 9885172536 | KUKATPALLY - 9177711845, 9177210888 | SHANKARI BHAVAN MADINAGUDA- 9177221710, 7569819285 | RATAN TATA SANATH NAGAR - 9100263369, 9100066274 | DR BSRAO SOUDHAM, AMEERPET- 9100066270, 9177857862 | RAMAN BAHVAN: 9491881101 | SRINIVASA COMPLEX, KUKATPALLY: 9100066282, 9177525640, 9440178403 | HERITAGE GIRLS:8247008202 | UPPAL -PEERDHJIGUDA: 9492352617, 9177625854.

Sri Chaitanya Educational Committee INDIA

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for Registration

## Sri Chaitanya ACADEMY

India's Most Trusted
Result-Oriented Coaching Center!

ADMISSIONS OPEN
NEET & IIT-JEE
1 & 2 Years Courses

HYDERABAD: KUKATPALLY - 91778 67087 | KONDAPUR - 95151 11428 | SUCHITRA - 70931 27444 | TRIMULGHERRY - 91774 44837 | DILSUKHNAGAR - 91774 44326 | HIMAYATHNAGAR - 91774 44341 | AMEERPET - 95151 11054 | SHAIKPET - 91774 44350

## Know Your Place Among Crores of Students

Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount

Get UPTO 100% SCHOLARSHIP*

- NASA Trips
- Gadgets
- Cash Prizes

SCORE 2026 FOR GRADES 3-11
INDIA'S LARGEST TALENT SEARCH EXAM
Sri Chaitanya Outstanding Achiever Reward Examination

For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
ఐఐటీ, మెడికల్, ఒలింపియాడ్ & ఇతర పోటీ పరీక్షలకు సాటిలేని ఎంపిక

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

Exam Dates > 4 అక్టోబర్ & 11 అక్టోబర్ 2026

రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి
Scan the QR code for Registration

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

ఆధునిక చిత్రకళా రీతులు
రూ॥150/-
పేజీలు:150

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

### జలగం ప్రసాద్‌కి ఎదురుదెబ్బ

వ్యక్తిగత భద్రత శాశ్వత హక్కు కాదని, పరిస్థితులను బట్టి భద్రత కల్పిస్తారని హైకోర్టు స్పష్టం చేసింది. భద్రత ఉపసంహరణను సవాలు చేస్తూ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది? క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న వ్యక్తి భద్రతను హక్కుగా కొనసాగించాలని కోరలేరని పేర్కొంది. తన తండ్రి ఉమ్మడి ఏపీ సీఎం గా నక్సలైట్ల ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశారని కేంద్ర హోమ్ శాఖ మంత్రిగా పనిచేశారని, నేటికీ నక్సలైట్ల నుంచి ముప్పు ఉందంటూ జలగం ప్రసాదరావు పిటిషన్ దాఖలు చేశారు.

సంపుటి 09, సంచిక: 228 | శనివారం | 18-07-2026 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## 'ధరణి' లావాదేవీలపై
# విచారణకు సెట్

### రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం
### రాష్ట్రంలో 40 శాతం లోటు వర్షపాతం

- ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంచనావేసేందుకు ప్రత్యేక బృందాన్ని పంపాలని కేంద్రానికి విజ్ఞప్తి
- రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై లేఖ
- తాగు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేయాలి
- తాగునీటికి ఇబ్బందులు లేకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి
- తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలు సాగుచేయాలి
- ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, సమావేశాలు
- 20న ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాలకు నిర్ణయం



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్రం ఒక ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, పంటల సాగు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రభావం, తాగునీరు సాగునీటి ఇబ్బందులు, ఉపాధి కూలీల పరిస్థితులను సమగ్రంగా వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని మంత్రివర్గం తీర్మానించింది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధరణి' (టెండర్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి) ప్రస్తుత భూభారతి వరకు జరిగిన ప్రతి అంశంపై విచారణ చేపట్టేందుకు




ప్రత్యేక దర్యాప్తు సంస్థను (స్పెషల్ ఎంక్వయిరీ టీమ్ – సెట్) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. 'ఎల్‌నినో' కరువు పరిస్థితుల్లో రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేసేందుకు జిల్లా మంత్రులు, ఎంఎల్‌ఎలు, నిపుణులు, శాస్త్రవేత్తలతో కలిసి పర్యటించి, ఒక నివేదికను రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని, తెలంగాణ రాష్ట్రంలోని క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేక కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు

తరువాయి 6లో

## కొత్త ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్
# ఉద్యోగులకు భరోసా

- ఎనిమిది లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు లబ్ధి
- రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్ నెట్‌వర్క్‌ల ఆసుపత్రుల్లో వైద్య సేవలు
- హెల్త్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ డీడ్, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ వెబ్‌పోర్టల్ ప్రారంభం




ప్రజాపక్షం/హైదరాబాద్

నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు పెండింగ్‌లో పెట్టిన బిల్లులను ప్రతినెలా రూ.2 వేల కోట్ల చొప్పున విడుదల చేస్తున్నామని, ప్రతి 15 రోజులకోసారి తానే స్వయంగా దీనిని సమీక్షిస్తూ ఒక్క రూపాయి కూడా పెండింగ్ లేకుండా చూస్తున్నామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న నేపథ్యంలో ప్రతి ఉద్యోగి కూడా రెట్టింపు ఉత్సాహంతో, నిబద్ధతతో

తరువాయి 6లో

# 20 వరకు బతికే ఉంటా...

- సోనమ్ వాంగ్‌చుక్ స్పష్టీకరణ
- 20వ రోజూ కొనసాగిన నిరవధిక నిరాహారదీక్ష
- పర్యావరణ కార్యకర్త ఆరోగ్యం క్లిష్టదశకు చేరుకుందని డాక్టర్ల హెచ్చరిక
- దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నేత పవన్ ఖేరా



**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ గత 20 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. అయితే ఆయన ఆరోగ్యం క్లిష్ట దశకు చేరిందని డాక్టర్లు హెచ్చరించారు. అయినప్పటికీ తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల 20 వరకు ప్రాణాలతో ఉంటానని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ జంతర్ మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ' (సిజెపి) చేపట్టిన ఆందోళన శుక్రవారంతో 28వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా వాంగ్‌చుక్, ఇతర నిరసనకారులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు. నిరసన ప్రదేశంలో మద్దతుదారులను ఉద్దేశించి వాంగ్‌చుక్ మాట్లాడుతూ తన శారీరక ఆరోగ్యం క్షీణిస్తున్న విషయాన్ని అంగీకరించినప్పటికీ, తన సంకల్పం మాత్రం చెక్కుచెదరలేదని పేర్కొన్నారు. 'నేను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోపల మాత్రం చాలా దృఢంగా ఉన్నాను. మీరందరూ కూడా లోపలా, బయటా దృఢంగా ఉన్నారని నాకు నమ్మకం ఉంది. 20న మనం పార్లమెంటుకు శాంతియుత ర్యాలీని నిర్వహించాల్సి ఉంది, ఆ సమయానికి మనకు ఈ శక్తి అవసరం. మనం కలిసి వెళ్లి ప్రజాస్వామ్య దేవాలయంలో మన విన్నపాన్ని సమర్పిద్దాం' అని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జులై 20 వరకు నేను ప్రాణాలతో ఉంటానని, ఒకవేళ మీరు రాకపోయినా, 20 నాటి కార్యక్రమం విజయవంతం కాకపోయినా, దెయ్యంలా తిరిగి వస్తాను అని ఆయన సరదాగా అనడంతో అక్కడి ప్రజలు హర్షధ్వానాలు చేశారు. గత 24 గంటల్లో వాంగ్‌చుక్ బరువు మరో 350 గ్రాములు తగ్గింది, దీంతో ఆయన మొత్తం బరువు తగ్గుదల సుమారు 9.5 కిలోలకు చేరింది. ఆయనకు చికిత్స అందిస్తున్న వైద్య బృందం విడుదల చేసిన ఆరోగ్య నివేదిక ప్రకారం, వాంగ్‌చుక్

తరువాయి 6లో

## నేటి నుంచి పాల్వంచలో గిరిజన సమాఖ్య
# రాష్ట్ర 3వ మహాసభలు

### ప్రారంభం సందర్భంగా నేడు 5వేల మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ, రేపు ప్రతినిధుల సభ

ప్రజాపక్షం/పాల్వంచ




నేటి నుండి రెండురోజుల పాటు తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) రాష్ట్ర 3వ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ కేంద్రంగా జరగనున్నాయి. 18,19 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి, అఖిలభారత ఆదివాసీ మహాసభ ఇన్‌చార్జ్ డి అనిరాజా, అఖిలభారత ఆదివాసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి పసుపతి కోల్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావుతో పాటు తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన అధ్యక్ష్య కార్యదర్శులు అజ్మీరా రామ్మూర్తి నాయక్, రమావత్ అంజయ్య, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేశ్ పాల్గొంటున్నారు. ఈ మహాసభల సందర్భంగా తొలిరోజు 18వ తేది శనివారం సభా ప్రాంగణమైన సోయం గంగులు, తాను నాయక్ ప్రాంగణం (లాటీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం) నుండి ఆర్‌డిఓ కార్యాలయం మీదుగా అమరజీవి సిద్ధి వెంకటేశ్వర్లు స్మారక విగ్రహం వరకు 5వేల మందితో భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతరం అదే ప్రాంతంలో భారీ బహిరంగ సభ జరగనుంది. మరుసటి రోజు 19వ తేది శనివారం సభా ప్రాంగణంలో 230 మందితో ప్రతినిధుల నిర్వహించనున్నారు. గిరిజనుల హక్కులు, ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో విస్తృతంగా చర్చించి కీలక తీర్మాణాలు చేయనున్నారు.

పత్రికా సమావేశాల్లో ప్రధాని మోదీ మాట్లాడకపోవటంపై విదేశాంగ అధికారుల సమర్థనకు ఎడిటర్స్ గిల్డ్ ఖండన 05



## పట్టాలెక్కిన
# తొలి హైడ్రోజన్ రైల్

### హర్యానాలోని జింద్‌లో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ
### 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారానికి విజయవంతమైన ఉదాహరణగా అభివర్ణన

**జింద్ :** భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హర్యానాలోని జింద్, సోనిపట్‌లను ఈ రైలు అనుసంధానిస్తుంది. జింద్, సోనిపట్ మధ్య ఉన్న 89 కిలోమీటర్ల దూరాన్ని ఈ రైలు రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. మార్గమధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. అయితే ఈ నూతన శకాన్ని పర్యావరణ అనుకూల రవాణా (గ్రీన్ మొబిలిటీ) దిశగా ఒక గొప్ప ముందడుగు అని, 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారానికి విజయవంతమైన ఉదాహరణగా మోదీ అభివర్ణించారు. కాగా, కొత్త రైలు ప్రారంభోత్సవంతో హైడ్రోజన్‌ఆధారిత రైళ్లను నడుపుతున్న దేశాల సరసన భారత్ చేరింది. అలాగే రైల్వే రంగంలో స్వచ్ఛమైన, సుస్థిర రవాణా విధానాన్ని అవలంబించే దిశగా ఇది ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు. కాగా, జింద్ నుండి రైలును ప్రారంభించిన తర్వాత, ప్రధాన మంత్రి రూ. 14,700 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయడంతో పాటు వాటికి శంకుస్థాపన కూడా చేశారు. ఈ హైడ్రోజన్‌ఆధారిత రైలు 'ఆత్మనిర్భర్ భారత్'కు, స్వచ్ఛమైన, భవిష్యత్తు అవసరాలకు అనుగుణమైన రవాణా వ్యవస్థ పట్ల మనకున్న నిబద్ధతకు గర్వకారణమైన చిహ్నమని మోదీ అన్నారు. భారతీయ రైల్వే నేడు ఒక కీలక ముందడుగు వేసిందని, ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు అని ఆయన తదనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గత కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వంపై మోదీ పరోక్ష విమర్శలు చేశారు. 2014కు ముందే ఇలాంటి పరిస్థితి తలెత్తి ఉంటే భారతీయ రైల్వే కార్యకలాపాలు స్తంభించిపోయేవని, ఎందుకంటే అప్పట్లో దేశంలోని చాలా ప్రాంతాల్లో రైళ్లు ప్రధానంగా డీజిల్‌తో నడిచేవని ఆయన అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల గురించి ప్రస్తావిస్తూ

తరువాయి 6లో

## హైటెక్ సిటీ అమృత్ రైల్వే స్టేషన్
# జాతికి అంకితం

- 75 పునరాభివృద్ధి చెందిన స్టేషన్లను ప్రారంభించిన మోదీ
- తెలంగాణలో రూ.40 వేల కోట్ల రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి : ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసిన హైదరాబాద్ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో జాతికి అంకితం చేశారు. దేశంలోని 20 రాష్ట్రాల్లో రూ.25 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు 75 అమృత్ రైల్వే స్టేషన్లను జలంధర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎవ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. తెలంగాణలో రూ.40 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రోడ్డు, రైలు, విమానయాన రంగాల్లో

తరువాయి 6లో

# హైకోర్టు అనుమతి

### నేడు బిఆర్‌ఎస్ యువ సంగ్రామ సదస్సు

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించనున్న 'యువ సంగ్రామ సదస్సు'కు హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సభ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. సభను పూర్తిగా శాంతియుతంగా నిర్వహించాలని, జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, రహదారుల దిగ్బంధం లేదా ప్రజలకు అసౌకర్యం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా నిర్వాహకులు చూసుకోవాలని ఆదేశించింది. అలాగే రెచ్చగొట్టే ప్రసంగాలు, విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, చట్టంశాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు విధించే సహేతుకమైన అన్ని షరతులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవీ దేవి శుక్రవారం

తరువాయి 6లో

## పిఎం, సిఎంల తొలగింపు బిల్లు
# ఈ సమావేశాల్లో లేనట్టే!



**న్యూఢిల్లీ :** తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటూ 30 రోజులు జైల్లో ఉన్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులను తొలగించే అంశానికి సంబంధించిన బిల్లును పరిశీలిస్తున్న పార్లమెంటరీ సంయుక్త కమిటీ, తాను చేసిన సిఫార్సులపై ఒక్కొక్కటిగా ఓటింగ్ జరుగుతున్న తరుణంలో ముసాయిదా నివేదిక ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడం ఒక నాటకీయ పరిణామంగా మారింది. 130 వ సవరణ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త కమిటీ, ఇటీవల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో 5 సిఫార్సులను చేసింది. శుక్రవారం కమిటీ ప్రతీ సిఫార్సుపై విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్నప్పుడు భాగస్వాములతో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య మరిన్ని చర్చలు అవసరమనే నిర్ణయానికి వచ్చింది. ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాద్–ఉల్–ముస్లిమీన్ (ఎఐఎంఐఎం)కు చెందిన అసదుద్దీన్ ఒవైసీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) ఎంపి సుప్రియా సూలే తమ అసమ్మతి పత్రాలను సమర్పించినప్పటికీ చివరి నిమిషంలో ఆమోదాన్ని వాయిదా వేయాలని ప్యానెల్ నిర్ణయించిన తర్వాత వాటిని

తరువాయి 6లో

# రాష్ట్రంలో వేగంగా 'సర్'

- 3.38 కోట్ల మంది ముందస్తు ఓటర్లు !
- 61 శాతం ఇసి ఫారాల డిజిటైజేషన్ పూర్తి
- 2.06 కోట్లకు పైగా ఫారాల నమోదు
- ఇంకా 1.18 కోట్ల ఫారాలు పెండింగ్



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల జాబితా సవరణ, క్రమబద్ధీకరణ ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా కొనసాగుతోందని ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ఎలక్టోరల్ ఫారాల (ఈఎఫ్) డిజిటైజేషన్ పనులు ఇప్పటివరకు 61.05 శాతం పూర్తయ్యాయి. శుక్రవారం సాయంత్రం 6.01 గంటల వరకు ఈసిఐ నెట్ డ్యాష్‌బోర్డ్‌లో నమోదైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో మొత్తం ముందస్తు డ్రాఫ్ట్ ఓటర్ల సంఖ్య 3,38,26,448 కి చేరింది. ఈ భారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు నియమించిన మొత్తం 35,984 మంది బూత్ లెవెల్ అధికారులకు వంద శాతం విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారు. మొత్తం 2,06,52,577 ఫారాలు డిజిటలైజ్ చేయగా, 1,18,39,042 ఫారాలు (35 శాతం) ఇంకా డిజిటలైజ్ చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,38,26,446 ఈఎఫ్‌లు ముద్రించగా, 3,38,26,421 ఫారాలను పంపిణి చేసి, దాదాపు వంద శాతం పంపిణీ

తరువాయి 6లో

## ఐదు దేశాలపై అమెరికా
# 100 శాతం దిగుమతి సుంకం!




**వాషింగ్టన్:** అమెరికా సెనేట్‌లో రష్యాపై మరింత ఆర్థిక ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో కొత్త బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న ప్రపంచంలోని ప్రధాన ఐదు దేశాలపై '100 శాతం దిగుమతి సుంకం' (టారిఫ్) విధించాలని ప్రతిపాదించారు. ఈ జాబితాలో భారత్, చైనా, స్లోవేకియా, హంగేరీ, అజర్‌బైజాన్ ఉన్నాయి. ఈ బిల్లుకు అమెరికా సెనేట్‌లో 60 మందికి పైగా సభ్యుల మద్దతు లభించింది. డెమోక్రటిక్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెన్‌థాల్, ఇటీవల మరణించిన రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ కలిసి ఈ చట్ట ప్రతిపాదనను రూపొందించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రేన్ యుద్ధాన్ని కొనసాగించేందుకు పొందుతున్న చమురు ఆదాయాన్ని తగ్గించడమే దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. అందుకోసం రష్యా రాజకీయ నాయకత్వం, ఆర్థిక సంస్థలు, ఇంధన రంగం, ఆంక్షలను తప్పించుకునే నెట్‌వర్క్‌లపై కఠిన ఆంక్షలు విధించాలని బిల్లులో ప్రతిపాదించారు. అయితే రష్యా నుంచి సహజ వాయువు దిగుమతి చేసుకుంటున్న కొన్ని యూరోపియన్ దేశాలకు ఈ బిల్లు మినహాయింపు కల్పిస్తోంది. రష్యా మొత్తం

తరువాయి 6లో

# విద్య, వైద్యంపై పెట్టే ఖర్చు రాష్ట్ర ప్రగతికి పెట్టుబడి

● 247 స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను అందజేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి వివేక్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్య, వైద్యరంగాలపై ప్రభుత్వం పెట్టే ఖర్చు కేవలం ఉచిత సంక్షేమం మాత్రమే కాదని, అది మన రాష్ట్ర స్థూల ఉత్పత్తిని పెంచేందుకు మానవ వనరులపై పెట్టే దీర్ఘకాలిక పెట్టుబడి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన 247 మంది నర్సింగ్ ఆఫీసర్లకు బంజారాహిల్స్‌లోని సేవాలాల్ భవన్‌లో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి నియామక పత్రాలను డిప్యూటీ సిఎం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నియామక పత్రాలు అందుకున్న నర్సింగ్ అధికారులను అభినందిస్తూ, నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది ఆపదలో ఉన్న దీన జనులకు ప్రేమతో సేవలు అందించే ఒక పవిత్రమైన సేవ అని కొనియాడారు. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రత్యేక దృష్టి సారించి, దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణను సాధించి జిఓలను విడుదల చేశారని కొనియాడారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం ఇఎస్ఐ సేవలు రాష్ట్రంలోని సుమారు 20 లక్షల మంది బీమా పొందిన కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిపి దాదాపు 75 లక్షల మంది లబ్ధిదారులకు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఇఎస్ఐ ఆసుపత్రులను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో కూడా ఈ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, ఇఎస్ఐ జాయింట్ డైరెక్టర్ క్రాంతి సాగర్‌తో పాటు ఇఎస్ఐ, కార్మిక శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్

● మరింత కట్టుదిట్టంగా రవాణశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్: మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా కమిషనర్ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. జూన్ 8 నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేసిన మొబైల్ స్క్వాడ్‌ల పనితీరును సమీక్షించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్య లు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, అడిషనల్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసిలు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, డిటిసిలు రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి, ప్రమీల, వాణి, సదానందం, ఆఫ్రిన్, ఓఎస్‌డి సైదులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు అందుబాటులో సమాచారం



● తెలంగాణ మీడియా అకాడమీలో డిజిటల్ ఆర్కీవ్స్‌పై చర్చ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ మీడియా అకాడమీ చేపడుతున్న డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందు కోసం శుక్రవారం మనసు ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చర్చలు జరిపారు. తెలంగాణ మీడియా అకాడమీ పాత తెలుగు, ఆంగ్ల, ఉర్దూ వార్తాపత్రికలను డిజిటలైజ్ చేసి జర్నలిస్టులు, పరిశోధకులు, విద్యార్థులు, ఇతర ఆసక్తిగల వారికి లక్షలాది పేజీల సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణకు సంబంధించిన సుమారు 8 లక్షల పేజీలు డిజిటల్ ఆర్కీవ్స్‌లో నిక్షిప్తమై ఉన్నాయి. ఈ విలువైన సమాచారాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సమాచార శోధనను సులభతరం చేయడం వంటి అంశాలపై మనసు ఫౌండేషన్ ప్రతినిధులతో విస్తృతంగా చర్చలు జరిగాయి. సమావేశంలో మనసు ఫౌండేషన్ చైర్మన్ రాయుడు, సభ్యులు చంద్రమౌళి, దాము బాలాజీ, వి.శేషతలపతి సాయి, ఎ.వి. రమణమూర్తి, జగన్, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచందర్ రావు, అకాడమీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనసు ఫౌండేషన్ దాదాపు 28 లక్షల పేజీల చారిత్రక వార్తా పత్రికలు, పుస్తకాలు, గెజిట్లు, మ్యాగజైన్లు, ఇతర విలువైన పత్రాలను డిజిటలైజ్ చేసి భద్రపరిచిన విశిష్ట సేవలను తెలంగాణ మీడియా అకాడమీ అభినందించింది. భవిష్యత్ తరాలకు చారిత్రక సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే డిజిటల్ ఆర్కీవ్స్‌ను మరింత విస్తరించే దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, డిజిటలైజ్ చేసిన పత్రాలకు సమగ్ర ఇండెక్సింగ్, డాక్యుమెంటేషన్ నిర్వహించడం, ప్రత్యేక డిజిటల్ ఆర్కీవ్ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేయడం, డేటా భద్రత కోసం ప్రత్యామ్నాయ కాపీలను భద్రపరచడం, జాతీయ స్థాయి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఉత్తమ విధానాలను అనుసరించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. డిజిటల్ ఆర్కీవ్స్, ఆర్కీవ్ నిర్వహణ, మీడియా పరిశోధన, జర్నలిజం చరిత్ర, డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు నిర్వహించాలని మనసు ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు. చారిత్రక మీడియా సంపదను సంరక్షించడం, పరిశోధనకు ప్రోత్సాహం అందించడం, డిజిటల్ ఆర్కీవ్స్‌ను మరింత బలోపేతం చేయడం కోసం తెలంగాణ మీడియా అకాడమీ, మనసు ఫౌండేషన్ పరస్పర సహకారంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో మాంగళ్య షాపింగ్‌మాల్



● ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన నటి మీనాక్షి చౌదరి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో దిల్‌సుఖ్‌నగర్‌లో శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ దిల్‌సుఖ్‌నగర్ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉందని, వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగ ళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహా మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. "తమ స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్‌గా ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోందని, ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్‌కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు.

# 'నీట్'లో బిసి గురుకుల విద్యార్థుల సత్తా

193 మందిలో 176 మంది అర్హత

25 మందికి ఎంబిబిఎస్ సీట్లు వచ్చే అవకాశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు నీట్ 2026లో మెరుగైన ఫలితాలు సాధించారు. పరీక్షకు హాజరైన 193 మంది విద్యార్థుల్లో 176 మంది అర్హత సాధించారు. వీరిలో 25 మందికిపైగా ఎంబిబిఎస్, 70 మందికిపైగా బిడిఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేద, యూనానీ కోర్సుల్లో సీట్లు లభించే అవకాశం ఉందని గురుకుల సొసైటీ తెలిపింది. విద్యార్థుల్లో బి.హిమాణి (490), జి.సుప్రియ (485), ఎం.శివాత్మిక (473) అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులు, అధ్యాపకులను అభినందిస్తూ పేద బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నందుకే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. బిసి సంక్షేమ శాఖ సలహాదారు వి.హనుమంతరావు, ప్రిన్సిపల్ కార్యదర్శి (ఎఫ్‌ఎసి) బాలమాయ దేవి, గురుకుల కార్యదర్శి బడుగు సైదులు కూడా విద్యార్థులను అభినందించారు.

**నీట్‌లోగురుకుల విద్యార్థుల ప్రతిభ 333 మందికి సీట్లు వచ్చే అవకాశం**

నీట్ 2026లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు మరోసారి మెరుగైన ఫలితాలు సాధించారు. సుమారు 333 మంది విద్యార్థులకు ఎంబిబిఎస్, బిడిఎస్‌తో పాటు ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశాలు లభించే అవకాశం ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యత, గురుకులాల్లో నాణ్యమైన బోధన, ప్రత్యేక కోచింగ్, ఆధునిక మౌలిక వసతులు, నిరంతర అకడమిక్ పర్యవేక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, కోచింగ్ బృందాలను ఆయన అభినందించారు. వైద్య విద్యలో ప్రవేశం పొందనున్న విద్యార్థులు సమాజానికి సేవ చేసే ఉత్తమ వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# 'నీట్' ఫలితాల్లో ఆల్ ఇండియా అగ్రస్థానంలో శ్రీచైతన్య

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నీట్ 2026 ఫలితాల్లో శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మొదటి ర్యాంకును శ్రీ చైతన్య విద్యార్థి ఆర్యన్ గుప్తా సాధించారు. అలాగే ఓపెన్ కేటగిరీలో టాప్10 ర్యాంకుల్లో తెలంగాణకు చెందిన 8 మంది శ్రీ చైతన్య విద్యార్థులు నిలిచి సంస్థకు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్ ఆర్యన్ గుప్తా, 3వ ర్యాంక్ ఉపలక్ష్య గోయల్, 5వ ర్యాంక్ బూరా సాయి శరణ్, 6వ ర్యాంక్ కె.హనీష్, 9వ ర్యాంక్ గౌరవ్ సింగ్ సాధించారు. అలాగే ఓపెన్ కేటగిరీలో టాప్ 10లో 8 ర్యాంకులు, టాప్20లో 6 ర్యాంకులు, టాప్ 50లో 12 ర్యాంకులు, టాప్ 100లో 18 ర్యాంకులు, టాప్ 1000లో 84 ర్యాంకులు శ్రీ చైతన్య విద్యార్థులు సాధించినట్లు సంస్థ తెలిపింది. తెలంగాణ రాష్ట్రం నుంచి టాప్ 10లో 8 ర్యాంకులు, టాప్ 100లో 67 ర్యాంకు లు శ్రీ చైతన్య విద్యార్థులకే దక్కినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా సంస్థ అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల నిబద్ధత, శాస్త్రీయ బోధన విధానాలు, నిరంతర పరీక్షల వ్యవస్థ, వ్యక్తిగత మార్గదర్శకత వల్లే ఈ ఘన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

## పత్రికా సమావేశాల్లో ప్రధాని మోదీ మాట్లాడకపోవటంపై విదేశాంగ అధికారుల సమర్థనకు ఎడిటర్స్ గిల్డ్ ఖండన

**న్యూఢిల్లీ:** స్వదేశంలో లేదా విదేశాల్లో ముందస్తు సన్నాహం లేకుండా పత్రికా సమావేశాలు నిర్వహించటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విముఖత చూపే వ్యవహారాన్ని ఒక విజయవంతమైన రాజకీయవేత్తగా ఆయన తన గ్రామీణ ఓటర్లతో నేరుగా సంభాషించడానికి ఇష్టపడతారంటూ విదేశాంగ మంత్రిత్వ శాఖలోని కొందరు అధికారులు సమర్థించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను ఎడిటర్స్ గిల్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండించింది. ప్రధాని మీడియా నుండి ప్రశ్నలు ఎందుకు స్వీకరించడం లేదనే ప్రశ్నకు బదులుగా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి చెప్పిన మాటల్లో తీవ్రమైన లోపాలు ఉన్నాయని పేర్కొంది. భావ ప్రకటనా స్వేచ్ఛ, మీడియా స్వేచ్ఛపై మరింత ప్రతికూల ప్రభావాన్ని చూపే తేలికపాటి పసలేని వాటికి దూరంగా ఉండాలని ఉన్నత పదవుల్లోని అధికారులను కోరింది. ఈ మేరకు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సంజయ్ కపూర్, ప్రధాన కార్యదర్శి రాఘవన్ శ్రీనివాసన్, కోశాధికారి తెరిసా రెహమాన్‌ల పేరుతో గురువారం ఒక ప్రకటన విడుదలైంది.

పశ్చిమ ఆసియా యుద్ధం నేపథ్యంలో ప్రపంచం అపూర్వమైన ఇంధన సంక్షోభంలో కూరుకుపోయిన తరుణంలో ప్రధానమంత్రి అత్యవసర రాజకీయ, ఆర్థిక సమస్యల గురించి పట్టణ, గ్రామీణ ప్రజలకు నిత్యం సమాధానం చెప్పవలసి ఉంటుందని ఎడిటర్స్ గిల్డ్ గుర్తు చేసింది. అయితే, ఇలాంటి భారీ సంక్షోభంపై ప్రధాని తన అభిప్రాయాలను ఏ విధమైన మీడియాతోనూ పంచుకునేందుకు విముఖత చూపారనేది వాస్తవమని పేర్కొంది. ప్రజాస్వామ్య ప్రపంచంలో అధినేతలు మీడియాను విస్మరించకపోవటమే కాకుండా, భాగస్వామ్య ప్రక్రియలో ఒక అంతర్భాగంగా మీడియాతో క్రమం తప్పకుండా సంభాషిస్తూ, ప్రశ్నలను ఎదుర్కొంటారని గుర్తు చేసింది. సరైన రీతిలో పనిచేసే ప్రతి ప్రజాస్వామ్యంలోనూ ప్రజల తరపున మీడియా మాట్లాడుతుందని, ప్రభుత్వ పదవులలో ఉన్నవారి నుండి జవాబుదారీతనాన్ని కోరుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర, తీవ్రమైన సమస్యలపై స్పందనలను కోరుతుందని పేర్కొంది. ప్రధానంగా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరిగే మందస్తు లిఖిత సమాచారం ఆధారంగా సాగే ఏకపక్ష సమాచార ప్రసారాలు, స్వతంత్ర మీడియాతో ప్రజల సంభాషణకు ప్రత్యామ్నాయం కాబోవని ఎడిటర్స్ గిల్డ్ స్పష్టం చేసింది.

# సమస్యల సుడిగుండంలో గిరిబిడ్డలు

● గిరిజన బతుకుల్లో వెలుగులు నింపని ఐటిడిఏలు

నేటి నుండి భద్రాద్రి జిల్లాలో

● టిజిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారు 8 దశాబ్ధాలు గడుస్తున్నా రాష్ట్రంలోని గిరిజనుల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పులు చోటు చేసుకోలేదు. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, గిరిజన సంక్షేమ చట్టాలు, అభివృద్ధి పథకాల అమల్లో తీవ్ర లోపాలు ఉండటంతో అడవి బిడ్డలు ఇప్పటికీ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. భూ హక్కులు మొదలు విద్య, వైద్యం, ఉపాధి వరకు ప్రతీ రంగంలో గిరిజనులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్, కుమరంభీమ్ ఆసీఫాబాద్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, నాగర్‌కర్నూల్, నిర్మ ల్, ఆదిలాబాద్ తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో 32 ప్రధాన గిరిజన తెగల వారు నివసిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 36లక్షల 95వేల మంది గిరిజనులు రాష్ట్రంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరు రాష్ట్ర జనాభాలో 9.34 శాతంగా ఉన్నారు. ఈ గిరిజనుల కోసం అమలు చేయాల్సిన చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. భూ బదాలాయింపు నియంత్రణ చట్టాలు, అటవీహక్కుల చట్టం, పీసా చట్టం వంటి కీలక నిబంధనల అమలులో నిర్లక్ష్యం కారణంగా గిరిజనులు తమ హక్కులను కోల్పోతున్నారని సామాజిక సంస్థలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీలో గిరిజనేతరుల ఆధిపత్యం పెరుగుతోందన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భూములు, వ్యాపారాలు, కాంట్రాక్టులు ప్రభుత్వ పథకాల అమల్లో గిరిజనులకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు. చట్టాల అమలుపై పర్యవేక్షణ లోపించడంతో ఈ పరిస్థితి మరింత తీవ్రమవుతోందని అంటున్నారు.

**అభివృద్ధికి అమడ దూరంలో :** రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులేస్తున్నప్పటికీ అనేక గిరిజన తండాలు, గూడేలు ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాలకు ఆమడ దూరంలో ఉన్నాయి. రహదారులు, తాగునీరు, విద్యుత్, కమ్యూనికేషన్, రవాణా సదుపాయాలు అందుబాటులో లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో అనేక గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నాయి. విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారుతోంది. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు ఏర్పాటు చేసినప్పటికీ ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల సమస్య, విద్యార్థుల డ్రాపౌట్లు గిరిజన విద్యను దెబ్బతీస్తున్నాయి. మరోవైపు అటవీ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యులు, వైద్య సిబ్బంది, అంబులెన్సులు తగినస్థాయిలో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను డోలీల్లో వైద్యం కోసం, ప్రసవం కోసం మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

**తూతూ మంత్రంగా అటవీ హక్కుల చట్టం :** 2006 అటవీహక్కుల చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు వ్యక్తిగత సామూహిక హక్కుల పట్టాలు అందించాల్సి ఉన్నప్పటికీ అనేక దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే మంజూరైన హక్కుల అమలులో కూడా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అటవీ ప్రాంతాల్లో చాలా కాలంగా స్వాధీనంలో ఉన్న భూములను గిరిజనులు సాగు చేసుకుంటుంటే అటవీ అధికారులు దాడులు చేస్తూ వేసిన పంటలను ధ్వసం చేస్తూ అమాయక గిరిజనులపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. అధికారుల సర్వే తప్పులు తడకగా ఉందని, ఇందులోనూ పెద్ద ఎత్తున రాజకీయ జోక్యం చోటు చేసుకుంటుండగా అర్హులకు అన్యాయం జరుగుతోందని ఆరోపణలున్నాయి.

**సహజ వనరుల దోపిడీ :** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ప్రకృతి ప్రసాదించిన బొగ్గు, ఇనుప ఖనిజం, బాక్సైట్, ఔషధ మొక్కలు, అటవీ ఉత్పత్తులు, నదీ జలాలు విలువైన ప్రకృతి వనరులు ఉన్నాయి. ఈ సహజ సంపద స్థానిక ప్రజలకు ఏ మాత్రం ఆదాయ వనరుగా మారక పోగా, ఈ సంపద దోపిడీకి గురవుతున్న కారణంగా గిరిజనుల బ్రతుకులు ఇంకా అంధకారంలోనే మగ్గుతున్నాయి.

**వెలుగులు నింపని ఐటిడిఏలు :** గిరిజనాభివృద్ధి కోసం ఏర్పాటైన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)లు గిరిజనుల బ్రతుకుల్లో వెలుగులు నింపడంలో తడబాటును ప్రదర్శిస్తున్నాయి. గిరిజనాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలాలు రావడం లేదు. సంక్షేమ పథకాల అమలు కంటే పరిపాలనా వ్యవహారాలకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోందని గిరిజన సంఘాలు అంటున్నాయి.

**జిఓనెం.3 ప్రశ్నార్థకం :** గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు విద్య ఉద్యోగాల్లో రక్షణ కల్పించాల్సిన జిఓ నెం.3 అమలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో గనులు, విద్యుత్ ప్రాజెక్టులు, కాగితపు పరిశ్రమలు, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు ఏర్పాటు చేసి ఇక్కడి సహజ వనరులను అప్పనంగా వినియోగించుకుంటున్నప్పటికీ స్థానిక నిరుద్యోగ గిరిజన యువతకు ఆయా సంస్థల్లో ఉద్యోగాల కల్పన ప్రశ్నార్థకంగానే ఉంది. నైపుణ్యాభివృద్ధి, ఉపాధిహామీ, స్వయం ఉపాధి పథకాల అమలులోనూ లోపాలు ఉన్నాయని గిరిజన సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ బలంగా వినబడుతోంది.

**టిజిఎస్ రాష్ట్ర 3వ మహాసభ :** నేటి నుండి రెండు రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో తెలంగాణ గిరిజన సంఘం (టిజిఎస్) రాష్ట్ర 3వ మహాసభ జరుగుతుంది. ఈ మహాసభ తొలిరోజు శనివారం భారీ ప్రదర్శన, రెండో రోజు ప్రతినిధుల సభ జరగనుంది. ఈ సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన తెగలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు.

## రవాణా అనుసంధాన కేంద్రంగా తెలంగాణ

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణను దేశంలోనే అత్యాధునిక రవాణా అనుసంధాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సచివాలయంలో శుక్రవారం ప్రతిపాదిత హైదరాబాద్ పూణే ముంబై, భారత్ ఫ్యూచర్ సిటీ బెంగళూరు, భారత్ ఫ్యూచర్ సిటీ అమరావతి చెన్నై హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్లపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కారిడార్ల అనుసంధాన అవకాశాలు, భవిష్యత్ రవాణా అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రతిపాదిత కారిడార్ల సాధ్యాసాధ్యాలు, రాష్ట్ర అభివృద్ధిపై వాటి ప్రభావం, వేగవంతమైన రవాణా వ్యవస్థ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రి వెల్లడించారు.

## సెమికాన్ 2.0తో తెలంగాణకు భారీ అవకాశాలు

● కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి జి.కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సెమికాన్ 2.0 పథకం ద్వారా భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. రూ.1.27 లక్షల కోట్లతో అమలు కానున్న ఈ పథకం ద్వారా చిప్ తయారీ, డిజైన్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే సెమికాన్ 1.0 కింద ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల (ఈఎంసిలు) ఏర్పాటుకు కేంద్రం రూ.724 కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేసిందని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐఐటి హైదరాబాద్ సహా 27 విద్యాసంస్థల్లో సెమీకండక్టర్ డిజైన్‌కు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. రూ.62,500 కోట్ల మొబైల్ ఫోన్ మ్యానుఫ్యాక్చరింగ్ స్కీమ్ ద్వారా హైదరాబాద్‌కు మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, ప్యాకేజింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని, తెలంగాణ యువత ప్రపంచస్థాయి ఉద్యోగాలు, స్టార్టప్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఇజ్రాయెల్ పార్లమెంటు రద్దు

### అక్టోబర్ 27న సాధారణ ఎన్నికలు



**టెల్ అవీవ్:** ఇజ్రాయెల్ పార్లమెంట్ (నెస్సెట్) అక్టోబర్ 27న జరగనున్న సాధారణ ఎన్నికల కారణంగా రద్దయింది. దీంతో పార్లమెంట్ వేసవి విరామం తర్వాత తిరిగి సమావేశం కాకుండానే ఎన్నికలకు వెళ్లనుంది. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారాన్ని నిలబెట్టుకునేందుకు చివరి క్షణాల్లో పలు వివాదాస్పద బిల్లులను ఆమోదింపజేసింది. వీటిలో 'అల్ట్రాఆర్థడాక్స్' యూదులకు సైనిక సేవ నుంచి మినహాయింపు కల్పించే బిల్లులు, న్యాయవ్యవస్థ అధికారాలను తగ్గించే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అయితే తాజా సర్వేలు ప్రతిపక్ష పార్టీలకు ప్రజాదరణ పెరుగుతోందని సూచిస్తున్నాయి. 2023 అక్టోబర్ 7 దాడి తర్వాత కొనసాగుతున్న యుద్ధం, రాజకీయ అస్థిరత నేపథ్యంలో ఈ ఎన్నికలు ఇజ్రాయెల్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక ఘట్టంగా భావిస్తున్నారు.

# ఒకే దేశ పెత్తనం ఉండొద్దు

### ఏఐపై చైనా స్పష్టీకరణ




**షాంఘై:** చైనాలోని షాంఘైలో ప్రారంభమైన 2026 వరల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్ (డబ్ల్యుఏఐసి)లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కృత్రిమ మేధస్సు (ఏఐ) అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ ఒకే దేశం ఆధిపత్యం చెలాయించే 'సోలో ప్రదర్శన' కాకూడదని, ప్రపంచ దేశాలన్నీ కలిసి రూపొందించే 'సంగీత సమ్మేళనం' (సింఫనీ)లా ఉండాలని ఆయన పేర్కొన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ మానవాళి సంక్షేమానికి ఉపయోగపడేలా అంతర్జాతీయ ఏకాభిప్రాయం, మానవ విలువల ఆధారంగా దాని అభివృద్ధి జరగాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మద్దతుగా వచ్చే ఐదేళ్లలో 5,000 ఏఐ పరిశోధన ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాలు, సదస్సులు, సహకార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చైనా ప్రకటించింది. ఈ సహకారం ఆసియాన్, బ్రిక్స్, ఆఫ్రికన్ యూనియన్, అరబ్ లీగ్, షాంఘై సహకార సంస్థ, లాటిన్ అమెరికా దేశాలకు అందించనుంది. అదే సందర్భంగా 29 దేశాలు కలిసి 'వరల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్' (డబ్ల్యుఏఐసిఒ)' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను స్థాపించేందుకు ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ప్రధాన కార్యాలయం షాంఘైలో ఉంటుంది. ఇలావుండగా, ఈ ప్రకటనలు ప్రపంచ ఏఐ రంగంలో చైనా తన నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా భావిస్తున్నారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్ వంటి దేశాలతో తీవ్ర సాంకేతిక పోటీ నెలకొన్న నేపథ్యంలో, ఏఐ, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ సాంకేతికతల్లో భారీ పెట్టుబడులు పెట్టి ప్రపంచ సాంకేతిక శక్తిగా ఎదగాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, చైనాలోని షాంఘైలో జరిగిన డబ్ల్యుఏఐసి సందర్భంగా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధస్సు (ఏఐ), విజ్ఞాన–సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని వారు నిర్ణయించారు. అలాగే చైనా–పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) 2.0 రెండో దశను వేగవంతం చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఏఐ సహకార సంస్థ (డబ్ల్యుఏఐసిఒ) ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాన్ని కూడా పాకిస్తాన్ సమర్థించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ సాంకేతిక సమానంగా అందుబాటులో ఉండేలా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని పాకిస్తాన్ పునరుద్ఘాటించింది.

## హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ (4వ పేజీ తరువాయి)

**ఉత్తర్వులు జారీ చేశారు.**

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వెనుక మైదానంలో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో రంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సభ అనుమతి కోసం సమర్పించిన దరఖాస్తుపై పోలీస్ కమిషనర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసర విచారణ కోరారు. పిటిషనర్ తరఫున కోర్టుకు సమర్పించిన వాదనల్లో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సభ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, వాహనాల పార్కింగ్, 25 సీసీటీవీ కెమెరాలు, 15 మొబైల్ మరుగుదొడ్లు, అగ్నిమాపక భద్రతతో పాటు స్టేడియం అద్దె, ఇతర ఫీజులన్నీ చెల్లించినప్పటికీ పోలీసులు అనుమతి ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ప్రభుత్వం తరఫున శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, తెలంగాణ నిర్మాణ జేఏసీకి చెందిన వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సభకు హాజరయ్యే అవకాశమున్నందున జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని, ఇంటెలిజెన్స్ నివేదికలు కూడా ఇదే విషయాన్ని సూచిస్తున్నాయని కోర్టుకు వివరించారు.అయితే ప్రభుత్వ వాదనలను హైకోర్టు అంగీకరించలేదు. కేవలం ఇంటెలిజెన్స్ నివేదికలు లేదా కొందరు వ్యక్తులపై గతంలో నమోదైన కేసులను ఆధారంగా చేసుకుని ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే రాజకీయ సభకు అనుమతి నిరాకరించడం సమంజసం కాదని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రతి పౌరుడికి, ప్రతి రాజకీయ పార్టీకి శాంతియుతంగా సమావేశాలు నిర్వహించే హక్కును కల్పించిందని, తగిన ఆధారాలు లేకుండా ఆ హక్కును పరిమితం చేయలేమని పేర్కొంది. అదే సమయంలో ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా పోలీసులు విధించే సహేతుకమైన షరతులను తప్పనిసరిగా పాటించాలని ఆదేశిస్తూ బీఆర్‌ఎస్ యువ సంగ్రామ సదస్సు నిర్వహణకు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది.

## తొలి హైడ్రోజన్ రైల్ (4వ పేజీ తరువాయి)

'గత కొన్ని నెలలుగా పశ్చిమాసియాలో, ఇరాన్, గల్ఫ్ ప్రాంతాలతో కూడిన హార్ముజ్ జలసంధి ప్రాంతం అంతటా యుద్ధం జరుగుతుందని, హార్ముజ్ మీదుగా సాగే ఈ సముద్ర మార్గం ద్వారానే భారత్ భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి గ్యాస్, రైతులకు అవసరమైన ఎరువులను పొందుతుందన్నారు. కానీ గత మూడు నాలుగు నెలలుగా, ఈ మార్గం నిరంతరం యుద్ధ క్షేత్రంగా, సంక్షోభం మధ్యలో ఉండిపోయిందన్నారు. ' హైడ్రోజన్ ఆధారిత రైలును నడిపే సామర్థ్యం కేవలం మూడు లేదా నాలుగు దేశాలకు మాత్రమే ఉన్నందున, 21వ శతాబ్దపు ఈ సాంకేతికతలో భారతీయ రైల్వే ఒక పెద్ద ముందడుగు వేసిందని ఆయన అన్నారు.ఈ రైలు 3200 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఇది అత్యంత శక్తివంతమైనదే కాకుండా అత్యంత పొడవైనది (10 కోచ్‌లు) కూడా అని మోదీ పేర్కొన్నారు. 'ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో, హైడ్రోజన్ రైలుకు కేవలం 3 లేదా 4 కోచ్‌లు మాత్రమే ఉంటాయి. కానీ భారతదేశం లో, ఈ రైలు 10 కోచ్‌లను కలిగి ఉంది,' అని ఆయన చెప్పారు. 10 కోచ్‌ల హైడ్రోజన్ రైలును నడపడం ద్వారా, భారతదేశం ప్రపంచ వేదికపై తన ఉనికిని చాటుకుందని ఆయన అన్నారు. హైడ్రోజన్ ఆధారిత రైలును ప్రారంభించిన తర్వాత, మోదీ రూ. 14,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను దేశానికి అంకితం చేశారు. ఇవి రోడ్డు అనుసంధానత, ఆరోగ్య సంరక్షణ, సాంస్కృతిక వారసత్వాన్ని బలోపేతం చేయడంలో దోహదపడతాయి. ఈ ప్రాజెక్టులలో సుమారు రూ. 9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన, 157.92 కిలోమీటర్ల పొడవైన, 4 లేన్ల, పూర్తి నియంత్రిత ప్రవేశం కలిగిన 'ఢిల్లీ–అమృత్‌సర్–కత్రా ఎక్స్‌ప్రెస్‌వే' ఉంది.

# ఇరాన్ మౌలిక సదుపాయాలపై అమెరికా విస్తృత దాడులు

**●హార్ముజ్ జలసంధిపై ఒత్తిడి పెంచే ప్రయత్నం**

**దుబాయ్:** అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అమెరికా ఇరాన్‌పై వైమానిక దాడులను విస్తరించి, హార్ముజ్ ప్రావిన్స్‌లోని పలు వంతెనలు, విద్యుత్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంది. అలాగే ఒమన్ గల్ఫ్ తీరంలోని వ్యూహాత్మక ప్రాధాన్యం గల చాబహార్ నౌకాశ్రయంలోని ఒక టవర్‌ను కూల్చివేసింది. హార్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆధిపత్యాన్ని సడలించేందుకు ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ దాడులు చేపట్టినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ఖతార్, బహ్రెయిన్, కువైట్‌లపై క్షిపణి దాడులు చేసింది. యుద్ధంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఖతార్‌లో క్షిపణి హెచ్చరికలు జారీ చేయగా, గగనతల రక్షణ వ్యవస్థలు అనేక క్షిపణులను అడ్డుకున్నాయి. కువైట్‌లో విద్యుత్ ఉత్పత్తి, సముద్రజలాలను తాగునీటిగా మార్చే డీశాలినేషన్ కేంద్రంపై జరిగిన దాడితో భారీ నష్టం సంభవించింది. ఎడారి దేశమైన కువైట్‌లో తాగునీటి అవసరాల్లో దాదాపు 90 శాతం ఈ కేంద్రాలపైనే ఆధారపడటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అమెరికా దాడుల్లో ఇరాన్ దక్షిణంలోని బందర్ ఖమీర్ ప్రాంతంలోని వంతెనలు ధ్వంసమయ్యాయి. దీంతో ఇరాన్ ప్రధాన ఓడరేవు బందర్ అబ్బాస్‌కు రహదారి, రైల్వే అనుసంధానాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిగినట్లు ఇరాన్ తొలిసారిగా అధికారికంగా అంగీకరించింది. దక్షిణ ప్రావిన్సుల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించింది. ఇదిలా ఉండగా, చాబహార్ నౌకాశ్రయం భారత్ సహకారంతో అభివృద్ధి చెందుతున్న కీలక వాణిజ్య కేంద్రం కావడం గమనార్హం. అక్కడి టవర్ కూలిపోవడంతో వాణిజ్య కార్యకలాపాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇరాన్ ఆరోగ్య శాఖ ప్రకారం తాజా అమెరికా దాడుల్లో కనీసం 38 మంది మరణించగా, 400 మందికిపైగా గాయపడ్డారు. మరోవైపు, హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న ఒక చమురు ట్యాంకర్‌పై కూడా దాడి జరిగినట్లు బ్రిటన్ సముద్ర వాణిజ్య పర్యవేక్షణ కేంద్రం వెల్లడించింది. నౌకకు స్వల్ప నష్టం జరిగినప్పటికీ సిబ్బందికి ఎలాంటి హాని జరగలేదని తెలిపింది. ప్రపంచ చమురు, సహజవాయు సరఫరాలో కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా, ఇరాన్ మధ్య పోటీ మరింత ముదురుతోంది. ఈ మార్గంలో సరుకు రవాణా ఇప్పటికే గణనీయంగా తగ్గిపోగా, పెరుగుతున్న భద్రతా ముప్పుతో అనేక చమురు నౌకలు ప్రయాణాలను నిలిపివేయడం లేదా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి. దీంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో మరోసారి అనిశ్చితి నెలకొంది.



## విచారణకు 'సెట్' (4వ పేజీ తరువాయి)

అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అనంతరం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఆడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి పౌర సబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో దాదాపు 40 శాతం వర్షపాతం లోటు ఉన్నదని, తాగు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై వెంటనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాలని మంత్రివర్గం ఆదేశించింది. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు చేసే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని మంత్రివర్గం ఆదేశించింది. ఒక్క నిమిషం కూడా విద్యుత్ కోత లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తితో పాటు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించింది. అన్ని ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**ఆరుతడి పంటలనే సాగు చేయండి**

ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగును రైతులు నివారించాలని, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని మంత్రివర్గం రాష్ట్ర రైతులకు విజ్ఞప్తి చేసింది. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, ఇందుకు రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి సారథ్యంలో వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావంపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని మంత్రివర్గం సూచించింది. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైన పంటలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటలతో పాటు పశువుల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలతో నివేదికను అందించాలని కోరింది.

అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను వెంటనే చేపట్టాల్సిన చర్యలను తెలుసుకునేందుకు అత్యవసర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నెల 20వ తేదీ సోమవారం ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో అక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి జిల్లా ఇన్ ఛార్జీ మంత్రితో పాటు ఒక్కో సీనియర్ ఐఎఎస్ అధికారికి ఈ బాధ్యతలను అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్రకృతి గండం నుంచి గట్టెక్కేందుకు అన్ని శాఖలు సన్నద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ, సమన్వయంతో పనిచేసి వర్షాభావ సంక్షోభాన్ని అధిగమించాలని రాష్ట్ర మంత్రివర్గం సూచించింది.

**'ధరణి' అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు 'సెట్'**

భూముల రికార్డులు, భూముల క్రయ విక్రయాలకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2020 అక్టోబర్ 29 నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిందని, అప్పటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అందుకే భూముల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, రికార్డుల్లో చేసిన మార్పులు, అధికారుల అనుమతులు, భూముల వర్గీకరణ మార్పులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించింది.ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన (ఐఎల్,ఎఫ్ఎస్) పాత్రతో పాటు, పోర్టల్ నిర్వహణ సంస్థ ఎంపిక, టెండర్ ప్రక్రియ, వెండర్‌కు కాంట్రాక్టు కేటాయింపు, పోర్టల్ రూపకల్పన, సిస్టమ్ ఆర్కిటెక్చర్, డేటా భద్రతలో ఉన్న లోపాలపై విచారణ జరపాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ధరణిలో పోర్టల్ తర్వాత కొన్ని మాడ్యుల్స్ మార్చి రైతులకు ఉపయోగంగా ఉండేలా తమ ప్రభుత్వం భూభారతి అమల్లోకి తెచ్చిందని, ఇప్పటికీ ఆనాడు సాఫ్ట్ వేర్ రూపకల్పన చేసిన పోర్టల్ లో ఉన్న లోపాలతో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని, అందుకే ధరణి వ్యవహారంలో బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు

### మంత్రివర్గం నిర్ణయాలు

– రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికైన సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లను కోఆప్టెడ్ సభ్యులుగా నామినేట్ చేసేందుకు తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం2019ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ పంచాయతీల నిధుల నిర్వహణకు సంబంధించి తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం గ్రామపంచాయతీలకు అందే నిధులను ట్రెజరీలో జమ చేసే విధానం ఉంది. ఈ నిబంధనను మార్చి సమీపంలో ఉన్న జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో ఈ నిధులను జమ చేసుకునేలా ప్రతిపాదించిన సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018లో సవరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు ప్రతిపాదించిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల అలైన్మెంట్లు, స్టేషన్ల స్థానాలను ఆర్ అండ్ బీ విభాగం రాష్ట్ర క్యాబినెట్ కు తెలియజేసింది. శంషాబాద్ సమీపంలో రైల్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్‌పుణెముంబైకి ఒక రూట్, హైదరాబాద్‌బెంగుళూరు మరో రూట్, హైదరాబాద్‌అమరావతితిరుపతిచెన్నై మరో రూట్ బుల్లెట్ రైళ్లకు కేంద్రం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం (చిన్న కాళేశ్వరం) పూర్తి చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోదావరి నదిపై కన్నెపల్లి నుంచి 4.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మంథని నియోజకవర్గంలో 45 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ పథకం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయిచింది. ఇప్పటికే పూర్తయిన పనులను అంచనా వేసుకొని, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలిపింది.

## దిగుమతి సుంకం! (4వ పేజీ తరువాయి)

గ్యాస్ ఎగుమతుల్లో వాటి దిగుమతులు 15 శాతానికి లోపే ఉండి, వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్న దేశాలకు ఈ సడలింపు వర్తిస్తుంది. అలాగే ప్రతి 180 రోజులకు ఒకసారి రష్యా చమురు కొనుగోలు చేస్తున్న అగ్ర ఐదు దేశాల జాబితాను పునఃసమీక్షించి, అవసరమైతే టారిఫ్‌లను సవరించాలని కూడా బిల్లు సూచిస్తోంది. అమెరికా అణు విద్యుత్ కేంద్రాలు, వైద్య అవసరాల కోసం రష్యా నుంచి యురేనియం కొనుగోలు చేయడాన్ని, అలాగే అణు, అంతరిక్ష రంగాల్లో అమెరికారష్యా సహకార కార్యక్రమాలను ఈ బిల్లు మినహాయించింది. 'లిండ్సే ఓ. గ్రాహమ్ శాంక్షనింగ్ రష్యా చట్టం–2026' పేరుతో ప్రవేశపెట్టిన ఈ బిల్లు, లిండ్సే గ్రాహమ్ స్మారకార్థంగా రూపొందించారు. గతంలో ఇదే ప్రతిపాదనలో రష్యా చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై '500 శాతం టారిఫ్' విధించాలని సూచించినప్పటికీ, తాజా బిల్లులో దానిని 100 శాతానికి తగ్గించారు. ఈ బిల్లు చట్టంగా మారితే, మరొక దేశ యుద్ధానికి ఆర్థిక సహాయం చేస్తున్న దేశాలను శిక్షించేందుకు టారిఫ్‌లను భౌగోళికరాజకీయ ఆయుధంగా ఉపయోగించేందుకు అమెరికా కాంగ్రెస్ స్పష్టంగా అధికారం ఇచ్చిన తొలి సందర్భంగా నిలుస్తుంది.

## జాతికి అంకితం (4వ పేజీ తరువాయి)

అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజల అవసరాలకు అనుగుణంగా రైల్వే మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రారంభమైన 75 అమృత్ స్టేషన్లలో హైటెక్ సిటీ స్టేషన్ ఒకటిగా నిలవడం దక్షిణ మధ్య రైల్వేకు గర్వకారణమన్నారు.

## బతికే ఉంటా... (4వ పేజీ తరువాయి)

ప్రస్తుత బరువు 56.55 కిలోలు. ఆయన రక్తపోటు 108/68 ఎంఎం హెచ్‌జి, రక్తంలో చక్కెర స్థాయి 80 ఎంజి/ డిఎల్, నాడి వేగం నిమిషానికి 72 సార్లు, ఆక్సిజన్ స్థాయి 96 శాతంగా నమోదయ్యాయి. ఆయనలో స్వల్ప నిర్జలీకరణ (డీహైడ్రేషన్) లక్షణాలు కనిపించినప్పటికీ, మానసికంగా చురుకుగా ఉన్నారని వైద్యులు తెలిపారు. దీర్ఘకాలిక నిరాహార దీక్ష కారణంగా ఆయన ఆరోగ్యం క్లిష్ట దశకు చేరిందని, దీక్ష కొనసాగితే అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తదుపరి దశ ఆందోళనకరంగా మారవచ్చని వైద్యులు గురువారం నాడు హెచ్చరించారు. అయితే, ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకుండా దీక్షను విరమించడం తప్పుడు సంకేతాన్ని పంపుతుందని పేర్కొంటూ వాంగ్‌చుక్ దీక్షను ఆపేందుకు నిరాకరించారు. 20న జరగబోయే పార్లమెంటు ర్యాలీని విజయవంతం చేయడంపైనే ఇప్పుడు దృష్టి సారించాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ వ్యవహారం ఢిల్లీ హైకోర్టుకు కూడా చేరింది; వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షించాలని, ఒకవేళ ఆయన పరిస్థితి విషమిస్తే వైద్య సహాయం అందించాలని కోర్టు అధికారులను ఆదేశించింది.

## ఉద్యోగులకు భరోసా (4వ పేజీ తరువాయి)

పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే నిజమైన వారధులు ప్రభుత్వ ఉద్యోగులేనన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాతో కలిసి నూతన 'ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్''ను డిప్యూటీ సిఎం హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ డీడ్, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక భరోసాను, నమ్మకాన్ని కలిగిస్తూ, ఎలాంటి భయాందోళనలు లేని ఒక చక్కటి ఆరోగ్య భద్రతా వ్యవస్థను అందించాలనే సదుద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం కొత్త 'ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'ను ప్రవేశపెట్టిందన్నారు. 'ఉద్యోగులు కూడా మన కుటుంబ' సభ్యులేనని, వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ సబ్ కమిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా చర్చించి, పకడ్బందీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నామని, దీని ప్రతిరూపమే నూతన'' ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'' అని వివరించారు. సుమారు 8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లతో పాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 886 ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఉచిత ఇన్‌పేషంట్ వైద్య సేవలు పొందవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్ఎస్ ) ప్యాకేజీ రేట్లకు అనుగుణంగా 1,816 రకాల వైద్య, శస్త్ర చికిత్సలను ఈ పథకం కవర్ చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తమ ఆరోగ్య భద్రత కోసం సకల జనుల సమ్మెతో సహా ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం శూన్యమన్నారు.

**త్వరలో 24 వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు..మంత్రి దామోదర రాజనర్సింహ:** మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్‌తో అనుసంధానిస్తామని, అక్కడ పనిచేసే స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల సేవలను వెల్‌నెస్ సెంటర్లలో అందుబాటులో తీసుకొస్తామన్నారు. గతంలో అమలులో ఉన్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌లో ప్యాకేజీ రేట్లు తక్కువగా ఉండటంతో అనేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ భాగస్వామ్యం కావడం లేదన్నారు. నూతన పథకం ద్వారా రాష్ట్రంలోని మొత్తం 17,88,336 మంది లబ్ధిదారులకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని, వీరిలో 4,38,594 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 3,61,955 మంది పెన్షనర్లు, సుమారు 9.88 లక్షల మంది కుటుంబ సభ్యులు ఉన్నారని ఆయన వివరించారు. ప్రతి పైసాను ఈహెచ్ఎస్ అమలు కోసమే వినియోగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, విద్యా శాఖ కార్యదర్శి యోగిత రాణా, జిఎడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్‌హర్ మహేష్ దత్ ఎక్కా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ సంఘాల నాయకులు ఏలూరి శ్రీనవాస్‌రావు, వి.లచ్చిరెడ్డి,మారంజగదీశ్వర్,జి. సదానందంగౌడ్, చావారవి,వంగ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగ సంఘాలు హర్షం:** ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను ప్రారంభించడం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ చైర్మన్ లచ్చిరెడ్డి,ఎస్‌టియు,టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు.దేవరకొండ సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచయ్య,పెన్షనర్ల అసోసియేషన్ చైర్‌పర్సన్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## లేనట్టే..! (4వ పేజీ తరువాయి)

ఉపసంహరించుకున్నారు. 'సంబంధిత వర్గాలతో మరిన్ని సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏకగ్రీవంగా చెప్పింది' అని ప్యానెల్ చీఫ్ అపరాజితా సారంగి (బిజెపి) తెలియజేశారు. సమావేశానికి హాజరైన సభ్యులు మాట్లాడుతూ, రెండు సిఫార్సులపై ఓటింగ్ ఇప్పటికే పూర్తి అయ్యిందని, మూడవదానిపై చర్చలు జరుగుతుండగా ముసాయిదా నివేదిక ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆసక్తికరంగా, అధికార పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా మొదటి రెండు సిఫార్సులకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అయినప్పటికీ ఇవి మెజారిటీ ఓట్లతో ఆమోదించబడ్డాయి.తీవ్రమైన నేరారోపణలపై ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులను వరుసగా 30రోజుల పాటు నిర్బంధిస్తే, న్యాయపరమైన విచారణ ఫలితం వెలువడే వరకూ వారిని శాశ్వతంగా పదవుల నుంచి తొలగించకుండా సస్పెండ్ చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ అలాంటి వ్యక్తులు నిర్దోషులుగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలపరిమితిలోగా విచారణ ముందుకు సాగకపోయినా నిర్ణయాన్ని స్వయంచాలకంగా రద్దు చేసే నిబంధనను కూడా కమిటీ ప్రతిపాదించింది. అవినీతిని అరికట్టడం, రాజకీయాలను నేరమయంగా కాకుండా నిరోధించడం అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని అపరాజితా సారంగి తెలియజేశారు. ఇది జాతీయ సమస్య అని, ఆలోచనలోనూ, భావవ్యక్తీకరణలోనూ ఏకాభిప్రాయం ఉండాలని, దేశానికి మేలు చేసే పని కోసం అన్ని పార్టీలు ఏకం కావాలని ఆమె అన్నారు. గత ఆగస్టులో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగని పక్షంలో వారిని నిర్బంధించిన 31వ రోజున స్వయంచాలకంగా పదవి నుంచి తొలగించవచ్చు. చాలా ప్రతిపక్ష పార్టీలు బిల్లును పరిశీలిస్తున్న కమిటీ నుంచి వైదొలిగాయి. డ్రాఫ్ట్ రిపోర్ట్ తీవ్రమైన నేరాలను కూడా నిర్వచించింది. ఈ పదం 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలుశిక్ష విధించదగిన నేరాలను సూచించాలని పేర్కొంది. కోర్టులు నిర్దోషులుగా తేల్చిన వారికి, ఈ రక్షణ చర్య పునఃనియామకాన్ని నిర్ధారిస్తుందని, వారి సస్పెన్షన్ శాశ్వతం కాదని ప్యానెల్ పేర్కొంది. ప్రభుత్వాన్ని జైలు నుండి నడపకుండా ఉండేలా చూడాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టాయి. సిఫార్సులు ఆమోదం పొందితే, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదిత సవరణలతో కేంద్ర మంత్రివర్గాన్ని సంప్రదిస్తుంది. ఆ తర్వాత లోక్‌సభలో అధికారిక సవరణలను తీసుకువస్తుంది.

## రాష్ట్రంలో వేగంగా 'సర్' (4వ పేజీ తరువాయి)

పూర్తి చేశారు. ఈఎఫ్ పార్ట్‌లో 35,169 భాగాలు డౌన్‌లోడ్ అయ్యాయి. మరోవైపు 9,48,871 మంది ఓటర్లు (2.81 శాతం) తమ ఫారాలను స్వయంగా సమర్పించినట్లు డ్యాష్ బోర్డ్ వెల్లడించింది. ఓటర్ల జాబితాలో చిరునామా, లింగం, ఇతర జనాభా వివరాల్లో వ్యత్యాసాలు (ఏఎస్‌డి) ఉన్న 1,54,907 మంది (0.46 శాతం) ఓటర్లను గుర్తించారు. అలాగే డూప్లికేట్ లేదా అనుమానాస్పద నమోదుల (డిఎస్ఈ) కింద 1,79,462 మంది (0.53 శాతం) ఓటర్లు గుర్తింపునకు వచ్చారు. వీరిలో 12,153 ఫారాలను సేకరించలేనివిగా నమోదు చేయగా, 16,684 కేసుల్లో ఎలాంటి చర్య అవసరం లేదని ధృవీకరించారు. ఫారాలు సేకరించలేని కేటగిరీలో మొత్తం 13,34,829 కేసులు (3.95 శాతం) నమోదయ్యాయి. వీటిలో శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారిన వారు 6,39,503 మంది, మరణించిన వారు 4,64,210 మంది, ఇప్పటికే నమోదు అయిన వారు 1,73,115 మంది, చిరునామా లేనివారు లేదా గైర్హాజరైన వారు 53,324 మంది, ఇతర కారణాలతో 4,677 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియలో పాల్గొంటున్న 35,984 మంది బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) అందరికీ శిక్షణ పూర్తి చేసినట్లు సమాచారం. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, తప్పులులేని విధంగా రూపొందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ధృవీకరణ, డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మిగిలిన ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు.

WANAPARTHY DISTRICT GAZETTE
EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY
WANAPARTHY

Gazette No. 43/2026 DATE: 06.07.2026
File No: G/484/2026

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చటం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) మరియు రాష్ట్ర రూల్ 25(1) నుసరించి)

ఫారం VI

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వానికి మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం /క్రింద land acquired for the purpose of MGKLIS - Minor - 15R on Kamaluddinpur Major on Ghanpur Branch canal from K.M 0.171 to K.M 2.512 వరకు భూమి **ఎకరములు 11-38 గుంటలు** వనపర్తి జిల్లాలో ఘనపూర్ మండలం లో గల తిరుమాలయిపల్లి గ్రామం పరిమితిలో అవసర నిమిత్తం సేకరించనైనది పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు భూసేకరణ పునరుపాది పు .. చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైంది. పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలో గల తిరుమాలయిపల్లి గ్రామములో నిర్దేశించిన కొలతల ప్రకారం వచ్చిన విస్తీర్ణం **ఎకరములు 11-38 గుంటల** భూమి భూసేకరణ నిమిత్తం ఈ క్రింది చూపిన విధముగా కలదు.

షెడ్యూల్

గ్రామము: తిరుమాలయిపల్లి మండలం: ఘనపూర్ జిల్లా: వనపర్తి

| క్ర.సం. | సర్వే నం. | భూమి వర్గీకరణ | పట్టా / ప్రభుత్వ | సేకరించిన విస్తీర్ణం (ఎ-గుం.లు) | పట్టాదారు / అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు శ్రీ/శ్రీమతి/కుమారి | సరిహద్దులు ఉ | ద | తూ | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | మెట్ట | పట్టా | 00.12 | బాల కాశన్న తండ్రి తిరుమలయ్య | 3 | 17 | 13 | 01 |
| 2 | 3 | మెట్ట | పట్టా | 00.11 1/2 | పానుగంటి మంగమ్మ భర్త రాములు | 06 | 02 | 04 | 303 |
| 3 | 3 | మెట్ట | పట్టా | 00.11 1/2 | పానుగంటి జానకమ్మ భర్త బుచ్చన్న | 06 | 02 | 04 | 303 |
| 4 | 3 | మెట్ట | పట్టా | 00.11 1/2 | బుడగ జంగం కర్రెన్న తండ్రి పెద్ద రాములు | 06 | 02 | 04 | 303 |
| 5 | 3 | మెట్ట | పట్టా | 00.11 1/2 | బుడుగ జంగం అశోక్ తండ్రి పెద్ద రాములు | 06 | 02 | 04 | 303 |
| 6 | 6 | మెట్ట | పట్టా | 00.2 | బోగిని తిరుపతయ్య తండ్రి చిన్నతిరుమలయ్య | 07 | 03 | 05 | 303 |
| 7 | 7 | మెట్ట | పట్టా | 00.18 | బోగిని చిన్న వెంకటయ్య తండ్రి చిన్నతిరుమలయ్య | VB | 06, 05 | 08 | 303 |
| 8 | 13 | మెట్ట | పట్టా | 00.20 | మల్లు లక్ష్మీ నరసింహా రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | 04 | 14, 15 | 12 | 02 |
| 9 | 13 | మెట్ట | పట్టా | 00.15 | సి. సురేందర్ కుమార్ తండ్రి బస్వ లింగం | 04 | 14, 15 | 12 | 02 |
| 10 | 13 | మెట్ట | పట్టా | 00.03 | ఎంపరాల మూర్తి తండ్రి పెంటయ్య | 04 | 14, 15 | 12 | 02 |
| 11 | 13 | మెట్ట | పట్టా | 00.03 | జంగం మన్నెమ్మ భర్త జంగం గోపాల్ | 04 | 14, 15 | 12 | 02 |
| 12 | 13 | మెట్ట | పట్టా | 00.02 | జంగం తిరుపతమ్మ భర్త తిరుపతయ్య | 04 | 14, 15 | 12 | 02 |
| 13 | 14 | మెట్ట | పట్టా | 00.14 | మొల్గర బాలమ్మ భర్త తిరుపతయ్య | 13 | 28 | 54 | 15 |
| 14 | 54 | మెట్ట | పట్టా | 00.23 | రాఘవేంద్ర తండ్రి మాసయ్య | 12 | 51 | 55 | 14 |
| 15 | 54 | మెట్ట | పట్టా | 00.07 | హరిజన పెంటమ్మ భర్త కాశన్న | 12 | 51 | 55 | 14 |
| 16 | 54 | మెట్ట | పట్టా | 00.10 | మొల్గూర పెద్ద బద్రయ్య తండ్రి చిన్న రామయ్య | 12 | 51 | 55 | 14 |
| 17 | 54 | మెట్ట | పట్టా | 00.09 | హరిజన మొల్గుర పోశన్న తండ్రి చిన్న రామయ్య | 12 | 51 | 55 | 14 |
| 18 | 54 | మెట్ట | పట్టా | 00.05 | M.శేఖర్ తండ్రి మన్నేమయ్య | 12 | 51 | 55 | 14 |
| 19 | 54 | మెట్ట | పట్టా | 00.02 | హరిజన బుడ్డయ్య తండ్రి రామయ్య | 12 | 51 | 55 | 14 |
| 20 | 55 | మెట్ట | పట్టా | 00.13 | యాపచెట్టు ఈశ్వరయ్య తండ్రి పెద్ద బాలయ్య | 12 | 53 | 56 | 54 |
| 21 | 55 | మెట్ట | పట్టా | 00.13 | యాపచెట్టు రాఘవేంద్ర తండ్రి నరసింహులు | 12 | 53 | 56 | 54 |
| 22 | 56 | మెట్ట | పట్టా | 00.12 | కుర్వ మణెమ్మ భర్త నడిపి నాగన్న | 12 | 71 | 57, 69 | 55 |
| 23 | 56 | మెట్ట | పట్టా | 00.08 | సబవాత్ కిషన్ తండ్రి అమ్రు | 12 | 71 | 57, 69 | 55 |
| 24 | 56 | మెట్ట | పట్టా | 00.07 1/2 | సబవాత్ దేవ్జా తండ్రి అమ్రు | 12 | 71 | 57, 69 | 55 |
| 25 | 56 | మెట్ట | పట్టా | 00.07 1/2 | సబవాత్ శంకర్ తండ్రి అమ్రు | 12 | 71 | 57, 69 | 55 |
| 26 | 56 | మెట్ట | పట్టా | 00.07 1/2 | సబావత్ మాన్య తండ్రి అమ్రు | 12 | 71 | 57, 69 | 55 |
| 27 | 56 | మెట్ట | పట్టా | 00.07 1/2 | సబావత్ బిక్యా తండ్రి అమ్రు | 12 | 71 | 57, 69 | 55 |
| 28 | 56 | మెట్ట | పట్టా | 00.02 | రోడ్ | 12 | 71 | 57, 69 | 55 |
| 29 | 71 | మెట్ట | పట్టా | 00.07 1/2 | కుర్వ మణెమ్మ భర్త నడిపి నాగన్న | 56 | 73 | 70 | 53 |
| 30 | 71 | మెట్ట | పట్టా | 00.07 1/2 | చిన్న నాగయ్య తండ్రి కర్రె బీరయ్య | 56 | 73 | 70 | 53 |
| 31 | 71 | మెట్ట | పట్టా | 00.07 1/2 | కుర్వ జాక్య మన్నెమ్మ భర్త చిన్న యెల్లయ్య | 56 | 73 | 70 | 53 |
| 32 | 71 | మెట్ట | పట్టా | 00.07 1/2 | చింతల వెంకటయ్య తండ్రి చిన్న బుచ్చన్న | 56 | 73 | 70 | 53 |
| 33 | 71 | మెట్ట | పట్టా | 00.14 | మన్నెమ్మ భర్త లక్ష్మా రెడ్డి | 56 | 73 | 70 | 53 |
| 34 | 73 | మెట్ట | పట్టా | 00.30 | సబవాత్ రవి తండ్రి హర్య | 71 | 74 | 74 | 48 |
| 35 | 73 | మెట్ట | పట్టా | 00.10 | C. సురేందర్ కుమార్ తండ్రి బసవ లింగం | 71 | 74 | 74 | 48 |
| 36 | 73 | మెట్ట | పట్టా | 00.10 | ముంత చంద్రశేకర్ తండ్రి M. మల్లయ్య | 71 | 74 | 74 | 48 |
| 37 | 74 | మెట్ట | పట్టా | 00.15 | కేశిరెడ్డి సత్యశీల రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | 73 | 81 | 78 | 48 |
| 38 | 74 | మెట్ట | పట్టా | 01.00 | కేశిరెడ్డి మురలీధర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | 73 | 81 | 78 | 48 |
| 39 | 78 | మెట్ట | పట్టా | 00.04 | మొల్గార మన్నెమయ్య తండ్రి పెద్ద నరసయ్య | 77 | 79 | VB | 80, 82 |
| 40 | 78 | మెట్ట | పట్టా | 00.20 | రాములు తండ్రి చిన్న నరసన్న | 77 | 79 | VB | 80, 82 |
| 41 | 79 | మెట్ట | పట్టా | 00.10 | K.చందర్ తండ్రి పూర్య | 78 | VB | VB | 80, 82 |
| 42 | 79 | మెట్ట | పట్టా | 00.06 | లంబాడి మంగమ్మ భర్త గోపాల్ | 78 | VB | VB | 80, 82 |
| మొత్తం విస్తీర్ణం (ఎ-గుం.లు) | | | | 11.38 | | | | | |

| చెట్లు & ఇతరాలు | |
|---|---|
| సర్వే నెం. 73 | (35) మామిడి చెట్లు |

'భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 (కేంద్ర చట్టం సంఖ్య 30/2013)' మరియు సెక్షన్-II (1) ప్రకారం లభించిన మినహాయింపునకు అనుగుణంగా, సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించే ఉద్దేశంతో ఈ ప్రకటన జారీ చేయబడింది.

పని సమయములో ఏదైనా పని రోజున జిల్లా కలెక్టర్, వనపర్తి, భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ. ఆర్.యల్.ఐ.పి.11 పెబ్బైర్ కార్యాలయంలో భూమి యొక్క ప్రణాళికను పరిశీలించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రభుత్వం ఆఫీసర్ - కమ్ - కలెక్టర్ / భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ. ఆర్.యల్.ఐ.పి. పెబ్బైర్ వద్ద మరియు అతని సిబ్బందికి భూమిపైకి ప్రవేశించడానికి మరియు భూమిని ప్రవేశపెట్టడానికి, ఏదైనా భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి అధికారం ఇవ్వడానికి సంతోషిస్తున్నాము మరియు చెప్పిన చట్టంలోని సెక్షన్ 12 అమలు చెయ్యడానికి పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అవసరమైన అన్ని చర్యలను చెయ్యండి.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ప్రకారం, ఏ వ్యక్తి ఎటువంటి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క ఏదైనా లావాదేవీకి కారణం కాదు, అమ్మకం డదు లేదా ముందస్తు అనుమతి కొనుగోలు మొదలైనవి చేయకూ / లేకుండా అటువంటి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి అటువంటి భూమిపై ఏదైనా ఆక్రమణలను సృష్టించకూడదు.

అధీకృత అధికారి చట్టం యొక్క ఏదైనా ఉంటే సముపార్జనకు అభ్యంతరాలు, మరియు వారి భూముల పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న డి వచ్చిన వాదనలు ప్రభావితమైన వ్యక్తుల నుండి / ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై రోజులు కింద భూసేకరణ 15లోపు భూమిపై ఆసక్తి ఉన్న వ్యక్తి భూసేకరణ చట్టంలోని సెక్షన్) అధికారికి తెలియజేయగలరు .

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.ఎల్.ఐ. ఎస్.పి., యూనిట్-2 పెబ్బైర్
సం/- అదనపు కలెక్టర్, వనపర్తి
సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి

DIPR RO NO. 502/LA/PP/Advt/Pub/2026-27

# సిఇసి జ్ఞానేష్ కుమార్ 'సర్'లో 'భారీ విధ్వంసక ఆయుధం'


## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శ



**న్యూఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్ మండిపడింది. దేశంలో ఓటర్ల జాబితాల విషయంలో జ్ఞానేష్ కుమార్ ఒక 'సంపూర్ణ విధ్వంసక ఆయుధం' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సంఘం అధిపతిగా ఆయనను తొలగించాలని ప్రతిపక్షాలు ఒత్తిడి చేస్తాయని కూడా ఆయన పేర్కొన్నారు. కుమార్‌ను తొలగించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు ఏప్రిల్ 24న రాజ్యసభలో ఒక కొత్త నోటీసును సమర్పించాయి. అయితే ఈ నోటిసుపై చర్య తీసుకోవాలని ప్రతిపక్షాలు ఒత్తిడి చేస్తాయా ప్రశ్నించగా, రమేశ్ పిటిఐతో మాట్లాడుతూ 'దానిపై మేమేమీ వినలేదు. కచ్చితంగా, మేము ఒత్తిడి చేయాలి. ఓటర్ల జాబితాల విషయంలో ఆయన ఒక సంపూర్ణ విధ్వంసక ఆయుధం' అని పేర్కొన్నారు. 'జ్ఞానేష్ కుమార్‌పై అత్యంత తీవ్రమైన ఆరోపణ ఒక సీనియర్ ఐఎఎస్ అధికారి నుండి వచ్చింది. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాకు మొదటి డైరెక్టర్ జనరల్‌గా పనిచేసి, సాంస్కృతికంగా చాలా ముఖ్యమైన పేరున్న రామ్ సేవక్ శర్మ. ఈ మొత్తం ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంత నష్టదాయకంగా, వినాశకరంగా మారిందో వివరిస్తూ ఆయన ఒక వ్యాసం రాశారు' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నారు. అందువల్ల ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది లేదా తృణమూల్ కాంగ్రెస్ చెబుతున్నది మాత్రమే కాదు అని రమేశ్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రతిపక్ష పార్టీలు ఏప్రిల్ 24న ఒక నోటీసును సమర్పించాయని ఆయన గుర్తు చేశారు. జ్ఞానేష్ కుమార్ కేవలం హోంమంత్రి (అమిత్ షా) చెప్పిన పనిని మాత్రమే చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20న ప్రారంభమై ఆగస్టు 13న ముగియనున్నాయి.

# డీలిమిటేషన్‌పై బిల్లుపై మెరిట్స్ ఆధారంగా నిర్ణయం

## డిఎంకె వర్గాలు వెల్లడి



**చెన్నై :** పార్లమెంటులో ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లు ప్రవేశపెట్టినప్పుడు దానిని పరిశీలించి, తమిళనాడు ప్రయోజనాలను కాపాడేందుకు అనుగుణంగా 'అంశాల యథార్థత' (మెరిట్స్) ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని డిఎంకె శుక్రవారం తెలిపింది. ఆ బిల్లు పరిధి, లక్ష్యాలు వెల్లడైన వెంటనే, వాటిని విశ్లేషించి నిర్ణయం తీసుకుంటామని పార్టీ వర్గాలు పిటిఐకి తెలిపాయి. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విషయంలో డిఎంకె స్వతంత్రంగా, ఆయా అంశాల యథార్థత ఆధారంగా నిర్ణయం తీసుకుంటుందని, ఈ ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లు ఇతర సంబంధిత చట్టాల సమూహంలో భాగంగా కాకుండా, ఒక ప్రత్యేక చట్టంగా ఉండే అవకాశం ఉందని పార్టీకి సమాచారం అందిందని వర్గాలు పేర్కొన్నాయి. సీట్ల సంఖ్యను 50 శాతం పెంచడం, రాష్ట్రాల మధ్య ప్రస్తుత సీట్ల పంపిణీ నిష్పత్తిని యథాతథంగా కొనసాగించడం వంటి అంశాలు చర్చలో ఉన్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 16న జరిగిన పార్టీ ఎంపిల సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలలో డీలిమిటేషన్ కూడా ఒకటి. లండన్‌లో ఉన్న డిఎంకె అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గతంలో ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియను డిఎంకె తీవ్రంగా వ్యతిరేకించింది. దీనికి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో పార్లమెంటులో వీగిపోయింది. అయితే తమిళనాడులో డిఎంకె అధికారాన్ని కోల్పోయిన తర్వాత, ఆ పార్టీ దీర్ఘకాల మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీ డిఎంకెను వదిలి టివికె కూటమి వైపు వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో డిఎంకె డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీని సంప్రదించకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటుందని వర్గాలు సూచించాయి. రాష్ట్ర హక్కులను కాపాడటానికి, రాజ్యాంగం గౌరవం, విలువలను నిలబెట్టడానికి తమిళనాడు ప్రజల భావాలను ప్రతిబింబించేలా పార్టీ ఎంపిల గళం పార్లమెంటులో వినిపిస్తుందని డిఎంకె అధికార పత్రిక 'మురసోలి' శుక్రవారం పేర్కొంది.


# ఎల్‌డిఎఫ్‌లో ఓటింగ్ ద్వారా నిర్ణయాలు సరికాదు

## కూటమిలో సత్సంబంధాలు కొనసాగించేందుకు సిపిఐ ప్రయత్నిస్తుంది : బినోయ్ విశ్వం



**తిరువనంతపురం :** కేరళలోని ఎల్‌డిఎఫ్ కూటమిలో ఎప్పుడూ సత్సంబంధాలను కొనసాగించేందుకే తమ పార్టీ ప్రయత్నించిందని, అయితే ఓట్ల లెక్కింపు లేదా సంఖ్యాబలం ఆధారంగా వామపక్ష కూటమిలో నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఆ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యదరి బినోయ్ విశ్వం అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఉప నాయకుడు పదవిని సిపిఐకి దక్కకుండా చేసేందుకు సిపిఐ(ఎం) ఇతర కూటమి భాగస్వాముల మద్దతు కోరుతోందన్న వార్తల నేపథ్యంలో బినోయ్ విశ్వం శుక్రవారం స్పందించారు. 'ఎల్‌డిఎఫ్‌లో విషయాలను ఓటింగ్ ప్రక్రియ లేదా సభ్యుల సంఖ్య ఆధారంగా నిర్ణయించడం ఆరోగ్యకరమైన లేదా సరైన విధానం కాదు. దానికి బదులుగా, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం మంచిది' అని ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ ప్రతిపక్ష నాయకుడి పదవి విషయంలో తమ పార్టీ మొండిగా వ్యవహరించడం లేదని, అలాగే తమ అత్యంత సన్నిహిత మిత్రపక్షం అయిన సిపిఐ(ఎం)పై ఎటువంటి నిందలు వేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, చర్చల కోసం సిపిఐ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. వామపక్ష కూటమిలో ఐక్యత ప్రాముఖ్యతను సిపిఐ గుర్తిస్తుందని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఎల్‌డిఎఫ్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తుందన్నారు. 'మేము ఎటువంటి వివాదాన్ని సృష్టించాలనుకోవడం లేదు, కానీ మాకంటూ ఒక వైఖరి ఉంది. ఆ విషయం అందరికీ తెలిసిందే' అని ఆయన అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ఓటమి తర్వాత సిపిఐ అసెంబ్లీలో ప్రతిపక్ష ఉప నాయకుడు పదవిని డిమాండ్ చేస్తూ వస్తోంది, అయితే సిపిఐ(ఎం) ఆ డిమాండ్‌ను అంగీకరించలేదు. ఈ పదవి తమ పార్టీకి దక్కాలని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా గురువారం నాడు పేర్కొన్నారు. ఎల్‌డిఎఫ్‌లో ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఉన్నందున, ప్రతిపక్షంలో మరింత క్రియాశీల పాత్ర పోషించాలనుకుంటున్నందున సిపిఐ ఈ పదవిని కోరుతోందని ఆయన చెప్పారు. అలాగే, ఎడిజిపి (శాంతిభద్రతలు) పదవిని చేపట్టడానికి ఐపిఎస్ అధికారి ఎం.ఆర్. అజిత్‌కుమార్ అర్హుడు కాదన్న సిపిఐ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని విలేకరులతో మాట్లాడుతూ విశ్వం స్పష్టం చేశారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ నాయకులతో ఆయన జరిపిన రెండు సమావేశాలు, 2024లో త్రిస్సూర్ పూరం ఉత్సవాలకు ఆటంకం కలిగించడంలో ఆయన ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు రావడం ప్రధాన కారణాలని ఆయన పేర్కొన్నారు.

# ఎపి రాజధానిలోనూ సిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు శ్రీకారం



**విజయవాడ :** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో 5 ఎకరాల విస్తీర్ణంలో చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించబడిన వృద్ధాశ్రమం దేశంలోనే ఆదర్శప్రాయమైన వృద్ధుల సేవా కేంద్రంగా నిలిచిందని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు డా. కె. నారాయణ అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, మానవీయ విలువలతో నిర్వహించబడుతున్న ఈ వృద్ధాశ్రమం అనేకమందికి ఆశ్రయం, ఆదరణ కల్పిస్తోందన్నారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో సిఆర్ ఫౌండేషన్ సేవా సంస్థ లేకపోవడం ఒక వెలితిగా భావించామని, ఈ నేపథ్యంలో ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రాజధాని ప్రాంతంలో ఫౌండేషన్‌కు భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశామని డాక్టర్ కె. నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, సంబంధిత మంత్రి నారాయణను అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. ఈ ప్రక్రియ త్వరలో సాకారమై ఎపి రాజధాని ప్రాంతంలో కూడా చంద్ర రాజేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగా వృద్ధుల సేవా కార్యక్రమాలు విస్తరించనున్నాయని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి సిఆర్ ఫౌండేషన్ కార్యకలాపాలు, వృద్ధాశ్రమాల విస్తరణ ప్రణాళికలు, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వృద్ధాశ్రమాల స్థాపనపై వివరాలు అందజేశామని చెప్పారు.

# నిరసనకారుల డిమాండ్లు వినడం ప్రభుత్వాల విధి

## కాంగ్రెస్ నేత పవన్ ఖేరా

**న్యూఢిల్లీ :** ప్రజల సమస్యలపై పౌరులు దీక్షలు చేస్తున్నప్పుడు వారి డిమాండ్లు వినడం ప్రభుత్వాల విధి అని కాంగ్రెస్ పేర్కొంది. కానీ ఈ ప్రభుత్వం ఉదాసీనతను ఎంచుకుందని మండిపడింది. పరీక్షలలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఇక్కడ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, బొద్దింక జనతా పార్టీ (సిజెపి)కి చెందిన ఇతర సభ్యులకు కాంగ్రెస్ శుక్రవారం సంఘీభావం తెలిపింది. ప్రభుత్వానికి దాని 'రాజధర్మాన్ని' గుర్తుచేసింది. కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా నిరసన ప్రదేశంలో వాంగ్‌చుక్, ఇతర సిజెపి సభ్యులను కలిశారు. పౌరులు నిరసన తెలిపినప్పుడు వారి మాట వినడం ప్రభుత్వ విధి అని ఆయన అన్నారు. వాంగ్‌చుక్, నిరసన చేస్తున్న యువత మాట వినకుండా ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి ప్రజాస్వామ్యానికి తగని అహంకారాన్ని ప్రదర్శిస్తోందని ఖేరా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సోనమ్ వాంగ్‌చుక్, నిరసనకారులను ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా నిరాహార దీక్షను విరమించుకోవాలని వారిని కోరానన్నారు. ప్రజలను కోల్పోవడం వల్ల ఉద్యమం బలపడదని, మరో రోజు పోరాడటానికి బతికే ఉండాలని ఖేరా ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన అనేది రాజ్యాంగ హక్కు అని ఆయన అన్నారు. 'తమ వాణిని వినిపించాలని పౌరులు నిరాహార దీక్ష చేపట్టినప్పుడు, ప్రభుత్వం వారి మాట వినాలి, చూసీచూడనట్లు వదిలేయకూడదు. అదే రాజధర్మం' అని ఖేరా అన్నారు. '1984లో ఇందిరా గాంధీజీ చేసింది అదే. 2011లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వం చేసింది కూడా అదే. విభేదాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ మొదటి బాధ్యత ప్రజలతో మమేకమవ్వడమేనని వారు అర్థం చేసుకున్నారు'అని ఆయన తెలిపారు. ఇటువంటి ఉదాసీనత కేవలం అహంకారమే కాదు, అది కఠినమైనది, ప్రజాస్వామ్యానికి ఏమాత్రం తగనిదని ఖేరా అన్నారు.

# రామమందిరం విరాళాల చోరీపై 20న సిట్ మధ్యంతర నివేదిక



లక్నో : రామ మందిరంలో విరాళాల చోరీ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం మధ్యంతర నివేదికను సమర్పించే అవకాశం ఉందని శుక్రవారం వర్గాలు తెలిపాయి. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు అందిన విరాళాలకు సంబంధించిన ఆర్థిక అవకతవకలపై దర్యాప్తును పూర్తి చేయడానికి సిట్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని మరింత సమయం కోరే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. విరాళాల చోరీఆరోపణలపై నిష్పక్షపాతంగా, కాలపరిమితితో కూడిన దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతూ, దర్యాప్తు స్థితిపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సిట్‌ను ఆదేశించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఎస్, ప్రత్యేక కార్యదర్శి (ఆర్థిక) నీల్ రతన్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల సిట్ బృందాన్ని, ట్రస్ట్ అభ్యర్థన మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న ఏర్పాటు చేసింది. దర్యాప్తును పూర్తి చేయడానికి మొదట 15 రోజుల గడువు ఇచ్చారు, కానీ ఆ తర్వాత దాని గడువును మరో 15 రోజులు పొడిగించారు. జూన్ 23న సిట్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తొమ్మిది పేజీల ప్రాథమిక నివేదిక, ఎఫ్ఐఆర్ నమోదు, ఎనిమిది మంది నిందితుల అరెస్టు, ఆలయ విరాళాల నుండి అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు ఉన్న నగదును స్వాధీనం చేసుకోవడం, మాజీ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రాల రాజీనామాలతో సహా పలు చర్యలకు దారితీసింది. తుది నివేదిక ఆలయ పరిపాలన, విరాళాల లెక్కింపు వ్యవస్థలో సంస్కరణలను సిఫార్సు చేస్తుందని భావిస్తున్నారు. ఈ నివేదికలోని అంశాలు, సాధ్యమయ్యే దిద్దుబాటు చర్యలపై చర్చించడానికి ట్రస్ట్ జులై 22న అయోధ్యలో సమావేశం కానుంది. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో సిబిఐ దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిట్, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆడిట్ కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే సిట్ తన విచారణను ప్రారంభించిన తీరును పిటిషనర్లు ప్రశ్నించడంతో పాటు, ఆరోపిత దుర్వినియోగంపై కాలపరిమితితో కూడిన దర్యాప్తు జరపాలని కోరారు.

# 'నీట్' టాపర్లు ఆర్యన్‌గుప్తా, ప్రన్షుల్ భన్సాల్

## హనుమకొండ విద్యార్థి సహ్యకు ఆల్ ఇండియా 13వ ర్యాంకు



**న్యూఢిల్లీ :** నీట్ యుజి రీ టెస్ట్ – 2026 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ గురువారం రాత్రి విడుదల చేసింది. అందులో 19 మంది విద్యార్థులు 720 మార్కులకుగానూ 700 మార్కులు సాధించారు. పంజాబ్‌కు చెందిన ఆర్యన్ గుప్తా, హర్యానాకు చెందిన ప్రన్షుల్ భన్సాల్ 715 మార్కులు సాధించి ఈ పరీక్షలో టాపర్లుగా నిలిచారు. ఫలితాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా సత్తా చాటారు. తెలంగాణకు చెందిన హనుమకొండ విద్యార్థి వీరయ్యగారి సహ్య 720 మార్కులకు గాను 705 మార్కులు సాధించి ఆల్ ఇండియా 13వ ర్యాంకు దక్కించుకున్నారు. బూర సాయిచరణ్ 19వ ర్యాంకు, కందగట్ల అనిష్ 21వ ర్యాంకుతో నిలిచారు. ఇక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నామాల ప్రేరణ ఆల్ ఇండియా 36వ ర్యాంకు, గ్రంధి హనీష్ 74వ ర్యాంకు సాధించి తెలుగు రాష్ట్రాలకు గుర్తింపు తీసుకొచ్చారని ఎన్‌టిఎ వెల్లడించింది. కాగా, 1492 మంది విద్యార్థులు 650పైగా మార్కులు పొందారు. 10,160 మందికి 600 అంతకంటే ఎక్కువ, 90,780 మందికి 500+ మార్కులు వచ్చాయి. గతనెల 21న నీట్ రీ ఎగ్జామ్ జరిగింది. 20 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 11.21 మంది అడ్మిషన్లకు అర్హత సాధించినట్లు ఎన్‌టిఎ వెల్లడించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. అయితే అర్హత సాధించిన వారిలో 58 శాతానికి పైగా అమ్మాయిలే ఉన్నారు. అయితే ఈ ఫలితాలు సకాలంలోనే విడుదలవ్వడంతో అభ్యర్థుల వైద్య కోర్సుల అడ్మిషన్లు, కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది.

**మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ**

ఇదిలా ఉండగా ఆల్ ఇండియా కోటా సీట్ల భర్తీని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసిసి) నిర్వహించనుండగా, రాష్ట్ర కోటా సీట్ల కౌన్సెలింగ్‌ను ఆయా రాష్ట్రాల కౌన్సెలింగ్ సంస్థలు చేపట్టనున్నాయని నీట్ తెలిపింది. అభ్యర్థుల స్కోర్ కార్డులు, టాపర్ల జాబితా, కటాఫ్ మార్కులను కూడా విడుదల చేసినట్లు వెల్లడించింది. ఫైనల్ ఆన్సర్ కీని ఎన్‌టిఎ విడుదల చేసిన కొద్ది గంటల్లోనే ఫలితాలను ప్రకటించింది. ఈ ఏడాది నీట్ పరీక్షలో 139 మంది విద్యార్థులు 720 మార్కులకు గాను 690కు పైగా స్కోరు సాధించారు. వీరిలో 93 శాతం మంది తొలిసారిగా నీట్ రాసిన అభ్యర్థులే. అలాగే, ఈ టాప్ స్కోరర్లు దేశంలోని 66 నగరాల నుంచి రావడం విశేషం. ఈ ఏడాది మే 3న తొలుత నీట్ యూజీ పరీక్ష నిర్వహించారు. అయితే ప్రశ్నపత్రం లీక్ అవ్వడంతో ఆ పరీక్షను ఎన్‌టిఎ రద్దు చేసింది. మళ్లీ జూన్ 21న దేశ వ్యాప్తంగా రీఎగ్జామ్ నిర్వహించింది. ఈ పరీక్షకు 20 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఈ పరీక్షకు సంబంధించి జులై 13న ఎఎన్‌టిఎ ఆఆర్ షీట్లు విడుదల చేసింది. గురువారం ఫైనల్ కీ వెబ్‌సైట్‌లో ఉంచింది. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఫలితాలు వెల్లడించింది.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం

## ఐదుగురు జైషే మహమ్మద్ టెర్రరిస్టులు అరెస్టు

**అహ్మదాబాద్:** పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు ముష్కరులను గుజరాత్ ఎటిఎస్ అధికారులు అరెస్టు చేశారు. పటన్ జిల్లా సిద్ధ్‌పూర్ తాలూకా ఖడియాల్ గ్రామంలో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిని బిలాల్ అబిద్‌భాయ్ షేరా, మహ్మద్ అయూబ్ కడివాలా, మహ్మద్ పాలన్‌పురి, షఫియా రాయిస్ ముక్తి, మహ్మద్ హసన్ కర్దియాగా గుర్తించారు. నిందితులను మెహసానా జిల్లాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆర్.ఎం భాటియా ముందు గుజరాత్ ఎటిఎస్ అధికారులు హాజరుపర్చారు. ఈ ఐదుగురిని ఈనెల 24 వరకు గుజరాత్ ఎటిఎస్ కస్టడీకి ఆర్.ఎం భాటియా అప్పగించారు. గుజరాత్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు యత్నిస్తూ ఈనెల 3న ఎటిఎస్ చేతికి 8 మంది ఉగ్రవాదులు చిక్కారు. ఆ ఎనిమిది మంది ముష్కరులను విచారించగా ఈ ఐదుగురి పేర్లు బయటకొచ్చాయి. నిందితుల్లో ఒకరు క్రూడ్ టైమ్ బాంబును తయారు చేసి, దాన్ని పరీక్షించేందుకు విఫల యత్నం చేసినట్లు గుజరాత్ ఎటిఎస్ అధికారులు తెలిపారు. ముందుగా అరెస్టైన ఎనిమిది మందిలోని ఒకరు ముష్కరుడు ఈ ముఠాకు బాంబు తయారీ సామగ్రిని అందించినట్లు గుర్తించామని వెల్లడించారు. జైషే మహ్మద్ తన ఉగ్ర కార్యకలాపాలను మరింతగా వ్యాప్తి చేయడానికి గుజరాత్‌లో ఒక క్రియాశీల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు నిందితులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. నిందితులపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 17, 18, 38, 39, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 148, 61 కింద కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. అరెస్టైన ఐదుగురిలో ఒకరు టైమ్ బాంబును తయారు చేయడానికి ప్రయత్నించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిఆర్ దంతానీ కోర్టుకు తెలిపారు. అందుకే నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని ఎటిఎస్ కోరుతోందని చెప్పారు. బాంబు తయారీ సామగ్రి, ఉర్దూ భాషలో ఉన్న జైషే మహ్మద్ ప్రచార సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉందని అన్నారు. నిందితులు ఒక సాధారణ టైమ్ బాంబును పరీక్షించడానికి ప్రయత్నించారని, అయితే ఆ ప్రయత్నం విఫలమైందని వెల్లడించారు. వారు బాంబు తయారీ సామగ్రిని ఎక్కడ సేకరించారు? దానిని ఎక్కడ దాచిపెట్టారు? జైషే మహ్మద్ పుస్తకాలను నిందితులు ఎలా పొందారు? అనే అంశాలపై ఏటీఎస్ దర్యాప్తు చేస్తోందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ శాఖ
జిల్లా పి.ఆర్. ఇంజనీర్ కార్యాలయం, పిఐయు ఖమ్మం.

ఈ దిగువ సంతకందారుచే DMFT, CRR(SCP), SDF-2023-24 & MPLADS (LS)-2024-25 పథకము కింద మంజూరైన 08 అభివృద్ధి పనులకు గాను అంచనా విలువ రూ. 63.35 లక్షలు ఆన్‌లైన్ టెండర్స్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్స్ నుండి పిలువబడుతున్నవి. **NIT No. 01/2026-27 To 04/2026-27 (1st Call), 05/2026-27 To 07/2026-27 (2nd Call) & 08/2026-27 (6th Call).** ECV, EMD ఇతర వివరములు, https://tender.telangana.gov.in/ నందు ది:20.07.2026 నుండి లభించును. భవిష్యత్తులో ఏవైనా సవరణలు, నిబంధనలలో మార్పులు వున్నచో వెబ్‌సైట్ నుందు మాత్రమే ప్రచురించబడును.

సం/- జిల్లా పి.ఆర్. ఇంజనీర్, పిఐయు ఖమ్మం.

DIPR R.O. No. : 6211-PP/CL/ADVT/2026-27, Date: 17-07-2026

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRCT AND SESSION JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

Crl. M.P.No. 58 of 2026
In
Crl.Appeal No. of 2026
(Crl. Appeal SR No. 3782 of 2023)

Between:-
K. Madhava Reddy ...Petitioner/Appellant
Vs
P. Rajendra Kumar & others ...Respondents/Respondents

To
R2. P. Venkat Reddy, S/o.P. Tatabai Reddy, Aged 65 years, Occ: Business, R/o. Flat No. 202, Rajeshwari Nilayam, Indian Airlines Colony, Thirumalagiri, Secunderabad.
R3. P. Devalakshmi, W/o. P. Venkat Reddy, Aged 60 years, Occ: Housewife, R/o. Flat No. 202, Rajeshwari Nilayam, Indian Airlines Colony, Thirumalagiri, Secunderabad.

(R-1 is not necessary party in this petition/appeal)

Please take notice that the above-named Petitioner/Appellant has filed Crl. Appeal SR No. 3782/2023 originally against both of you and your son P. Rajendra Kumar and a Crl. MP.No. 58/2026 to condone the delay in resubmitting the Crl. Appeal. The said Crl. MP.No. 58/2026 stands posted to 11-08-2026 for your appearance, for the reason the notices sent by the Hon'ble Court returned and permitting the Petitioner/Appellant to take out substitute service of publication the notice in daily news paper on filing the petition.

Therefore,Pleasetake notice in Crl.M.P.No.58 of 2026 and appear before the Hon'ble Court on **11-08-2026** before the Hon'ble PRL. District and Session Judge, R.R. District at: L.B.Nagar at **10-30 A.M.** either in person or through an Advocate. Otherwise, the matter will be heard and decided in your absenceas per the material available on record.

(ISSUED UNDER THE ORDERS OF THE HON'BLE PRL. DIST. DIST. AND SESSIONS JUDGE, R.R. DISTRICT, AT : L.B.NAGAR)

P. SARITHA,
D.K.MURTHY
Advocates
Off: Flat No.2103, My Home Raka, Madinaguda, Serilingampally, Ranga Reddy District-49.
Mob: +91 80999 05353

## నీట్-2026 ఎంట్రన్స్ ఫలితాలలో 'షైన్' విద్యార్థుల విజయకేతనం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నీట్ 2026 ఎంట్రన్స్ ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, ఆదూరి కవిత, పి. రాజేంద్రకుమార్, మూగుల రమేష్ సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మూగుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి నీట్, జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ లలో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నామన్నారు. జాతీయస్థాయిలో ఎం.డి. అకీబ్ అలి (నెం.4205110050)504,ఎం.నలిన్ ప్రభాత్ (నెం.4205105052) 480, టి.హాసిని (నెం. 4205101058)406, ఎస్. సాయి ప్రశాంతి (నెం.4205108135)396 మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. వీరితోపాటు 15 మంది విద్యార్థులు 350 మార్కులకు పైగా సాధించి విజయభేరి మోగించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కుమార్ యాదవ్, యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో షైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే నాయిని



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా హన్మకొండలోని 'కుడా' కార్యాలయంలో శుక్రవారం కీలక సమావేశం జరిగింది. ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, మున్సిపల్ అనుబంధ సంఘాల ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు, పశ్చిమ వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆల్ డిగ్రీ అధికారులు హాజరయ్యారు. కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కార్మిక సంఘాల నాయకులు ఎమ్మెల్యే, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల వినతులపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంకన్న, స్థానిక సమస్యల పరిష్కారం కోసం వచ్చే సోమవారం మున్సిపల్ హెడ్ ఆఫీస్ లో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, వాటి అనుబంధ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆ రోజే కార్మికుల ప్రధానమైన స్థానిక సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యల అనంతరం, ప్రభుత్వ పరిధిలో పరిష్కారం కావాల్సిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కార్మికులకు భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ అధ్యక్షులు పాశం రవి యాదవ్, ఏఐటీయూసీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు, నాయకులు చీకటి సంపత్, బొక్క పిలియర్, దామేర రాజు, పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు: కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ: ప్రజలకు నిరంతరాయంగా సురక్షితమైన తాగునీరు అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ పట్టణ ప్రజలకు తాగునీరు అందించే చిటకోడూరు డ్యామ్, పంప్‌హౌస్‌ను పరిశీలించారు. పంప్ పనితీరు, మోటర్ల సామర్థ్యం, నీటిని శుద్ధి ప్రక్రియ, నీటి నిల్వ, పంపిణీ విధానం, తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగొద్దని ఆదేశించారు, స్వచ్ఛమైన నీరు అందించాలన్నారు. లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ట్యాంక్ వినియోగంతో తాగునీరు నిల్వ సామర్థ్యం పెరిగి ప్రజలకు నిరంతరాయంగా నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంప్‌హౌస్‌లో పనిచేస్తున్న మోటార్లకు అవసరమైన మరమ్మతులు, వెంటనే చేపట్టి, యంత్రాలు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన విడిభాగాలను వెంటనే సమకూర్చి మరమ్మత్తులు పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నీటి శుద్ధి ప్రక్రియ నిరంతరం పర్యవేక్షిస్తూ, క్లోరినేషన్, నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. పంప్‌హౌస్ పరిసరాలు, పంపింగ్ యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ శ్రీకాంత్, మిషన్ భగీరథ గ్రిడ్ సూర్య, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్తను వేర్వేరుగా అందించి నగర పరిశుభ్రతకు సహకరించాలి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ పరిధిలోని 24వ డివిజన్‌లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కాశీపేట థియేటర్, చమన్, బట్టల బజార్, ఫైవవర్ బ్రిడ్జి, జ్యోతి కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పారిశుధ్యంపై వారి అభిప్రాయాలను తెలుసుకొని, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి స్వచ్ఛ ఆటోలు వచ్చినప్పుడు అందించాలని సూచించారు. ఈ పర్యటనలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఈ రంగారావు, శానిటరీ సూపర్‌వైజర్ గోల్కొండ శ్రీను, పారిశుధ్య జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ రీ-సర్వే

### నిర్దేశిత గడువులోగా రీ-సర్వే పూర్తి చేయాలి
### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ప్రజాపక్షం/హనుమకొండ: భూ సమస్యల శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా వేగవంతంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో భూ రీసర్వే కార్యక్రమంపై సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశలో ధర్మసాగర్ మండలంలోని జానకిపురం, ముచ్చర్ల మండలంలోని జానకిపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రెండో దశలో ఎంపిక చేసిన 71 గ్రామాల్లో కూడా పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. భూ రీసర్వే కోసం జిల్లాలో ఇప్పటికే ఎనిమిది రోవర్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, పరకాల మండలం రాజుపేట, ఐలంద మండలం పంథిని, భీమదేవరపల్లి మండలం భీమదేవరపల్లి, నడికూడ మండలం సర్వాపూర్, కాజీపేట మండలం అమ్మవారిపేట గ్రామాల్లో రీసర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రీసర్వే ప్రారంభానికి ముందు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, సర్వే ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.సెలవు దినాల్లో కూడా అవసరమైతే రీసర్వే పనులు కొనసాగించాలని, అవసరమైన చోట లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ శాఖ అధికారులు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, తహసీల్దార్లు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రజలకు త్వరితగతిన అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, పరకాల ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్లు, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నామినేటెడ్ పదవుల్లో సీనియర్‌లకు అవకాశం ఇవ్వాలి



ప్రజాపక్షం/హసన్‌పర్తి: కాంగ్రెస్ పార్టీకోసంఅహర్నిశలు కష్టపడి పని చేసిన సీనియర్లకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారంటీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటూ, ప్రతీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని మహేష్ కుమార్ గౌడ్ కు వివరించారు. అలాగేరాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవిఇచ్చుటకుసహకరించాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ ఛైర్మన్ బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు సర్దార్ రాజశేఖర్,కొండల్ రెడ్డి,మంచాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పోలీసులకు నాలుగు పతకాలు

ప్రజాపక్షం/ములుగు: తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్...2026 (క్లస్టర్..ఏ) పోటీల్లో ములుగు జిల్లా పోలీస్ సిబ్బంది నాలుగు పతకాలు సాధించారు. ఇటీవల మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ మైదానంలో నిర్వహించిన పోటీల్లో ఆర్ఎస్ఐ డి రాకేష్, ఆర్ఎస్ఐ ఎన్ అశోక్‌లు రెజ్లింగ్‌లో కాంస్య పతకాలు గెలుచుకోగా, హెడ్ కానిస్టేబుల్ అమిత్ కుమార్ సింగ్ రెజ్లింగ్‌లో రజతం, జూడోలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. పతక విజేతలను జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ అభినందించి సన్మానించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే పోలీసు సిబ్బందిని శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రమశిక్షణ, జట్టు సమన్వయం, నిరంతర సాధనతోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పోలీసు విధుల నిర్వహణలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, జట్టు భావన కీలకమని చెప్పారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, పోలీసు శాఖకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



ప్రజాపక్షం/మహబూబాబాద్: హైదరాబాద్‌లో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం ప్రాంగణంలో 17/07/2026న తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉద్యమకారులతో నిర్వహించిన సమావేశంలో మానుకోట జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానుకోట జేఏసీ తరఫున ప్రొఫెసర్ కోదండరాంకి వినతి పత్రం అందజేసి, కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, తొలి దశ మరియు మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అమరులైన వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఉద్యమంలో గాయపడినవారు, కేసులు ఎదుర్కొని జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, నెలవారీ పెన్షన్, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేసి, ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట జేఏసీ కన్వీనర్ డా. దోలి సత్యనారాయణ, కోకన్వీనర్ పిల్లి సుధాకర్, ఉమ్మడి జిల్లా టీటీ జేఏసీ సెక్రటరీ జనరల్ మైస శ్రీనివాసులు, జేఏసీ నాయకులు చాగంటి కిషన్, నలమాస సాయి, తొర్రూరు డివిజన్ జేఏసీ కన్వీనర్ కె. ప్రవీణ్ రాజ్, రవి నాయక్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## కాజీపేట బస్టాండ్ భూకేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

### రైల్వే జిఎం,డిఆర్ఎంతో ఎంపి కావ్య భేటీ

ప్రజాపక్షం/హనుమకొండ : కాజీపేటలో ప్రతిపాదిత నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌లను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం భూ మార్పిడి అంశంపై వారితో ఎంపీ విస్తృతంగా చర్చించారు.కాజీపేట సిగ్నల్ జంక్షన్ పరిధిలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన విలువ ప్రాతిపదికన మార్పిడి చేయాలని రైల్వే శాఖ 2025 జూన్ 4న ప్రతిపాదించినప్పటికీ, ఏడాదికిపైగా గడిచినా ప్రక్రియ ముందుకు సాగలేదని ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు.భూ మార్పిడి కోసం వరంగల్–హనుమకొండ ప్రాంతంలో అనువైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. భూ మార్పిడి ప్రక్రియను పూర్తి చేసేందుకు రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి, అవసరమైన చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భూ మార్పిడి ప్రక్రియలో జాప్యం కారణంగా కొత్త బస్టాండ్ నిర్మాణం ఆలస్యమవుతోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని త్వరితగతిన సంయుక్త స్థల పరిశీలన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త కాజీపేట బస్టాండ్ నిర్మాణం పూర్తయితే వరంగల్, హనుమకొండ, కాజీపేట త్రిసిటీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ రద్దీ తగ్గింపు, ప్రజా రవాణా అనుసంధానం మెరుగుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.





## గత ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబమే బాగుపడింది

### రూ.వేలకోట్ల ఆస్తులు 100 ఎకరాల భూములు సంపాదించుకున్నారు
### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/లింగాలఘనపూర్: గత ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని, వేల కోట్ల ఆస్తులు వందల ఎకరాల భూములు సంపాదించుకున్నారని, ఇప్పుడు అధికారం పోయిందని అక్కసు తో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, మాజీ ఉపముఖ్యమంత్రిస్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా దోచుకుని ఇప్పుడు మళ్లీ అధికారం కోసం అదే స్థాయిలో విచ్చలవిడిగా ప్రభుత్వంపై నిదానమైన ఆరోపణలు చేస్తున్నానని వారు ఆరోపించారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కడియం శ్రీహరి హాజరై, 10 లక్షల రూపాయల సిసి రోడ్ పనులను, ఇందిరమ్మ మహిళను వారు ప్రారంభించారు. అనంతరం, మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావంతో తీవ్ర వర్షాభావ నిలకొట్టే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని వారు అన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విపరీతమైన దాడులు చేస్తున్నారని వారు ఆరోపించారు. రైతులు ఆరుతడి, పంటలు వేసుకోవాలని, వరి ఏస్తే సరైన సమయానికి నీరు అందకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అండాలు ఆర్ఐ కిషోర్, సర్పంచులు, చీటకోరు సంపత్ గారె పాక విష్ణు, కూకట్ల రాజు, విజయ మనోహర్, శివకుమార్, పాల్గొన్నారు.




## నీట్ – 2026 ఫలితాలలో 'ఎస్ఆర్' ప్రభంజనం

ప్రజాపక్షం/హనుమకొండ : శుక్రవారం ప్రకటించిన నీట్ 2026 ర్యాంకులలో ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నీట్2026లో ప్రవేశానికి శుక్రవారం వెలువడిన ఫలితాలలో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయ స్థాయిలో ఎస్ఆర్ విజయ పథాన్ని మరోసారి ఎగుర వేసారు.నీట్ 2026 ప్రవేశ పరీక్షలో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో 705/720 మార్కులతో జనరల్ కేటగిరీలో వీరయ్య గారి సాహ్యా (నెం.4205112209) 9వ ర్యాంకు సాధించి ఎస్ఆర్ కీర్తి ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో నిలబెట్టినారు. రాష్ట్రంలోని ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన 275 మందికి పైగా విద్యార్థులు మెడిసిన్ లో సీట్లు సాధించే ర్యాంకులు సంపాదించారు.ప్రస్తుత పరిస్థితులలో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణ పరుస్తూ తమ విద్యార్థులకు చక్కటి సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఏ. వరదా రెడ్డి తెలిపారు. గత 50 సంవత్సరాలలో పటిష్ఠమైన ప్రణాళికలతో హైస్కూల్, జూనియర్ కాలేజీ, ఎంసెట్, ఐఐటీలలో విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న తమ విద్యార్థులు ఈ సంవత్సరం జేఈఈ (మెయిన్)2026 లో జాతీయస్థాయిలో 1వ ర్యాంకు, జేఈఈ(అడ్వాన్స్ డ్) 2026 లో జాతీయస్థాయిలో 2వర్యాంకు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు విద్యార్థులందరికి స్ఫూర్తిదాయకం కావాలని వారు ఆకాంక్షించారు.



## మరోసారి అగ్రగామిగా నిలిచిన 'రేసో మెడికాన్'

ప్రజాపక్షం/హనుమకొండటౌన్: ఎన్‌టీఏ తాజా గా విడుదల చేసిన నీట్ 2026 ఫలితాల్లో రేసో మెడికాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నీట్2026 పరీక్షకు హాజరైన రేసో మెడికాన్ విద్యార్థుల్లో అత్యధిక శాతం మంది ఫ్రీ మెడికల్ సీట్లు సాధించే స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని, పలువురు విద్యార్థులు ప్రతిష్టాత్మక ప్రభుత్వ, ప్రముఖ మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలు పొందనున్నారని లెక్కల రాజిరెడ్డి తెలిపారు .అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులలో కే. శ్యాం కరన్,655 మార్కులు, పి . గురురాజ్‌రెడ్డి 630 మార్కులు, బి .కోమల్,591 మార్కులు, బి.అభిషేక 580 మార్కులు,సాక్షి 546 మార్కులు, మహమ్మద్ అద్నాన్,528 మార్కులు, ఎన్.మణిదీపి 528 మార్కులు, వేముల జస్విన్ ప్రీత్ 500 మార్కులు చైర్మన్ సాధించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా అత్యుత్తమ వసతులతో ప్రత్యేకంగా బైపిసి విద్యార్థుల కొరకు మొట్టమొదటి సారిగా బైపిసి ప్రత్యేక నీట్ కోచింగ్ క్యాంపస్ స్థాపించి నీట్ శిక్షణను నిర్వహిస్తున్నామని, జాతీయ స్థాయి అనుభవం కలిగిన ఉపాధ్యాయులను నియమించి నిరంతరం మేనేజ్‌మెంట్ పర్యవేక్షణలో ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శ్రద్ధతో బోధించడం వలన ప్రతి సంవత్సరం అద్భుతమైన విజయాలను సాధించడం సాధ్యమైతుందని తెలుపుతూ ఈ అవకాశాన్ని మన జిల్లాల తల్లితండ్రులు విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని రేసోమెడికాన్‌లో నేటి నుంచి నీట్2026 విద్యార్థుల అభినందన సభలో రేసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ దీప్తిరావు, ఇతర డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి , సి.ఈ.ఓ. లెక్కల రమ్యారాజిరెడ్డి , ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ, ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నీట్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : నిన్న ప్రకటించిన నీట్ ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటా మోషన్ కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం జరిగిందని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. నీట్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థులు భూక్యా అశ్విక 531 మార్కులు (హాల్ టికెట్ నెంబర్ 4211102168) బొమ్మకంటి నిహారిక 425 మార్కులు (హాల్ టికెట్ నెంబర్ 4205111090) సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపకులను, సహకరించిన తల్లిదండ్రులను, కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్ ప్రిన్సిపాల్ మారపల్లి సమ్మయ్యలు అభినందించడం జరిగింది.

## నీట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమీ విజయదుంధుబి



ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ : నీట్ యు జి 2026 ఫలితాలలో వైబ్రంట్ అకాడమి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వైబ్రంట్ అకాడమి డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమి డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రంట్ అకాడమిని వరంగల్ లో స్థాపించడం జరిగిందని తెలియజేస్తూ గురువారం రోజున విడుదల చేసిన నీట్ యు జి 2026 ఫలితాలలో వైబ్రంట్ అకాడమి విద్యార్థులు అత్యధికంగా ర్యాంకులు సాధించారని, ఇలాంటి ర్యాంకులు మొదటి బ్యాచ్లోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.వైబ్రంట్ అకాడమి మొదటి నుండి నీట్, జేఇఇ లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలోనే ఉన్నతమైన ర్యాంకులు సాధించడం జరిగిందని తెలిపారు. తదనంతరం జాతీయ స్థాయిలో ఉన్నతమైన ర్యాంకు ఏఐఆర్ 143 బి. వినాయక్, మరో 12 మంది అత్యుత్తమైన ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడమి ప్రిన్సిపాల్ టి. శేషుకుమార్, రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్ రీ పరీక్షలో అన్న చెల్లెకు ర్యాంక్‌లు





ప్రజాపక్షం/గణపురం: గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన నడిగోటి వినేష్ కుమార్, నడిగోటి సాత్వికకు నీట్ రీ పరీక్షలో ర్యాంక్‌లు సాధించారు. శుక్రవారం నీట్ రీ పరీక్షకు ఫలితాలు విడుదల చేయగా అన్న చెల్లెలు క్వాలిఫైడ్ అయ్యారు. నగరంపల్లి గ్రామానికి చెందిన నడిగోటి రాములు సౌజన్యల కుమారుడు నడిగోటి వినేష్ కుమార్‌కు 447 ర్యాంక్, నడిగోటి సాత్వికకు 401 ర్యాంక్ సాధించారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు





## ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి; ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్‌లో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ ఓనర్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఎనిమిదవ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు ముందు వందలాది ఆటోలతో ర్యాలీని ఎఐటియుసి జాతీయ సమితి సభ్యుడు బిజి క్లెమెంట్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహాసభలకు సూచికంగా ఏర్పాటు చేసిన జెండాను వెంకటేశం ఆవిష్కరించారు. అనంతరం ఎండి జాకీరుద్దీన్, రావుల శ్రీనివాస్ అధ్యక్ష వర్గంగా జరిగిన సభలో వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్రంలో 2025–26 ఆర్థికసంవత్సరంలో 69వేల నూతన ఆటోలు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. ఒక ఆటోకు రూ.15వేల నుండి రూ.20వేలు ట్యాక్స్ రూపంలో చెల్లిస్తున్నారని, వాటిలో కేవలం పది శాతం కూడా ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెచ్చించడం లేదన్నారు. ప్రతి ఏడాది రూ.3,600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి సంస్థకు ఇస్తుందని, అందులో సగం ఆటో కార్మికులకు ఇచ్చిన వారి జీవితాలు బాగుపడతాయన్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టే సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర ఏళ్లు అవుతున్నా ఆ హామీని నేటికి ఎందుకు నెరవేర్చలేదో సమాధానం చెప్పాలన్నారు. ఓలా, ఉబర్, రాపిడో వంటి సంస్థలు ఏడాదికి వేల కోట్ల రూపాయలు కమిషన్ రూపంలో దండుకుంటున్నారని, అదే యాప్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తే ప్రతి ఏడాది మూడువేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని వెంకటేశం సూచించారు. రాష్ట్రంలోని ఆటో స్టాండ్లలో ఆటో కార్మికులకు కనీస వసతులు కల్పించాలని, ట్రాఫిక్ పోలీసుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, సిఎన్‌జి ఆటోలను 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని, రూ.10లక్షల లైఫ్ ఇన్సూరెన్స్‌తో పాటు ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను ఆటో కార్మికులకు ప్రభుత్వమే ఇవ్వాలని, ఆటో కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 12 వేలు వారి ఖాతాల్లో జమ చేయాలని వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి సభలో మాట్లాడారు. మహాసభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శులు నిమ్మటూరి రామకృష్ణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, గుండెపోంగు మల్లేష్, ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు రాక 'మధ్యాహ్న' కార్మికుల ఇబ్బందులు

## ఎఐటియుసి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఓమయ్య



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వారికి బకాయిలు అందజేసి ఆదుకోవాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఓమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. పౌష్టికాహారంలో భాగంగా మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు కోడిగుడ్లు పెట్టాలని నిబంధన ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. బహిరంగ మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ.9లు ఉండటంతో ఒక విద్యార్థికి గుడ్డు పెట్టాలంటే మూడు రూపాయలు అదనంగా ఏజెన్సీ నిర్వాహకులపై పడుతుందన్నారు. విద్యార్థులకు కోడిగుడ్డుకు బదులు అరటిపండు, పల్లిపట్టి ఇవ్వడానికి అవకాశం కల్పించాలని కోరారు. జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు ఎలాంటి తప్పు చేయకున్నా స్థానిక హెడ్మాస్టర్ కక్ష్యగట్టి జూన్ 15 నుంచి పనికి రావద్దన్నారని, కార్మికురాలు ఎలాంటి పొరపాటు లేకున్నా, జక్రాన్‌పల్లి మండల ఎంఇఒ, తహసీల్దార్లకు చెప్పినా వినకుండా వద్దని చెప్పటంతో నిర్వాహకురాలు రోడ్డున పడిందన్నారు. ఆమెను విధుల్లోకి తీసుకోవటానికి హెడ్మాస్టర్ ఆదేశించాలని కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన డిఇఒ కోడిగుడ్డుకు బదులుగా అరటిపండు పెట్టాలని ఆదేశిస్తామని, ఏజెన్సీ విషయమై హెడ్మాస్టర్‌తో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# 21న ఆర్‌టిసి కార్గో హమాలీ కార్మికుల సదస్సు

## ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టి.సమ్మయ్య



**ప్రజాపక్షం/కరీంనగర్ :** రాష్ట్రంలోని టిజి ఆర్‌టిసి కార్గోలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 21న ఎంజిబిఎస్. హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్న సందర్భంగా కరీంనగర్ కార్గో డిపో ఎదుట సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టి.సమ్మయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని డిపోల్లో కార్గోలో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని, కార్గోలను ప్రైవేటీకరణ చేయొద్దని, ఏజెన్సీలకు అప్పగించవద్దని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ హమాలీ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఆర్‌టిసి హాస్పిటల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. బస్టాండ్లలో రెస్టు రూమలు ఏర్పాటు చేసి, కార్మికుల లైసెన్సులను, బస్సు పాస్‌లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాలని తదితర డిమాండ్లపైన సదస్సు నిర్వహిస్తున్నందున సదస్సుకు కార్గో హమాలీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, లంక దాసరి లక్ష్మణ్, టి.నరేష్, చిట్టి పోశయ్య, పప్పు శ్రీనివాస్, సతీష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

# పోరాటాలకు సిద్ధం కావాలి



సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా

**ప్రజాపక్షం/మణుగూరు :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంకావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె,సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు మండలం రామంజివరం గ్రామంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశానికి బాడిస సతీష్, నోముల రవి అధ్యక్షత వహించగా సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ విబిఆర్ పథకాన్ని తీసుకురావడం సరేంది కాదని, 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా విభజించి కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నీరు ఈ ప్రాంత అన్ని మండలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిర్వహించనున్న పాదయాత్రకు సహకరించాలని సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మి కుమారి, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, నాయకులు జంగం మోహన్‌రావు, సొందే కుటుంబరావు, రామంజవరం సర్పంచ్ బాడిశ కల్పన, సాంబయ్యగూడెం సర్పంచ్ చీడం ఉషారాణి, ఎస్కే సర్వర్, గడ్డం వెంకటేశ్వర్లు, తోట రమేష్, ఉపసర్పంచ్ పులిగిల్ల రమేష్, వేర్పుల నరేష్, కొత్తపల్లి సీతారాములు, ఆధర్ల రాములు, వజ్జా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం..

# రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఇప్పటికే రైతులు పెట్టుబడులు పెట్టి పత్తి, ఇతర పంటల విత్తనాలను పొలాల్లో విత్తినా, అక్కడక్కడా కురిసిన స్వల్ప వర్షాలతో మొలకలు సరిగా రాక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలపై పెట్టిన పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వాలు అత్యవసర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కష్టాలు కళ్లముందే కనిపిస్తున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దురదృష్టకరమని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులను అధికారికంగా గుర్తించి రైతులకు ప్రత్యేక సహాయ ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపరిహారం చెల్లించడంతో పాటు, పంట రుణాల రీషెడ్యూలింగ్, కొత్త వడ్డీ రహిత రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులు రుణభారంతో ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలవాలని సూచించారు. శివన్నగూడెం ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన రైతులు, నిర్వాసితులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఆర్అండ్ఆర్ (పునరావాసం, పునర్నిర్మాణం) ప్యాకేజీ అందలేదని, వారికి తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ హక్కులను కాలరాసే విధానాలను వీడనాడి వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. ఎరుకలి నిరంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షంరెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, చెల్లం పాండురంగారావు, జక్కల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దక్కన్ ప్రాంతంలో అజేయ యోధుడు తుర్రేబాజ్ ఖాన్

## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దక్కన్ ప్రాంతంలో అజేయ యోధుడిగా పేరుగాంచిన తుర్రేబాజ్ ఖాన్ పోషించిన పాత్రను మరువలేమని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. హైదరాబాద్, కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో 'స్టార్మింగ్ ధ బ్రిటిష్ రెసిడెన్సీ' అనే అంశంపై శుక్రవారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు టి.వివేక్, చరిత్ర ప్రొఫెసర్ డాక్టర్ కె.పద్మ రచించిన 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం సంక్షోభ సంవత్సరాలు' అనే పుస్తకాన్ని చిన్నారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ 1857 జూలై 17న తుర్రేబాజ్ ఖాన్ దేశభక్తి గల కొంతమంది ధైర్యవంతుల బృందానికి నాయకత్వం వహించి, బ్రిటీష్ రెసిడెన్సీపై దాడి చేశారని గుర్తు చేశారు. ఇది డెక్కన్‌లో జరిగిన ప్రసిద్ధ సిపాయిల తిరుగుబాటుకు ప్రతిధ్వనిగా నిలిచిందని, ఈ సంఘటనను ఇప్పటికి జరుపుకునేందుకు కారణం గతం నుండి స్ఫూర్తి పొందడం కోసమేనని అన్నారు. గతంలో ఇలాంటి కార్యక్రమాలను అనుమతించలేదని ఆయన గుర్తు చేశారు. నల్లగొండకు చెందిన మౌల్వి అల్లావుద్దీన్‌తో కలిసి తుర్రేబాజ్ ఖాన్ స్వాతంత్ర పోరాటంలో అనేక పోరాటాలు చేశాడని, బ్రిటిష్ రెసిడెన్సీపై దాడి చేశారని చిన్నారెడ్డి వివరించారు. 2009–2014 సంవత్సరాల మధ్య జరిగిన, రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలకమైనవిగా పరిగణించబడే అనేక నమోదు కాని వాస్తవాలు, సంఘటనలను 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం సంక్షోభ సంవత్సరాలు' పుస్తకంలో పొందుపర్చడాన్ని చిన్నారెడ్డి పుస్తక రచయితలను అభినందించారు. ఈ సదస్సు లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ స్టడీస్ డైరెక్టర్ క్యాప్టెన్ (డాక్టర్) ఎల్.పాండురంగారెడ్డి, మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ సూర్య ధనుంజయ, పుస్తక రచయితలు టి.వివేక్, డాక్టర్ కె.పద్మ, చరిత్ర ప్రొఫెసర్, డాక్టర్ పి.అరుణ, చరిత్ర విభాగాధిపతి, ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ ప్రసంగించారు. సదస్సులో మాజీ ఎంపి ఆర్.సురేందర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.




# నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్‌ఎస్‌కు లేదు

## ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నిరుద్యోగుల సమస్యలపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు, సంపినోడే వచ్చి సంతాపం తెలిపినట్లు ఉంది' అని ప్రభుత్వవిప్ బల్మూర్ వెంకట్ వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్‌ఎస్‌కు లేదని వెంకట్ విమర్శించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో పేపర్ లీకులు, పరీక్షల వాయిదాలు, నియామకాల జాప్యాలతో అనేక మంది విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బిఆర్‌ఎస్ రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని, బిఆర్‌ఎస్ నేతల ఉచ్చులో నిరుద్యోగులు పడవద్దని విజ్ఞప్తి చేశారు. సిఎల్‌పి కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల, హుజూరాబాద్, సిరిసిల్లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సునీల్ నాయక్, మహేశ్, అశోక్, భాష, షబ్బీర్, ప్రవల్లిక తదితర నిరుద్యోగుల మరణాలకు బిఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే కారణమని ఆయన ఆరోపించారు. కనీసం బాధిత కుటుంబాలను పరామర్శించని బిఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు నిరుద్యోగులపై కపట ప్రేమ చూపించడం విడ్డూరమన్నా రు. హైదరాబాద్‌లో నిరుద్యోగి ప్రవల్లిక మృతిని కూడా రాజకీయంగా వాడుకున్న చరిత్ర బిఆర్‌ఎస్‌దేనని ఆరోపించారు. పదేళ్లలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయాలు, పేపర్ లీకులు, విద్యార్థి నాయకులపై కేసులు, వేధింపులను గుర్తుంచుకోవాలని సూచించారు.

# కెటిఆర్ మాటలను తెలంగాణ యువత విశ్వసించే పరిస్థితి లేదు

## బిఆర్‌ఎస్ నిర్వహిస్తున్నది 'యువ సంగ్రామ సభ కాదు విద్రోహ సభ' : చనగాని దయాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాటలను తెలంగాణ యువత విశ్వసించే పరిస్థితి లేదని టిపిసిసి జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు.



బిఆర్‌ఎస్ నిర్వహించనున్న 'యువ సంగ్రామ సభ'ను యువత కోసం నిర్వహిస్తున్న సభగా కాకుండా, నిరుద్యోగులకు అన్యాయం చేసిన పార్టీ నిర్వహిస్తున్న 'విద్రోహ సభ'గా భావించాలని విమర్శించారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక అర్హత కెటిఆర్‌కు లేదని, ఆయన వెంటనే తెలంగాణ యువతకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో గ్రూప్1 పరీక్షను సక్రమంగా నిర్వహించలేకపోయారని, ఉద్యోగ నియామకాల విషయంలో యువతను తీవ్ర నిరాశకు గురిచేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, గ్రూప్4, డిఎస్‌సి, ఎస్‌ఐ, కానిస్టేబుల్, ఎఇఇ, నర్సింగ్, ఆరోగ్య శాఖ తదితర పోస్టుల భర్తీ ప్రక్రియలను పూర్తి చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేసిందని తెలిపారు. అలాగే ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగాల్లోనూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చనగాని దయాకర్ పేర్కొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో కూడా రైతుల హరిగోసలు తప్పడంలేదు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీ ళ్లు,నియామకాలు,అభివృద్ధికై విద్యార్థుల బలిదానలతో ఏర్పడిన తెలంగా ణ రాష్ట్రంలో రైతు గోసాలు తప్పుతలేవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద అనిల్ కుమార్ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రా ష్ట్రం వచ్చిన రైతుల కష్టాలు తీరకపోగా రైతులను అలుసుగా తీసుకొని రా జకీయ ప్రలోభాలకు గురి చేస్తోందని మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వం ,ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తీరు ఏ మాత్రం మారలేదనీ విమర్శించారు. రాత్రి రావాల్సిన కరెంట్ ప్రొద్దున 6 గంటలకు వస్తుందనీ సాయత్రం లోపు కరెంట్ కొరతతో బోరు మోటార్లు దెబ్బతింటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. మన దగ్గరలో ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్లో నీళ్ళు నింపి సాగు భూమి రైతులను ఆదుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని కోరారు.

# పుష్కరాల ఏర్పాట్లపై అధికారులు ఘాట్ల పరిశీలన



ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : వచ్చే ఏడాది జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి,కోమటి కొండాపూర్ గ్రామాల పుష్కర ఘాట్లను మెట్పల్లి ఆర్డిఒ జి. నరసింహారావు, తహసీల్దార్ బి.ఎస్. ఎస్ వరప్రసాద్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. వర్షాకాల పరిస్థితులను, అదేవిధంగా పక్కనే సదర్ మాట్ డ్యాం ను దృష్టిలో ఉంచుకుని ఘాట్లను ఎత్తైన ప్రదేశంలో నిర్మించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.పుష్కరాల సందర్భంగా ఆలయాల వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, భద్రత వంటి అన్ని మౌలిక వసతులు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆర్డిఓ ఆదేశించారు. ఆయా గ్రామాల సర్పంచులు కల్లెడ గంగాధర్, కొప్పెల పద్మజ వెంకట్, ఉప సర్పంచులు రెబ్బసి సాగర్, తెడ్డు రాజారెడ్డి, ఎర్దండి గంగా మాత ఆలయ కమిటీ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్, ఆర్ఐ రేవంత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,జిపిఒలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు నోచుకోని గిరిజనులు



ప్రజాపక్షం/ముత్తారం : రెక్కాడితే గాని డొక్క నిండని నిరుపేద గిరిజన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ గృహాలు అందడం లేదు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ పరిధిలో గల రెండో వార్డులో సుమారు 50 గిరిజన కుటుంబాలునివాసం ఉంటున్నాయి. నిరుపేదలైన ఈ కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పటికీ ఎండమావిగానే మిగిలిపోయింది.ఈ 50 కుటుంబాలలో ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పురాతన కాలంనాటి గుడిసెలు, కూలిపోయే స్థితిలో ఉన్న రేకుల షెడ్ల వంటి తాత్కాలిక నివాసాలలో కాలం వెళ్లదీస్తున్నామని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి,తమ వార్డులోని అర్హులైన నిరుపేద గిరిజన కుటుంబాలన్నింటికీ ఇందిరమ్మ గృహాలను మంజూరుచేయాలనిగిరిజనకుటుంబాలుచేతులుజోడించివేడుకుంటున్నా రు.

# అభివృద్ధి పనులపై డిఇఒ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట : ఉమ్మడి మద్దూరు మండలంలోని నర్సాయిపల్లి, పిట్టల గూడెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న విఒభవనం, గ్రామ పంచాయతీ భవనంతో పాటుగా పిట్టలగూడెంలోని ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన డీఈఓ వీఓ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నర్సాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో విద్యా బోధన, పాఠశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యఅందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలతో దొంగతనాలు అరికట్టవచ్చు: ఎసిపి మాధవి



ప్రజాపక్షం / జమ్మికుంట : గ్రామాల్లో సిసి కెమెరాలు ఉంటేనే ధైర్యంగా ఉండవచ్చని దీంతోపాటు గ్రామాలలో దొంగతనాలు కూడా అరికట్టవచ్చని హుజురాబాద్ఎసిపి మాధవి అన్నారు. శుక్రవారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ ఎన్.రమేశ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసికెమెరాలతో నేరాలను నియంత్రిచవచ్చని అన్నారు. సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పిస్తూ వాటి ఉపయోగాలను గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామంలో 7 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యకు పెద్దపీట

## రూ.2.30 కోట్ల ఆధునిక వసతులతో కెజిబివికి కొత్త కళ
## ఎంపి చామల, ఎమ్మెల్యే పల్లా చేతులమీదుగా
## అదనపు తరగతి గదుల ప్రారంభం
## పలు గ్రామాల్లో మహిళ శక్తి భవనాలకు శ్రీకారం



ప్రజాపక్షం/చేర్యాల : చేర్యాల పట్టణంలో బాలికల విద్యాభివృద్ధికి మరో అడుగు పడింది. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2 కోట్ల 30 లక్షల రూపాలయతో నిర్మించిన ఆధునిక ఆదనపు తరగతి గదులను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ శాసనసభ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థినులు అతిధులకు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి విద్యార్థినుల తరగతి గదులను, ఫర్నిచర్‌ను పరశీలించి నాణ్యమైన వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, పిల్లలకు ఉత్తమ విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో కలసి కూర్చొని తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసకోవడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆకునూర్ గ్రామంలో ఇటీవల 50 లక్షల వ్యయంతో నిర్మంచిన ఐదు మహిళా సంఘాల బవనాలతో పాటుగా, 4 లక్షల వ్యయంతో నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ మరుగుదొడ్ల భవనాన్నా ప్రారంభించారు. అలాగే గ్రామంలో గిడ్డంగుల గోదాము నిర్మాణానికి ఎంపి చామల, ఎంఎల్ఏ పల్లా, కలెక్టర్ హైమావతి స్థానిక సర్పంచ్ కొమ్ము రవి, పంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలసి శంకుస్థాపన నిర్వహించారు. చేర్యాల మండలంలోని శభాష్ గూడెం, నాగపురి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, గుర్జకుంట, సుంచనకోట గ్రామాల్లో ఒకో గ్రామానికి 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా శక్తి భవనాలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ శాసనసభ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిలు స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘాల సభ్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతి పాలకవర్గం సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.20 కోట్లతో 'న్యాక్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మంజూరు

## మంత్రి శ్రీధర్ బాబు హర్షం



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంస్థను కేటాయించింది. మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్టక్షన్ 'న్యాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కేంద్ర భవన నిర్మాణ పనుల కోసం రూ.20 కోట్ల నిధులను మంజూరు చేస్తూ రవాణా,రోడ్లు,భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకోవడానికి ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇక్కడ అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణ పొందిన యువతకు స్వయం ఉపాధితో పాటు దేశీయ, అంతర్జాతీయ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ న్యాక్ సెంటర్ ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన శిక్షణను అందిస్తూ,వారి ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన వారధిగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# కన్నెపల్లి మోటార్లు వెంటనే ప్రారంభించాలి

## కొండపోచమ్మ రిజర్వాయర్ వద్ద
## బిఆర్ఎస్ నేతల ఆందోళన



ప్రజాపక్షం/గజ్వేల్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలను ఎత్తిపోతలతో సాగునీరు అందించేందుకు కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు కొండపోచమ్మ రిజర్వాయర్ వద్దకు భారీగా తరలి వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జుబేర్ పాషా మాట్లాడుతూ రైతుల సాగు అవసరాలు దృష్టిలో ఉంచుకుని అప్పటిసిఎం కెసిఆర్ ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినట్లు తెలిపారు. రైతుల ఆగ్రహానికి గురికాక ముందే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ప్రారంభించి, ఇప్పటికే ప్రాజెక్టులో ఉన్న నీటిని రైతుల నాట్ల అవసరాల కోసం విడుదల చేయడంతో పాటు గోదావరి జలాలను ఎత్తిపోసి సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని పేర్కొంటూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతుల ఇబ్బందులు అర్థం చేసుకుని సాగునీటి సరఫరా కొనసాగించేలా నిర్ణయం తీసుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, రైతుల ప్రయోజనాల కోసం ఎలాంటి పోరాటానికైనా పార్టీ సిద్ధంగా ఉందని వివరించారు. డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ ఎంపిపిలు అమరావతి, పాండు గౌడ్, లత రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు డాక్టర్ మల్లేశం, రామచంంద్ర, మండలాల బాధ్యులు, నేతలు కరుణాకర్ రెడ్డి, వేలూరి వెంకట్ రెడ్డి, నర్సింగరావుపాల్గొన్నారు.

# కార్గిల్ లేక్ సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : అమృత్ 2.0 కింద సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ బండ్ సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశించారు. అమృత్ 2.0 స్కీం కింద రూ.కోటి 32 లక్షలతో సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పి మహేష్ బి గితే తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. లేక్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ..కార్గిల్ లేక్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులను కాంట్రాక్టర్ నిర్ణీత గడువులోగా నా ణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. లేక్‌లోకి మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. లేక్ సుందరీకరణతో సిరిసిల్ల పట్టణంతోపాటు జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సిరిసిల్ల ఆర్డిఒ శ్రీధర్ బాబు, పబ్లిక్ హెల్త్ ఇఇసంపత్, డిఎస్పి నాగేంద్ర చారి, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేస్తున్న కూతురుపై తల్లి ఫిర్యాదు



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : తన కూతురు దానవేణి అనిత, అల్లుడు కొమురయ్య పోషిస్తామని నమ్మించి ఎకరం భూమి గిఫ్ట్ డీడ్ చేయించుకొని పోషించడం లేదని, అట్టి గిఫ్ట్ డీడ్ రద్దు చేయించి తన పేరిట పట్టా మార్పించాలని, కూతురు, అల్లుడు నుంచి ప్రతి నెలా రూ. 10 వేలు పోషణ, వైద్య ఖర్చుల కింద ఇప్పిస్తూ వారిపై తగు చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ మండలం రంగపేటకు చెందిన గుండవేణి రాజవ్వ( 68) అనే వృద్ధురాలు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్‌ను ఆశ్రయించి,ఆయన సాయంతో జగిత్యాల డివిజన్ ఆర్‌డిఒ పి. మధు సూదన్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు ఆర్‌డిఒ వృద్ధులు సంరక్షణ చట్టం సెక్షన్ 23,24 ప్రకారం కూతురు, అల్లుడుపై కేసు నమోదుకు ఉత్తర్వులిచ్చారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఆవరణలో ఆ వృద్ధురాలు విలేకరులకు తన గోడు రోదిస్తూ వినిపించారు.తన భర్త గంగమల్లు మరణించక ముందు రేచపల్లి గ్రామానికి చెందిన కూతురు అనిత, అల్లుడు కొమురయ్య లు తమను పోషిస్తా మని నమ్మించి రంగపేట గ్రామం లోని సర్వే నెంబర్. 173 ఆ లో 33 గుంటలు, సర్వే నెంబర్. 166/ఇ /1/2 లో 7 గుంటలు మొత్తం ఎకరం భూమిని గిఫ్ట్ డీడ్ చేయించుకొని పోషించిడం లేదని, అడిగితే కొట్టుతూ చంపుతామని బెదిరించడంతో భయపడి రంగపేటలో ఆర్థిక ఇబ్బందులతో మా పుట్టింటిలో జీవిస్తున్నానని, ఆ గిఫ్ట్ డీడ్ భూమిని ఇతరులకు అమ్ముదామని రూ. 5 లక్షలు బయనా గా తీసుకున్నారని, అట్టి గిఫ్ట్ డీడ్ ఎకరం భూమిని రద్దు చేసి తన పేరిట పట్టా మార్పించాలని, నాపై దౌర్జన్యం చేస్తున్న కూతురు, అల్లుడు పై కేసు పెట్టి నాకు ప్రతి నెలా పోషణ, వైద్య ఖర్చులకోసం రూ. 10 వేలు ఇప్పించాలని, ఈ విషయం లో కలెక్టర్, ఎస్‌పిలకు సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, వారి బృందం సాయం తో ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు,గౌరి శెట్టి విశ్వనాతం ఎం. డి. యాకూబ్, కరుణలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతుల దృష్టి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి : రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగుకు దూరంగా ఉండి ప్రత్యామ్నా య పంటలను సాగు చేయాలని, అలాగే భారత ఎన్నిక ల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారా న్ని పూర్తి చేసిబిఎల్ఒలకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.శుక్రవారం ఓదెల మండల ంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కొలనూర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు న మోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కొలనూర్ గ్రామంలో రైతులతో సమావేశమై పంట మార్పిడిపై అవగాహన కల్పించి పంట పొలాలను సందర్శించారు. అలా గే ఓదెల జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల, మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, అనంత రం నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల స మర్పణ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిందన్నా రు. వివిధ రాజకీయ పార్టీల బిఎల్ఎలు, వాలంటీర్లు, సామాజిక కార్యకర్తలు ఓటర్లకు ఫారాలు సక్రమంగా నింపడం లో సహకరించాలని కో రారు. ప్రభుత్వం అవసరమైన వి త్తనాలను అందుబాటు లో ఉంచిందని, వ్యవసాయ శాఖ అధికారులు నిరంత రం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని వారి సూచనల మేరకు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తె లిపారు.ఓదెల జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల, మోడల్ స్కూల్ & జూనియర్ క ళాశాలలను పరిశీలించిన సందర్భంగా ఉపాధ్యాయుల కు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశా రు. విద్యా సంవత్సరానికి రూపొందించిన ప్రణాళిక ప్ర కారం సిలబస్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికి అ న్ని సబ్జెక్టులపై పూర్తి అవగాహన క ల్పించాలని సూచించారు. ఓదెల మండల కేంద్రంలోని నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి భవననిర్మాణ పనులుపూర్తయ్యాయని, మిగిలిన చిన్నచి న్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆ దేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఓదెల తహసీల్దార్, వ్యవసాయ శాఖ అ ధికారులు, విదా ్యశాఖ అధికారులు,సంబంధితశాఖలఅధికారులుపాల్గొన్నా రు.

# వేగవంతంగా ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాపక్షం/కరీంనగర్: కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్–1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఒ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు, ఆర్ అండ్ బి డిఇ కిరణ్,ఎఇ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పకడ్బందీగా రీ సర్వే పూర్తి

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మొదట పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియ ను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీ త గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మొదట గ్రామ బౌం డరీ పై లైసెన్స్డ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తె లిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం

ప్రజాపక్షం /మేడిపల్లి: .విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి,సంక్షేమ పాఠశాలల్లో మెనూ స మర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాలు జారీచేశారు. మెడిపెల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నా ణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కో రుట్ల ఆర్‌డిఒ జీవాకర్ రెడ్డి, సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,తహసీల్దార్, ఎంపిడి ఒ,మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ,ఉన్నారు.

# నీట్ ఫలితాల్లో "ఆల్ఫోర్స్" చరిత్రాత్మక విజయం

## ఫలితం ఏదైనా ఆల్ఫోర్స్‌దే అగ్రస్థానం: నరేందర్ రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్: నీట్–2026 ఫలితాలలో ఆల్ఫోర్స్ విద్యార్థులు పట్టుదలతో చదివి చారిత్రాత్మక మార్కులు సాధించి అత్యద్భుతమై విజయా న్ని సొంతం చేసుకున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. నీట్ ఫలితాలు విడుదలైన సందర్భంగా కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి పూలబొకేలను అందజేశారు. దూడం రిత్విక్ 647 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలువగా, సిద్ధాంత్ చతుర్వేది 56 4, సయ్యద్ మలాజుద్దీన్ 557, వసుల శ్రుత్విక 551, గులామ్ మహమ్మ ద్ హుస్సేన్ 548, బత్తుల అభిజ్ఞ 541, లింగంపల్లి అనంత్ సాయి 540, నార్ల శ్రీహిత 538, శ్రేయాంశ్ ద్వివేది 537, కొండ్ల అక్షిత 522, బొమ్మవరపు రుత్విక్ 515, జక్కుల శ్రీవైత్రి 512, టి. హర్షిత 509, సిద్ధం సా త్విక 508, ఎ. సత్య బ్రాహ్మిణి 507, బి. అక్షర 505, నిద 502, గుంజేటి రిషిత 501, జహ్రా మాజీద్ 501 మార్కులు సాధించి ఆల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారని తెలిపారు.నీట్ కోచింగ్ డాక్టర్స్–30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ ను అందిస్తూ ఆల్ఫోర్స్ విజయ పరంపర కొనసాగిస్తుందని, 19 మంది విద్యార్థులు 500 ,ఆపై మార్కులు సాధించడము విశేషమని, సు మారుగా 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల లో సీట్లు సాధిస్తారని తెలిపారు. నీట్ అయిన ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ ఆల్ఫోర్స్ అని, ఇంతవరకు ప్రకటించబడిన అన్ని ఫలితాల లో ఆల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హమన్నా రు. రాబోయే కాలం లో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి ,ఎ న్.ఐ.టిలలో సీట్లు సా ధించే విధముగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక,అధ్యాపకేతరబృందానికిహృదయపూర్వకకృతజ్ఞతలుతెలియజేశారు.

## రహదారి భద్రతే ప్రధాన లక్ష్యం

మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్



ప్రజాపక్షం/మంచిర్యాల : మంచిర్యాల పట్టణంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని డిసిపి ఎ.భాస్కర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఐబి చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, లక్ష్మీ థియేటర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు, సమస్యల నివారణ చర్యలను ఆయన పరిశీలించారు.నగరంలో ట్రాఫిక్ నియంత్రణ అత్యంత కీలకమని, వివిధ ప్రాంతాలకు రాకపోకలు పెరగడంతో రద్దీ ఎక్కువైందని, హైదరాబాద్ ట్రాఫిక్ ఇంజినీరింగ్ నిపుణుల అధ్యయనం, స్థానిక ఎమ్మెల్యే చొరవతో తొలి విడతగా నాలుగు ప్రధాన కూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు ఫ్రీ లెఫ్ట్‌లు, స్టాప్ లైన్లు, యూటర్న్‌లు ఏర్పాటు చేస్తున్నామని, ఐదు, ఆరు రహదారులు కలిసే కూడళ్లలో ప్రత్యేక ప్రణాళికతో పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలంతా నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ ధరణి మధు, డిప్యూటీ మేయర్ నల్ల రమ్య, ఎసిపి ఆర్. ప్రకాశ్, టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హసన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సోన్ మండలంలోని పుష్కర ఘాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఘాట్ల వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పుష్కరాల నాటికి ఘాట్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు.గత పుష్కరాల్లో నమోదైన భక్తుల రద్దీ వివరాలను తెలుసుకొని, ఈసారి అంచనా మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. చేపట్టే అన్ని పనులు నాణ్యతతో, మన్నికగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పుష్కర ఘాట్లకు చేరుకునే మార్గాల్లో స్పష్టమైన సూచికల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, తగిన పార్కింగ్ సౌకర్యాలు, రాకపోకలకు అనువైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.భక్తుల భద్రత, పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, లైటింగ్ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఇఇ అనిల్, తహసీల్దార్ సంతోష్, అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' పనుల్లో జాప్యం వద్దు

ప్రజాపక్షం/వాంకిడి : ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ స్పష్టం చేశారు. వాంకిడి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన బంబార బెండర్, వాంకిడి మండల కేంద్రాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.బాంబర ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అజ్మీరా శ్యామ్ నాయక్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి పాఠశాలలో విద్యాబోధన, వసతి, భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, మాజీ ఎంపిపి కొఠంగే కిషన్, ఒబిసి సెల్ అధ్యక్షుడు జాబోరే గణేష్, ఉపసర్పంచ్ దీపక్ ముండే, నాయకులు ఎండి నిజాం, చునర్కర్ శివాజీ, ఝాడే ప్రభాకర్, బిఎల్ఎలు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు

మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు



ప్రజాపక్షం/మందమర్రి : భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచయ్ – జల్ భాగీధారి కార్యక్రమంలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 300 చదరపు గజాలు, అంతకంటే ఎక్కువ స్థలం కలిగిన గృహాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల యజమానులు తమ ఆవరణలో వర్షపు నీటి సంరక్షణ ఇంకుడు గుంతలను నిర్మించాలని సూచించారు. వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భంలోకి ఇంకేలా చేయడం ద్వారా జలమట్టాన్ని పెంపొందించడమే దీని ఉద్దేశమని వివరించారు.ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయని భవన యజమానులపై మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.

## 'ఇస్కాన్' కార్యక్రమాలతో హిందువుల్లో ఐక్యత

ప్రజాపక్షం/నిజామాబాద్ : ఇస్కాన్ చేపడుతున్న కార్యక్రమాలతో హిందువుల్లో ఐక్యత పెరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నిజామాబాద్ ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథుని రథయాత్రను శుక్రవారం నగరంలోని గంజి కమాన్ వద్ద ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. గత 9 సంవత్సరాలుగా నిజామాబాద్ ఇస్కాన్ నగరంలో రథయాత్ర నిర్వహించటం అభినందనీయమన్నారు. వారం రోజుల పాటు జగన్నాథుడు, సుభద్రాదేవి, బలరామకృష్ణుడి ప్రతిమల మండపాన్ని ఏర్పాటు చేసి పూజించటం సంతోషకరమన్నారు. ప్రతి సంవత్సరం ఇస్కాన్ సేవలు ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ఇటీవల బోధన్‌లో ఇస్కాన్ ఆలయాన్ని నిర్మించటానికి స్థల సేకరణ జరిగిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోనూ పెద్ద ఆలయం నిర్మించేలా కృషి చేయాలన్నారు. హనుమాన్ జయంతి గణేష్ నిమజ్జనం తర్వాత ఇస్కాన్ రథయాత్రకు ఆదరణ పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, ఇస్కాన్ అధ్యక్షులు సిద్ధ బలరామయ్య, కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీన్, నాగోల్ల లక్ష్మీ నారాయణ, బెల్లాల్ శశాంక్, రాము, ప్రసూన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి

రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : షెడ్యూల్ కులములు, షెడ్యూల్ తెగల వారి కి రాజ్యాంగం కల్పించిన చట్టాల ప్రకారం అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఎస్ సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్‌సి, ఎస్‌టి లకు సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసు లు, భూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ పథకాలు వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వసతి గృహాలు, గురుకులాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని, 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేలా నాణ్యమైన విద్యను అందించాలని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి ప్రజలు నివసిస్తున్న గ్రామాలకు రహదారి సౌకర్యం, త్రాగునీటిని అందించాలని, రహదారి నిర్మాణాలకు అటవీ శాఖ అనుమతులు త్వరగా జారీ చేయాలని స్పష్టం చేశారు. అట్రాసిటీ కేసులను త్వరగా విచారించి నిందితులకు శిక్షపడేలా చూడటంతో పాటు బాధితులకు త్వరగా పరిహారం అందించాలన్నారు. ప్రతి నెల 30వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూముల వివాదాలను ఉమ్మడి సర్వే నిర్వహించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఎస్పి నితిక పంత్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి బాల మణి, కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, కుస్రం నీలాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్య, డిఎస్‌పిలు అశోక్, వహీదుద్దీన్ పాల్గొన్నారు.

## వేగవంతంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్

కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం/మందమర్రి : జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో, మందమర్రి మున్సిపాలిటీ 19వ వార్డులో ఓటరు జాబితా సవరణ పనులను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేకరించిన ఫారాల వివరాలను బిఎల్ఓ యాప్‌లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల తహసీల్దార్ సతీష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పక్కాగా భూముల రీ-సర్వే

అదనపు కలెక్టర్ నగేష్



ప్రజాపక్షం/టేక్మాల్ : జులై 17 భూముల రీసర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.భూ సమస్యలు తలెత్తకుండా ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించేలా రీసర్వే చేపట్టాలని సూచించారు. రైతులకు భూ వివాదాలు లేకుండా చేసి, ప్రతి భూ కమతానికి భూధార్ అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ పట్టాలను ప్రక్షాళన చేసి, భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భూముల హద్దులను ఖచ్చితంగా నిర్ణయించేందుకే రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. మండలంలో సంబంధిత తహసీల్దార్‌తో కలిసి విలేజ్ బౌండరీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సరిహద్దు వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేకూరే విధంగా పటిష్ట ప్రణాళికతో కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు.ఏడి ల్యాండ్ సర్వే కిషన్, స్థానిక తహసీల్దార్ తులసిరామ్,అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించి భూ వివాదాలకు ముగింపు పలకడమే రీ సర్వే ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.

# మెరుగైన సేవలతో ఆస్పత్రికి ప్రత్యేక గుర్తింపు

బోధన్‌లోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/నిజామాబాద్ : పక్షం రోజులకోకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డు తదితర విభాగాలను సందర్శించి అందుబాటులోని సౌకార్యలను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణను శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపా రు. ఆస్పత్రి ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కాంట్రాక్ట్ ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్ట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్పర్సన్ డాక్టర్ కవితారెడ్డితో కలిసి బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్, డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్లను నిశితంగా పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకొన్న ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాంతాల నుండి గర్భిణీలు ఈ ఆస్పత్రిని సందర్శిస్తున్నారని ప్రతి నెల సగటున 200 వరకు కాన్పులు జరుగుతున్నాయన్నారు. ఆస్పత్రి తీరుతెన్నులపై నివేదికలు సమర్పించాలన్నారు. సమావేశంలో బోధన్ మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# వేగవంతంగా ఓటర్ నమోదు 'సర్' ప్రక్రియ

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సిఇఒ)



ప్రజాపక్షం/పటాన్‌చెరు : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికార (సిఇఒ) తెలంగాణ శుక్రవారం పటాన్చెరు నియోజవర్గ పర్యటనను నిర్వహించారు. ఈ పర్యటలో జిల్లా కలెక్టర్ ,ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థల అధికారి సంగారెడ్డి పటాన్చెరు నియోవర్గ ఓటరు నమోదు అధికారి ,తహసీల్దార్ అమీన్పూర్ డిప్యూటీ కమీషనర్ ,సిఎంసి అమీన్పూర్ ,పటాన్‌చెరు, డిఎల్‌ఎంటి అమరేందర్ రెడ్డి సిఇఒ తో కలిసి పాల్గొన్నారు. సిఇఒ పర్యటనలో అమీన్పూర్ ఏరియాలోని సుల్తాన్పూర్ ,ఐలాపూర్ , గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించి పటాన్చెరుకు సంబందించిన పాత జిహెచ్‌ఎంసి ప్రాంతం పోస్ట్ ఆపీస్ సమీప భగత్ నగర్ బూత్ ,ముత్తండి గ్రామంలోని ఒక పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. బూత్ ల భవన నిర్మాణం, సరఫరా సామాగ్రి సురక్షా ఏర్పాటు ,సామాన్య ఓట్లసదుపాయం సమీక్షణకు ముఖ్యంగ ప్రాదాన్యమివ్వబడింది. పరిశీలన అనంతరం సీఈఓ కార్యాలయానికి చేరుకుని ఏఈఆర్‌ఓ లకు సమీక్ష సమావేశము నిర్వహించారు. సమావేశంలో ఇటీవల వ్యాక్సినేషన్ తేది వలన పెంచిన గడువును దృష్టిలో ఉంచుకొని సార్ (శిక్షేత్రత ఇన్‌క్వైర్ రిజిస్టర్స్) ప్రక్రియను వేగవంతం చేసి గడువు లోపుపూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. అంతేకాకుండా బిఎన్ఓలు సూపర్వైజర్లు ,స్థానిక సహాయ ఓటరు నమోదు అధికారులు ,ఓటర్లు నమోదు అధికారిగార్ల పనితీరును స్థల పరిశీలన ద్వారా గౌరవించారు. తాము చూపిస్తున్న సమగ్ర కృషిని కొనాగించాలని సూచించారు.రర్ ప్రక్రియలో అనవసర ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి ,మారిన వివరాల పై వేగవంతమైన సరిదిద్దుదల అవసరం బూత్ స్థాయిలో సరిపడే సామాగ్రి సురక్షా ఏర్పాట్లు తీ ర్చిదిద్దాలి ,బిఎల్‌ఓలు సూపర్వైజర్లు మంచి పనితీరు చూపటానికి మరింత ప్రోత్సహం కల్పించాలి , ప్రజా ఆందోళనలను తక్షణమే పరిష్కరించాల్సిన బాద్యతలుంటాయని హెచ్చరించారు.

## బొక్కివాగు కుడి కాలువకు నీటిని విడుదల



ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ : మండలంలోని ఎల్లూరు గ్రామ పరిధిలో గల బొక్కివాగు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తుల అనంతరం శుక్రవారం సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు నీటిని విడుదల చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కుడి కాలువ గేటు విరిగిపోవడంతో నీరు వృథాగా పోతున్న విషయాన్ని ఎల్లూరు సర్పంచ్ చప్పిడే రవీందర్ ఇటీవల శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులను ఆదేశించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి నూతన గేటును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే స్పందించి మరమ్మత్తులు పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులను అభినందించారు. రైతులకు సాగునీటి సరఫరా సక్రమంగా అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.నాయకులు చప్పిడే సత్యనారాయణ, చిలివేరు భాస్కర్, ఘనపురం నాగేష్, కడంబ శ్రీనివాస్, బోయిరే నాన్నయ్య, అన్నం గణపతి, పాలే సంతోష్, పాగిడే కాంతారావు, పల్లెం పురుషోత్తం, కారు చంద్రయ్య, అనంతరావు, డోకె నారాయణ, బద్ది శంకర్, సామెర రామన్న, దుర్గం శోభన్, శ్రీనివాస్, మడే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో 70 శాతం హెచ్‌పివి వ్యాక్సిన్ పూర్తి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్

ప్రజాపక్షం/వెల్దుర్తి: మెదక్ జిల్లాలో ఇప్పటివరకు డెబ్బై శాతం హెచ్‌పివి ఇమినైజేషన్ పూర్తి చేశామని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ గణేశ్వర్ తెలిపారు. మెదక్ జిల్లా వెల్దుర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో ఆడపిల్లలు ఆరోగ్యంగా వుండాలని, వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి 14 15 సంవత్సరాల మధ్య వున్న అమ్మాయిలు హెచ్.పి.వి. వ్యాక్సిన్ తప్పక తీసుకోవాలని , జిల్లాలో ఇప్పటివరకు 70 హెచ్‌పివి ఇమ్యునైజేషన్ పూర్తిచేశామని, మిగిలిన వారికి కూడా టీచర్లు, తలితండ్రుల భాగస్వామ్యంతో పూర్తి చేస్తామని, దీనివల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్, ఇతర క్యాన్సర్ ఇన్ఫెక్షన్లు రాకుండా ముందస్తుగానే నివారించవచ్చని, ఆయన అన్నారు. కనీసం 21 సంవత్సరాల వయసు దాటిన తర్వాతే పెళ్లి గురించి ఆలోచించాలని, మానసికంగా, శారీరకంగా పూర్తిగా ఎదగని యుక్త వయసులో తొందరపడి పెళ్లి చేసుకోవడం వల్ల శారీరక, మానసిక సమస్యలు చాలా వస్తాయని, ఆయన తెలిపారు.

# బంబార జాతీయ రహదారిపై అండర్‌పాస్

తహసీల్దార్‌కు సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొయిరే ప్రకాష్ వినతి



ప్రజాపక్షం/వాంకిడి : వాంకిడి మండలంలోని బంబార గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై ప్రజల భద్రత కోసం తక్షణమే అండర్‌పాస్, బస్ షెల్టర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నాయబ్ తహసీల్దార్ రామ్‌లాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొయిరే ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయినప్పటి నుంచి రహదారికి ఇరువైపులా నివసించే ప్రజలు, విద్యార్థులు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో రోడ్డు దాటాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తుండటంతో ఇప్పటికే అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు వికలాంగులుగా మారారని, ఐదేళ్లు గడిచినా బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రజలు ఎండ, వర్షంలో రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే అండర్‌పాస్ లేదా పాదచారుల ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు సెంట్రల్ లైటింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు.పరిష్కరించకపోతే ప్రజల ను సమీకరించి దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి కొదురుపాక మహేష్, ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పిప్పిరి వెంకటేష్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాకేష్ పాల్గొన్నారు.

# భగీరథలో మెగా దోపిడీ?

క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే ఎంపిడిఒల సంతకాలు




ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో అధికారుల చేతివాటం కాంట్రాక్టు సంస్థ అక్రమాలతో నీరుగారిపోతుంది. పథకం నిర్వహణ బాధ్యతలు చూస్తున్న మెగా ఇంజనీరింగ్ సంస్థతో పాటు కొందరు అధికారులు కుమ్మక్కై భగీరథ కాంట్రాక్టు కార్మికుల ఫ్లో కొడుతున్నారనే విమర్శలు వెల్లువెతుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను కార్మికులకు అందనీయకుండా తీవ్ర దోపిడికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### వెరిఫికేషన్ పేరిట మామూలు డ్రామా

బోధన్ నియోజకవర్గం పరిధిలోని బోధన్, ఎడపల్లి, నవీపేట్, రెంజల్, సాలూరా తదితర మండలాల్లో గురువారం నిర్వహించిన భగీరథ సిబ్బంది వెరిఫికేషన్ ప్రక్రియ పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రత్యేక్షంగా సిబ్బందిని పరిశీలించాల్సి ఉండగా, ముందే తయారు చేసుకున్న జాబితాలను ఎంపీడీఓల ముందు ఉంచి మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఎడపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటనే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ఆ మండలంలోని 17గ్రామాలకు గాను ప్రస్తుతం నలుగురు అపరేటర్లు, ఒక సూపర్ వైజర్ మాత్రమే పనిచేస్తున్నారు. కానీ భగీరథ అధికారులు తెచ్చిన లిస్టులో మాత్రం ఎనిమిది మంది పని చేస్తున్నట్లు చూపి, ఉద్యోగుల ముఖాముఖి వెరిఫికేషన్ చేయకుండానే ఎంపీడీఓతో సంతకాలు చేయించడం గమనార్హం.

### జీతాల్లో భారీ కోతలు.. లేని పేర్లతో దొంగ బిల్లులు

కార్మికులకు ఇచ్చే వేతనాల్లో తీవ్ర అక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. పంప్ అపరేటర్లకు రికార్డుల్లో రూ. 19,500 ఇస్తున్నట్లు చూపుతూ, చేతికి మాత్రం కేవలం రూ. 7,500 నుంచి రూ. 10,300 మాత్రమే ఇస్తున్నారు. డీఈ డ్రైవర్‌గాఇ పని చేస్తున్న రాములు అనే వ్యక్తిని ఎడపల్లి మండలంలో హెల్పర్‌గా పనిచేస్తున్నట్లు రికార్డుల్లో నమోదు చేశారు. గతంలో సైతం ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకవచ్చినా మార్పు కన్పించడం లేదు. దిలీప్ అనే మరో వ్యక్తిని కూడా హెల్పర్‌గా చూపిస్తూ వారి పేరిట వేతనాలు జమ చేసుకుంటుండం వెనుక ఉన్న అసలు సూత్రదారులు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది.



## ఇందూరు గడ్డ నుండే కాంగ్రెస్ పతనం ప్రారంభం

రణభేరిలో ఎంపి ధర్మపురి అరవింద్ ఘాటు వ్యాఖ్యలు




ప్రజాపక్షం/నిజామాబాద్ : సిఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉసురు తగులుతుందని, ఇందూరు జిల్లా నుంచే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే కార్యక్రమం ప్రారంభమైందని ఎంపి అరవింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రిఎంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. నగరంలోని పాత కలెక్టరేట్ ధర్నాచౌక్‌లో బిజెపి ఆధ్వర్యంలో 'ఇందూర్ రణభేరి' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ ధర్మపురి అరవింద్ హాజరయ్యారు. ఇందూరు గడ్డపైనే ఫీజు రిఎంబర్స్‌మెంట్ ఆలోచన పుట్టిందని ఎంపీ అరవింద్ గుర్తు చేశారు. 2004 లో పిసిసి చీఫ్ డిఎస్ అప్పటి కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చారన్నారు. అప్పటి సిఎం రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని అమలులోకి తెచ్చాక అనేక మంది పేద విద్యార్థులు లబ్ధి పొందారన్నారు. రాయదుర్గంలో, ఉస్మాన్‌సాగర్ ప్రాంతాల్లో భూములు అమ్మితే రూ.వేల కోట్లు వచ్చాయని, వాటిని ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

THE PRIDE OF TELANGANA | MAHARASHTRA || THE PREMIER FOR NEET COACHING

# ALPHORES
## NEET ACADEMY

THE TRENDY ACADEMICIAN
Dr.V. NARENDER REDDY Sir
Chairman

## Scripting History Again !

CONTINUING THE INDOMITABLE TOUR OF SUCCESS WITH
OUTSTANDING ALL INDIA SCORES IN NEET-UG 2026

647/720 D. RITHWIK

564/720 SIDDHANTA CHATURVEDI

557/720 SYED MALAZUDDIN

551/720 SHRUTWIKA PASULA

548/720 GULAM MOHAMMED HUSSAIN

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 541 B.ABHIGNA | 540 L.ANANTH SAI | 538 N.SRIHITHA | 537 D.SHREYANSH | 522 K.AKSHITHA | 515 B.RUTHWIK | 512 J.SRIVYTHRI | 509 T. HARSHITHA | 508 S.SATHWIKA |
| 507 A.SATYA BRHAMANI | 505 B.AKSHARA | 502 NIDA | 501 G.RISHITHA | 501 ZAHRA MAJID KHAN | 495 N.MAITHREYI | 492 SHEIK NAWAZ ALI | 488 SYEDA SARA FATHIMA | 486 HANIFA |
| 483 T.SRIVALLI | 482 P.CHANDANA | 481 A.HAMSINI | 481 BUSHRA MUZAMMIL | 480 G.VYSHNAVI | 480 J.SARUVUH | 476 ARIBA MEHREEN | 473 K.BRIDGET | 473 G.HARSHITHA |
| 469 EMAMA SHAZFA AJAZ | 467 G.DIYA SRI | 467 HABEEBA BATOOL | 467 SALEHA KULSUM | 465 CH.RISHITHA | 465 D.TEJASWINI REDDY | 464 J.ANJANA | 464 A.VAISHNAVI | 464 C.THANISH |
| 460 C.RENU SRI | 460 SHAZIYA ANJUM | 459 SHAHREEN FATHIMA | 458 T.MARIYAMMA | 456 G.NANDHINI | 454 B.DEEKSHITHA | 454 K.SRIVANI | 453 V.RUCHITHA | 452 ZOHA SHAFATAEN |

& Many more....

PROUD TO SHARE....150+ ALPHORESIANS ARE LIKELY TO GET THE MBBS SEATS

Cordial Wishes ! Staff & Parents for Inspirational Motivation & Great Support
Spectacular Wishes ! Students for the Miraculous Milestones

KARIMNAGAR 91335 88857 JAGTIAL 92470 66444 HANAMKONDA 91333 12830 ARMOOR 91604 63444 NIZAMABAD 91604 15444
WARANGAL 91604 27444 MANCHERIAL 91602 64443 NIRMAL 91602 94446
HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 GHATKESAR 91601 28444 KARMANGHAT 92468 34441 NEW NALLAKUNTA 91608 67444

RESULTANT LONG TERM NEET BATCHES ARE IN PROGRESS | FREE NEET COACHING WITH RESIDENTIAL FACILITY TO 400+ IN NEET 2026


Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com